

RNI NO:TELTEL/ 2023/89546

# సూర్య రేఖ

తెలుగు దినపత్రిక

## విలేకరులు కావలెను

సమాజంలో మీ కోసం.. మీరు ప్రశ్నించాలని అనుకుంటున్నారా.. అన్యాయాలను అక్రమాలను వెలుగులోకి తీసుకురావాలి అనుకుంటున్నారా.. ఇంతే కాకుండా సామాజిక నైపు ణ్యం.. సాంస్కృతిక అవగాహన..మీ ద్వారా కల్పించాలనుకుంటున్నారా.. అయితే అక్షర పంజా విసరడానికి మీ ముందుకు వచ్చింది సూర్య రేఖ తెలుగు దినపత్రికకు మండలాల వారీగా రిపోర్టర్లు కావలెను. ఆసక్తి కలవారు క్రింది నంబరును సంప్రదించగలరు.

సీనియర్లకు ప్రాధాన్యం

సంప్రదించవలసిన నెం : 9397303326

రంగారెడ్డి | సంపుటి : 3 | సంచిక : 105 | పేజీలు : 12 | ఎడిటర్ : ఎం ప్రేమ్‌రాజ్ | గురువారం 21 ఆగస్టు 2025 | వెల : 4/-



## ప్లానింగ్ లేదు.. సమీక్ష లేదు..

- రైతులను మోసం చేయడంలో కాంగ్రెస్, బీజేపీ దొందూదొందే
- ఎన్నడూ కాంగ్రెస్‌ది సానుకూలమైన చరిత్ర కాదు..
- కాంగ్రెస్ ప్రభుత్వం రాంగనే పోలీసులను పెట్టి ఎరువులు పంచే దుస్థితి ఎందుకు వచ్చింది ?
- నాయకుడికే వ్యవాసయంపై అవగాహన లేదు
- సిగ్గులేని మాటలు మాట్లాడుతుంది..
- రైతుపై నాన్ బెయిలబుల్ కేసు పెట్టారు..
- 51సార్లు ఢిల్లీకి వెళ్లినా 51 బస్తాలు మంజూరు చేయలే..
- ఎరువుల బ్లాక్ మార్కెటింగ్ వెనుక కాంగ్రెస్ వాళ్లే ఉన్నారని అనుమానాలున్నయ్ : కేటీఆర్

## దేశ యువతకు స్ఫూర్తి రాజీవ్ గాంధీ

- అప్పుడు హైటెక్ సిటీపై అవహేళన..
- ఇప్పుడు మూసి ప్రక్షాళనపై విమర్శలు: రేవంత్ రెడ్డి
- రాష్ట్రంలో శాంతి భద్రతలతో కూడిన ఉద్యోగ భద్రత ఇచ్చాం
- రాబోయే పదేళ్లలో వన్ బిలియన్ డాలర్ల ఎకానమీగా తీర్చిదిద్దుతాం
- ఇప్పుడు మూసీ ప్రక్షాళన ఎందుకు అడ్డుకుంటున్నారు.
- తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి



హైదరాబాద్


రాజీవ్ గాంధీ వల్లే ఐటీ రంగంలో చాలా మంది రాణిస్తు న్నారని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వ్యాఖ్యానించారు. హైదరాబాద్ అభివృద్ధిలో ఉమ్మడి రాష్ట్రంలో సీఎంలుగా వ్యవహరించిన చంద్రబాబు నాయుడు, వైఎస్ రాజశేఖర్ రెడ్డి పాత్ర ఉందని వెల్లడించారు. 1994 నుంచి 2014 వరకు హైదరాబాద్‌ను అప్పటి సీఎంలు అభివృద్ధి చేసినట్లు పేర్కొన్నారు. గూగుల్‌లాంటి ప్రముఖ సంస్థల్లో తెలుగువారు పెద్ద పదవుల్లో ఉన్నారని తెలిపారు. మన ప్రాంత విద్యార్థులు ఇక్కడే చదువుకోవాలని పలు సంస్థలు నిర్మించారని గుర్తు చేశారు. గచ్చిబౌలిలో డిస్ట్రిక్ట్ రిజిస్ట్రార్, సబ్ రిజిస్ట్రార్ ఆఫీసులకు సీఎం శంకుస్థాపన చేశారు. కార్యక్రమానికి మంత్రులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, శ్రీధర్ బాబు హాజరయ్యారు. ఈ సందర్భంగా రేవంత్ రెడ్డి మాట్లాడారు. "హైటెక్ సిటీ కట్టినప్పుడు అవహేళన చేశారు. - మిగతా3లో



## మేడారం జాతర.. తెలంగాణ సర్కార్ కీలక నిర్ణయం

- మేడారంలో శాశ్వత నిర్మాణాలు, రహదారులు, తాగునీటి సదుపాయాలు, విద్యుత్, పారిశుధ్యం వంటి మౌలిక వసతుల అభివృద్ధి పనుల కోసం ప్రభుత్వం రూ.150 కోట్లు మంజూరు
- వచ్చే ఏడాది జనవరిలో నిర్వహించబోయే మేడారం మహా జాతర ఎన్నడూ లేని రీతిలో వైభవోపేతంగా జరగనుందని అధికారులు వెల్లడి

## ఎన్డీఏ ఉపరాష్ట్రపతి అభ్యర్థిగా సీపీ రాధాకృష్ణన్ నామినేషన్ దాఖలు





## లోక్‌సభ ముందుకు ఆన్‌లైన్ గేమింగ్ బిల్లు

- కేంద్ర ఎలక్ట్రానిక్స్, ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ మంత్రి అశ్విని వైష్ణవ్
- ఆన్‌లైన్ గేమ్స్, ఈ-స్పోర్ట్స్ మధ్య విభజన చూపించేలా బిల్లు
- నిబంధనల్ని ఉల్లంఘించి ఆన్‌లైన్ గేమ్స్ అందిస్తున్న వారికి మూడేళ్ల వరకు జైలుశిక్ష, లేదా రూ.కోటి వరకు జరిమానా

## 1971 నుంచి అదే దుర్మార్గపు ధోరణి

- ఐరాస వేదికగా పాకిస్థాన్‌పై భారత్ ఫైర్
- మహిళలపై లైంగిక హింస విషయంలో పాకిస్థాన్ సిగ్గుమాలిన రికార్డును కలిగి ఉంది
- అలాంటి దేశం మానవ హక్కుల గురించి మాట్లాడటం విడ్డూరంగా ఉంది
- '1971లో తూర్పు పాకిస్థాన్‌లో పాక్ సైన్యం మహిళలపై జరిపిన ఘోరమైన లైంగిక నేరాలు చరిత్రలో ఒక సిగ్గుచేటు అయిన రికార్డు






## నేను అరెస్టయితే పదవికి రాజీనామా చేశా

- 30 రోజులు జైల్లో ఉంటే పదవి రద్దుపై అమిత్‌షా
- క్రిమినల్ కేసుల్లో అరెస్టయి జైలుకు వెళ్లే ప్రజాప్రతినిధుల పదవులకు చెక్ పెట్టేలా బిల్లు
- కేంద్ర హెూంమంత్రి అమిత్‌షా ప్రవేశపెట్టిన బిల్లుపై ప్రతిపక్షాల వ్యతిరేకేత

# మద్యం దుకాణాల టెండర్లకు నోటిఫికేషన్

- భారీగా పెరిగిన దరఖాస్తు ఫీజు..!
- రాష్ట్రంలోని మొత్తం 2,620 మద్యం దుకాణాలకు గానూ లైసెన్సుదారుల ఎంపిక ప్రక్రియకు సంబంధించి ఆబ్కారీ శాఖ నోటిఫికేషన్ జారీ
- ప్రస్తుతం ఉన్న మద్యం దుకాణాల లైసెన్సుల గడువు నవంబర్ 30వ తేదీతో ముగియనుంది
- డిసెంబర్ 1వ తేదీ నుంచి మద్యం దుకాణాల ఏర్పాటు కావల్సి ఉంది.
- అప్లికేషన్ రుసుము 3 లక్షల రూపాయలు నాన్ రిఫండబుల్‌గా నిర్ణయించింది రాష్ట్ర ప్రభుత్వం
- జిల్లాల వారీగా ప్రభుత్వం నోటిఫికేషన్ ఇచ్చేందుకు సన్నాహాలు



హైదరాబాద్

తెలంగాణ రాష్ట్రంలో వైన్స్ షాపు టెండర్లకు రాష్ట్ర ప్రభుత్వం నోటిఫికేషన్ విడుదల చేసింది. రాష్ట్రంలోని మొత్తం 2,620 మద్యం దుకాణాలకు గానూ లైసెన్సుదారుల ఎంపిక ప్రక్రియకు సంబంధించి ఆబ్కారీ శాఖ నోటిఫికేషన్ జారీ చేసింది. ప్రస్తుతం ఉన్న మద్యం దుకాణాల లైసెన్సుల గడువు నవంబర్ 30వ తేదీతో ముగియనుంది. డిసెంబర్ 1వ తేదీ నుంచి మద్యం దుకాణాల ఏర్పాటు కావల్సి ఉంది. ఈ నేపథ్యంలోనే కొత్త లైసెన్సులను లాటరీ ద్వారా ఎంపిక చేసేందుకు ఎక్సైజ్ శాఖ ఏర్పాట్లు చేస్తోంది. అప్లికేషన్ రుసుము 3 లక్షల రూపాయలు నాన్ రిఫండబుల్‌గా నిర్ణయించింది రాష్ట్ర ప్రభుత్వం. జిల్లాల వారీగా ప్రభుత్వం నోటిఫికేషన్ ఇచ్చేందుకు సన్నాహాలు చేస్తోంది. 2025-2027 సంవత్సరానికి వైన్స్ షాప్ టెండర్ల కు నోటిఫికేషన్ విడుదల చేసిన తెలంగాణ ప్రభుత్వం.. ఈసారి లైసెన్స్ దరఖాస్తు ఫీజును అమాంతం పెంచేసింది. గతంలో రూ. 2 లక్షలు ఉన్న దరఖాస్తు - మిగతా3లో



## కాళేశ్వరం కమిషన్‌పై 21న తెలంగాణ హైకోర్టులో విచారణ

హైదరాబాద్

కాళేశ్వరం ప్రాజెక్టుపై జస్టిస్ ఘోష్ కమిషన్ ఇచ్చిన నివేదికను రద్దు చేయాలని మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్, మాజీ మంత్రి టి.హరీశ్‌రావులు హైకోర్టులో వేర్వేరుగా పిటిషన్లు దాఖలు చేశారు. వీటిపై తెలంగాణ హైకోర్టులో గురువారం విచారణ జరగనుంది. కాళేశ్వరం ప్రాజెక్టులో భాగమైన మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ల బ్యారేజీల నిర్మాణంలో అవకతవకలపై న్యాయ విచారణకు జస్టిస్ పి.సి.ఘోష్ కమిషన్‌ను నియమిస్తూ 2024 మార్చి 14న ప్రభుత్వం జారీ చేసిన జీవో 6ను కూడా అందులో సవాలు చేశారు. ప్రతివాదులుగా ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి, నీటిపారుదల శాఖ ముఖ్యకార్యదర్శి, జస్టిస్ ఘోష్ కమిషన్‌ను పేర్కొన్నారు. ఎలాంటి ఆధారాలు లేకుండా నాటి భారత రాష్ట్ర సమితి - మిగతా3లో




## లోక్‌సభ ముందుకు కీలక బిల్లు.. శశిథరూర్ కాంగ్రెస్ వ్యతిరేక బాణీ

- కేంద్ర ప్రభుత్వం తీసుకురానున్న సరికొత్త బిల్లుపై కూడా ఆయన పార్టీ అధిష్ఠానానికి భిన్నంగా వ్యాఖ్యలు
- 'ఇది ఇంగిత జ్ఞానానికి సంబంధించిన విషయం
- ఇందులో నాకు ఎలాంటి తప్పు కన్పించడం లేదు

## ఢిల్లీ సీఎం రేఖా గుప్తాపై దాడి!

'జన్ సున్‌వాయ్' నిర్వహిస్తున్న సమయంలో ఈ ఘటన చోటుచేసుకున్నట్లు భాజపా వర్గాలు వెల్లడి

## రాష్ట్ర ప్రభుత్వాలను కూల్చేందుకే ఆ బిల్లు

- ప్రధాని మోదీ, హెూం మంత్రి అమిత్‌షా రాష్ట్రాలను అస్థిర పర్చేందుకు సరికొత్త పన్నాగాలు పన్నుతున్నారు
- "ఓట్ల దొంగతనం బయటపడిన నాటినుంచి మోదీ-షా సరికొత్త ట్రిక్కుల కోసం చూస్తున్నారు
- నేడు తీసుకొస్తున్న తాజా బిల్లు రాష్ట్ర ప్రభుత్వాలను నేరుగా కూల్చే అవకాశం సీబీఐ, ఈడీకి అప్పజెబుతుంది
- తృణమూల్ కాంగ్రెస్ ఎంపీలు



# రాష్ట్ర ప్రభుత్వాలను కూల్చేందుకే ఆ బిల్లు

**ఇంటర్నెట్‌డెస్క్:** ఈడీ, సీబీఐ వంటి దర్యాప్తు సంస్థలను వాడి రాష్ట్ర ప్రభుత్వాలను కూల్చేందుకు వీలుగా కేంద్ర ప్రభుత్వం సరికొత్త బిల్లు తీసుకొస్తోందని తృణమూల్ కాంగ్రెస్ ఎంపీలు ఆరోపించారు. ఆ పార్టీ రాజ్యసభ ఎంపీ సాకేత్ గోఖలే మాట్లాడుతూ ప్రధాని మోదీ, హోం మంత్రి అమిత్‌షా రాష్ట్రాలను అస్థిర పర్చేందుకు సరికొత్త పన్నాగాలు పన్నుతున్నారన్నారు. ఈమేరకు ఆయన సామాజిక మాధ్యమం ఎక్స్‌లో పోస్టు పెట్టారు. "ఓట్ల దొంగతనం బయటపడిన నాటినుంచి మోదీ–షా సరికొత్త ట్రిక్కుల కోసం చూస్తున్నారు. నేడు తీసుకొస్తున్న తాజా బిల్లు రాష్ట్ర ప్రభుత్వాలను నేరుగా కూల్చే అవకాశం సీబీఐ, ఈడీకి అప్పజెబుతుంది. కోర్టు తీర్పు వచ్చాకే ఓ వ్యక్తి నేరగాడిగా నిర్ధరణ అవుతుంది. అప్పటివరకు వారు నిందితులు మాత్రమే. కేవలం ఆరోపణల ఆధారంగానే మీరు ముఖ్యమంత్రులు, మంత్రులను తొలగించలేరు. కేంద్ర ఏజెన్సీలతో మోదీ–షా అరెస్టు చేయించినా వారు నేరస్థులు కాబోరు" అని పేర్కొన్నారు. అదే పార్టీకి చెందిన లోక్‌సభ ఎంపీ మహువా మొయిత్రా ఎక్స్‌లో స్పందిస్తూ ఈ బిల్లు సమాఖ్య, న్యాయవ్యవస్థలను బైపాస్ చేసుకొని వెళుతోందన్నారు. "ప్రతిపక్షాల అనుమానాలు వాస్తవం అవుతున్నాయి. కేవలం 240 మంది ఎంపీలతోనే భాజపా రాజ్యాంగాన్ని మార్చేస్తోంది. కొత్త బిల్లు సమాఖ్య, న్యాయవ్యవస్థలను తప్పించుకొని వెళుతోంది. ఎన్నికైన ప్రతిపక్ష పార్టీల ముఖ్యమంత్రులను ఈడీ, సీబీఐతో కేంద్ర ప్రభుత్వం టార్గెట్ చేసుకోవచ్చు. వారిపై నేరం రుజువు కాకపోయినా.. పదవుల నుంచి తప్పించవచ్చు" అని మంగళవారం అర్ధరాత్రి చేసిన పోస్టులో పేర్కొన్నారు.



పార్టీ రాజ్యసభ నేత డెరెక్ ఒబ్రియాన్ కూడా ఈ బిల్లును వ్యతిరేకిస్తూ సామాజిక మాధ్యమాల్లో పోస్టులు పెట్టారు. పార్లమెంట్ వ్యవస్థను అపహాస్యం చేసేలా మోదీ సర్కారు ప్రయత్నాలు చేస్తోందన్నారు. తీవ్రమైన నేరారోపణలతో అరెస్టయి వరుసగా 30 రోజులపాటు నిర్బంధంలో ఉంటే ప్రధానమంత్రినైనా, కేంద్ర మంత్రినైనా పదవి నుంచి తొలగించేందుకు వీలు కల్పించే బిల్లును బుధవారం లోక్‌సభలో ప్రవేశపెట్టనున్నారు. తీవ్ర నేరారోపణకు గురై అరెస్టయినప్పుడు కేంద్ర మంత్రిని, రాష్ట్ర లేదా కేంద్రపాలిత ప్రాంత ముఖ్యమంత్రినిబీ రాష్ట్ర మంత్రిని పదవి నుంచి తొలగించేందుకు కొత్త బిల్లు అనుమతిస్తుందని వెల్లడించాయి. కనీసం అయిదేళ్ల శిక్ష పడే నేరానికి పాల్పడి, అరెస్టయి, నెల రోజులు నిర్బంధంలో ఉంటే 31వ రోజున వారి పదవి పోయేలా నిబంధనను ఈ బిల్లులో చేర్చారు. వారంతట వారు రాజీనామా చేయకపోయినా కొత్త నిబంధన ప్రకారం పదవిని కోల్పోతారు.

## లోక్‌సభ ముందుకు కీలక బిల్లు..


# శశిథరూర్ కాంగ్రెస్ వ్యతిరేక బాణీ

**ఇంటర్నెట్‌డెస్క్:** గత కొంతకాలంగా కాంగ్రెస్ విధానాలతో విభేదిస్తున్నారు ఆ పార్టీ ఎంపీ శశిథరూర్ తాజాగా తీవ్రమైన నేరారోపణలతో అరెస్టయి వరసగా 30 రోజులపాటు నిర్బంధంలో ఉంటే ప్రధానమంత్రినైనా, కేంద్ర మంత్రినైనా పదవి నుంచి తొలగించేందుకు వీలు కల్పించేలా కేంద్ర ప్రభుత్వం తీసుకురానున్న సరికొత్త బిల్లుపై కూడా ఆయన పార్టీ అధిష్ఠానానికి భిన్నంగా వ్యాఖ్యలు చేశారు. ఈ బిల్లును ప్రతిపక్ష ఎంపీలు తీవ్రంగా వ్యతిరేకిస్తున్నారు. దీనిపై కాంగ్రెస్ ఎంపీ ప్రియాంక గాంధీ మాట్లాడుతూ ఈ బిల్లు క్రూరమైనదన్నారు. అన్యాయంగా ముఖ్యమంత్రులను అరెస్టు చేస్తే పరిస్థితి ఏంటని ప్రశ్నించారు. ఇది పూర్తిగా రాజ్యాంగ విరుద్ధమన్నారు. అయితే, విపక్షాలు ఈ బిల్లును వ్యతిరేకించడాన్ని శశిథరూర్ తప్పుబట్టారు. 'ఇది ఇంగిత జ్ఞానానికి



సంబంధించిన విషయం. ఇందులో నాకు ఎలాంటి తప్పు కన్పించడం లేదు' అని ఓ వార్తా సంస్థతో పేర్కొన్నారు. ఈ బిల్లును మరింత అధ్యయనం చేసేందుకు సెలక్ట్ కమిటీకి పంపే అవకాశం ఉందని అధికార వర్గాలు పేర్కొన్నాయి. దీనిపై థరూర్ మాట్లాడుతూ.. అది ఎంతో మంచి విషయమన్నారు. అది మన ప్రజాస్వామ్యానికి ఎంతో మేలు చేస్తుందని తాను భావిస్తున్నట్లు తెలిపారు. తీవ్రమైన నేరారోపణలతో అరెస్టయి వరుసగా 30 రోజులపాటు నిర్బంధంలో ఉంటే ప్రధానమంత్రినైనా, కేంద్ర మంత్రినైనా పదవి నుంచి తొలగించేందుకు వీలు కల్పించే బిల్లు ప్రవేశపెట్టేందుకు కేంద్రం సిద్ధమైంది. కనీసం అయిదేళ్ల శిక్ష పడే నేరానికి పాల్పడి, అరెస్టయి, నెల రోజులు నిర్బంధంలో ఉంటే 31వ రోజున వారి పదవి పోయేలా నిబంధనను ఈ బిల్లులో చేర్చారు. వారంతట వారు రాజీనామా చేయకపోయినా కొత్త నిబంధన ప్రకారం పదవిని కోల్పోతారు.

## ఎన్డీఏ ఉపరాష్ట్రపతి అభ్యర్థిగా సీపీ రాధాకృష్ణన్ నామినేషన్ దాఖలు



**న్యూఢిల్లీ:** రాబోయే ఉపరాష్ట్రపతి ఎన్నికలకు సంబంధించిన నామినేషన్ల పర్వం మొదలయ్యింది. బుధవారం ఎన్డీఏ ఉపరాష్ట్రపతి అభ్యర్థిగా సీపీ రాధాకృష్ణన్ తన నామినేషన్ దాఖలు చేశారు. రాజ్యసభ సెక్రటరీ జనరల్‌కు తన నామినేషన్ పత్రాలను అందించారు. ఈ నామినేషన్ పత్రాలపై ఎన్డీఏ నేతలంతా సీపీ రాధాకృష్ణన్‌కు మద్దతుగా సంతకాలు చేశారు. సీపీ రాధాకృష్ణన్ మద్దతుగా 20 సెట్ల నామినేషన్ పత్రాలు సమర్పించారు. దీనికి ముందు ఎన్నికల సందర్భంగా అనుసరించాల్సిన వ్యూహంపై చర్చించేందుకు ఎన్డీఏ పక్ష నేతలు సమావేశమయ్యారు. కాగా ఎన్డీఏ ఉపరాష్ట్రపతి అభ్యర్థి సీపీ రాధాకృష్ణన్‌కు ప్రతిపక్షాలు మద్దతివ్వాలని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ కోరారు. ఏకగ్రీవంగా ఆయనను ఎన్నుకునేందుకు సహకరించాలని విజ్ఞప్తి చేశారు. మంగళవారం ఉదయం ఎన్డీయే ఎంపీల సమావేశం జరగగా, ఉపరాష్ట్రపతి అభ్యర్థి సీపీ రాధాకృష్ణన్‌ను ప్రధాని స్వయంగా ఎంపీలకు పరిచయం చేశారు. అనంతరం ఆయనను సన్మానించారు.

# 1971 నుంచి అదే దుర్మార్గపు ధోరణి

భారత్ ఐక్యరాజ్యసమితి భద్రతామండలి వేదికగా దాయాది పాకిస్థాన్‌పై తీవ్రస్థాయిలో విరుచుకుపడింది. మహిళలపై లైంగిక హింస విషయంలో పాకిస్థాన్ సిగ్గుమాలిన రికార్డును కలిగి ఉందని, అలాంటి దేశం మానవ హక్కుల గురించి మాట్లాడటం విడ్డూరంగా ఉందని ఘాటుగా విమర్శించింది. ఇరుదేశాల నడుమ సంఘర్షణ ప్రాంతాల్లో లైంగిక హింస బాధితులకు సహాయంపై జరిగిన చర్చలో




పాకిస్థాన్ ప్రతినిధి అసిమ్ ఇఫ్తికార్ అహ్మద్ అనవసరంగా కశ్మీర్ అంశాన్ని లేవనెత్తడంతో భారత్ ధీటుగా బదులిచ్చింది. భారత శాశ్వత ప్రతినిధి బృందం తరఫున ఎల్డోస్ మాథ్యూ పున్నూస్ మాట్లాడుతూ.. 1971 బంగ్లాదేశ్ విమోచన యుద్ధ సమయంలో పాకిస్థాన్ సైన్యం మహిళలపై జరిపిన అఘాయిత్యాలను గుర్తుచేశారు. '1971లో తూర్పు పాకిస్థాన్‌లో పాక్ సైన్యం మహిళలపై జరిపిన ఘోరమైన లైంగిక నేరాలు చరిత్రలో ఒక సిగ్గుచేటు అయిన రికార్డు. దాదాపు నాలుగు లక్షల మంది మహిళలు వారి అరాచకాలకు బలయ్యారు' అని అన్నారు.

ఆనాటి దుర్మార్గపు ధోరణి నేటికీ పాకిస్థాన్‌లో శిక్షార్హమైన రీతిలో నిరాటంకంగా కొనసాగుతోందని ఎల్డోస్ ఆరోపించారు. ఇలాంటి నేరాలకు పాల్పడుతున్న వారే నేడు న్యాయం గురించి మాట్లాడటం ఆశ్చర్యంగా ఉందన్నారు. వారి ద్వంద్వ నీతి, కపటత్వం స్పష్టంగా కనిపిస్తున్నాయని పున్నూస్ ఎద్దేవా చేశారు. పాకిస్థాన్‌లో మైనారిటీ వర్గాలకు చెందిన మహిళలు, బాలికలపై కిడ్నాప్‌లు, బలవంతపు మత మార్పిడులు, లైంగిక హింస, గృహ హింస వంటివి నిరంతరం జరుగుతున్నాయని గుర్తుచేశారు. ఈ విషయాలను ఐక్యరాజ్యసమితి మానవ హక్కుల సంఘం నివేదికలే ధ్రువీకరిస్తున్నాయని ఎల్డోస్ చెప్పారు. బలూచిస్థాన్‌లో మహిళల హక్కుల కోసం జరుగుతున్న పోరాటంలో భాగంగా 'ఔరత్ మార్చ్'లో పాల్గొన్న వారిని సైతం బలవంతంగా మాయం చేయడం, చిత్రహింసలకు గురిచేయడం వంటి ఘటనలను ఐరాస నివేదికలు ప్రస్తావించాయని ఎల్డోస్ పున్నూస్ సభ దృష్టికి తెచ్చారు. మానవ హక్కులపై కబుర్లు చెప్పే పాకిస్థాన్ ముందుగా ఆ దేశంలో మహిళలు, మైనారిటీల భద్రతపై దృష్టి పెట్టాలని హితవు పలికారు.

# భారత్ విషయంలో అమెరికా తీరు అన్యాయం: రష్యా

**ఇంటర్నెట్‌డెస్క్:** తమ దేశం నుంచి చమురు కొనుగోలు అంశంలో భారత్‌పై అమెరికా వైఖరి అన్యాయంగా ఉందని రష్యా ఆరోపించింది. ఈమేరకు ఆ దేశ దౌత్యవేత్త రోమన్ బబుష్కిన్ పేర్కొన్నారు. భారత్–రష్యా మధ్య ఇంధన సహకారం భవిష్యత్తులోను కొనసాగుతుందని ఆశాభావం వ్యక్తంచేశారు. ప్రస్తుతం న్యూదిల్లీ సవాళ్లతో కూడిన పరిస్థితిని ఎదుర్కొంటోందన్నారు. భారత్‌తో సంబంధాలపై పూర్తి విశ్వాసం ఉందని పేర్కొన్నారు. అమెరికా ఆర్థికవ్యవస్థలను ఆ యుధంలా వాడుతోందని విమర్శించారు. వాస్తవానికి మిత్రుల ు ఎప్పుడూ ఆంక్షలు విధించరని వాషింగ్టన్‌ను దెప్పిపొడిచారు. రష్యా భవిష్యత్తులోను భారత్ అలాంటి చర్యలు తీసుకోదన్నారు. భారత్‌కు ఎటువంటి ఇబ్బందిలేకుండా చమురు సరఫరా చేసేందుకు మాస్కో ప్రత్యేక వ్యవస్థను ఏర్పాటుచేసిందన్నారు. ప్రస్తుతం సగటున 5 శాతం డిస్కౌంట్‌తో భారత్ అవసరాల్లో 40శాతం సరఫరా చేస్తున్నామన్నారు. అమెరికా మార్కెట్లకు ఎగుమతి చేసేందుకు భారత్ ఇబ్బంది పడుతుంటే.. రష్యా మార్కెట్లు స్వాగతం పలుకుతాయని చెప్పారు. భారత్ ఎదుర్కొంటున్న సవాళ్ల పరిష్కారంలో అండగా ఉండటానికి తమ దేశం కట్టుబడి ఉందని రోమన్ వెల్లడించారు. చిన్న, మాడ్యులర్ అణు రియాక్టర్లపై చర్చలు పురోగతిలో ఉన్నట్లు చెప్పారు. భారత్‌లో ఉత్పత్తులు చేయడానికి న్యూదిల్లీకి సరైన భాగస్వామి రష్యానే అని పేర్కొన్నారు. గతంలో బ్రహ్మోస్ క్షిపణుల తయారీని గుర్తుచేశారు. శక్తిమంతమైన జెట్ ఇంజిన్ల తయారీపైనా పనిచేస్తున్నట్లు చెప్పారు. భారత్ తమకు చాలా ముఖ్యమైన దేశమని.. అందుకే అధ్యక్షుడు పుతిన్ స్వల్ప వ్యవధిలోనే రెండుసార్లు ప్రధాని మోదీతో మాట్లాడారన్నారు. సమస్యల పరిష్కారంపై బీజింగ్–న్యూదిల్లీ కలిసి పని చేయడాన్ని స్వాగతించారు. చైనా మంత్రి వాంగ్‌యీ పర్యటన విజయవంతమైందన్నారు. ఇక రష్యాను శిక్షించేందుకు ఆంక్షలు విధించినవారే ఇప్పుడు ఆ ఫలితాలను అనుభవిస్తున్నారని రోమన్ చెప్పారు.

## లోక్‌సభ ముందుకు ఆన్‌లైన్ గేమింగ్ బిల్లు


**దిల్లీ:** ఆన్‌లైన్ గేమింగ్ నిర్వహణను నేరంగా పరిగణించే కీలక బిల్లును కేంద్రం తీసుకొచ్చింది. కేంద్ర ఎలక్ట్రానిక్స్, ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ మంత్రి అశ్విని వైష్ణవ్.. ప్రమోషన్ అండ్ రెగ్యులేషన్ ఆఫ్ ఆన్‌లైన్ గేమింగ్ బిల్లు–2025ను లోక్‌సభలో బుధవారం ప్రవేశపెట్టారు. విపక్షాల ఆందోళన నడుమ ఈ బిల్లును ప్రవేశపెట్టగా..



కాసేపటికే సభ మధ్యాహ్నం 2 గంటలకు వాయిదా పడింది. ఆన్‌లైన్ బెట్టింగ్ యాప్స్ ఆగడాలు ఇటీవల కాలంలో మరీ పెరిగిపోయిన నేపథ్యంలో కేంద్రం ఈ బిల్లును ప్రవేశపెట్టింది. ఆన్‌లైన్ గేమ్స్, ఈ–స్పోర్ట్స్ మధ్య విభజన చూపించేలా బిల్లును రూపొందించారు. నిబంధనల్ని ఉల్లంఘించి ఆన్‌లైన్ గేమ్స్ అందిస్తున్న వారికి మూడేళ్ల వరకు జైలుశిక్ష, లేదా రూ.కోటి వరకు జరిమానా, లేదా ఆ రెండూ విధించాలని ప్రతిపాదించారు. సంబంధిత అడ్వర్టయిజ్‌మెంట్లలో భాగం పంచుకున్నవారికి గరిష్ఠంగా రెండేళ్ల జైలుశిక్ష, రూ.50 లక్షల వరకు జరిమానా విధిస్తారు. వీటి ఆర్థిక లావాదేవీల్లో ప్రమేయం ఉన్నవారికీ గరిష్ఠంగా మూడేళ్ల శిక్ష, రూ.కోటి వరకు జరిమానా వేస్తారు. ఆన్‌లైన్ మనీ గేమ్స్ ఆడేవారిని నేరస్థులుగా కాకుండా.. బాధితులుగా ఈ బిల్లులో పేర్కొన్నారు. మరోవైపు ఈ బిల్లు కారణంగా తమ రంగానికి తీవ్ర నష్టం కలుగుతుందని ఆల్ ఇండియా గేమింగ్ ఫెడరేషన్ కేంద్ర హోం మంత్రి అమిత్‌షాకు లేఖ రాసింది. గేమింగ్‌పై నిషేధం విధించే కంటే.. నియంత్రణ ఉంచాలని సూచించింది.

## 'నేను అరెస్టయితే పదవికి రాజీనామా చేశా'

న్యూఢిల్లీ: పార్లమెంట్ వర్షాకాల సమావేశాల్లో భాగంగా లోక్‌సభలో కీలక పరిణామం చోటు చేసుకుంది. కేంద్ర హోం మంత్రి అమిత్ షా లోక్‌సభలో 130వ రాజ్యాంగ సవరణ బిల్లు, కేంద్రపాలిత ప్రాంతాల ప్రభుత్వాల సవరణ బిల్లు, జమ్మూ కాశ్మీర్ పునర్వ్యవస్థీకరణ సవరణ ఈ మూడు కీలక బిల్లులను లోక్‌సభలో ప్రవేశపెట్టారు. అనంతరం, ఆ బిల్లులను జాయింట్



పార్లమెంటరీ కమిటీకి పంపారు. ఈ సందర్భంగా ప్రతిపక్షాల ఆందోళనలతో లోక్‌సభ అట్టుడికి పోయింది. 30 రోజుల పాటు జైలు శిక్షను అనుభవించిన నేతల పదవులు రద్దయ్యేలా కేంద్ర హోంమంత్రి అమిత్‌షా ప్రవేశపెట్టిన బిల్లుపై ప్రతిపక్షాలు వ్యతిరేకించాయి. ఈ బిల్లుతో రాజకీయ దుర్వినియోగం జరిగే ప్రమాదం ఉందంటూ బిల్లు ప్రతుల్ని చించివేస్తూ ప్రతిపక్ష ఎంపీలు ఆందోళన చేశారు. దీంతో స్పీకర్ సభను మధ్యాహ్నం 3గంటల వరకు వాయిదా వేశారు. వాయిదాకి ముందు తీవ్రమైన క్రిమినల్ కేసుల్లో అరెస్టయి జైలుకు వెళ్లే ప్రజాప్రతినిధుల పదవులకు చెక్ పెట్టేలా హోంమంత్రి అమిత్‌షా బిల్లును ప్రవేశ పెట్టారు. ఆ సమయంలో ప్రతిపక్ష ఎంపీలు బిల్లు ప్రతుల్ని చించి అమిత్‌షాపై విసిరేశారు. ఈ బిల్లు దేశ సమాఖ్య విధానానికి పూర్తి విరుద్ధం అంటూ నినాదాలు చేశారు. గుజరాత్ హోంమంత్రిగా ఉన్నప్పుడు అమిత్‌షా అరెస్ట్ అయ్యారంటూ ప్రతిపక్ష ఎంపీలు చేసిన ఆరోపణల్ని అమిత్‌షా ఖండించారు. 'అవును ..నన్ను తప్పుడు ఆరోపణలతో అరెస్ట్ చేశారు. నేను అరెస్ట్ అయినప్పుడు చేసినా నైతికంగా పదవికి రాజీనామా చేశాను' అంటూ ప్రతిపక్ష ఎంపీలను అమిత్‌షా వారించారు.

## ఎయిత్ స్టూడెంట్ చేతిలో టెన్త్ విద్యార్థి హతం..

## ప్రజాగ్రహంతో స్కూలు ధ్వంసం

గుజరాత్‌లోని అహ్మదాబాద్‌లో దారుణం చోటుచేసుకుంది. ఏదో వివాదంలో ఎనిమిదో తరగతి.. విద్యార్థి పదో తరగతి విద్యార్థిని కత్తితో పొడవగా, బాధిత విద్యార్థి ఆస్పత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందాడు. విషయం బయటకు పొక్కినంతనే



ప్రజాగ్రహం పెల్లుబికి పెద్ద ఎత్తున ఆందోళనలు చెలరేగాయి. ఆగ్రహంతో రగిలిపోతూ కొందరు ఆందోళనకారులు పాఠశాలను ధ్వంసం చేశారు. మణినగర్ ఈస్ట్‌లోని సెవెంత్ డే అడ్వాంటేజ్ చర్చి స్కూల్‌లో ఎనిమిదవ తరగతి విద్యార్థి 10వ తరగతి విద్యార్థిని కత్తితో పొడిచాడు. చికిత్స పొందుతున్న సమయంలో ఆ విద్యార్థి మరణించాడు. అనంతరం బాధిత కుటుంబంతో పాటు సింధీ వర్గానికి చెందినవారంతా ఆందోళనకు దిగారు. పాఠశాల ప్రాంగణంలోకి ప్రవేశించిన నిరసనకారులు పాఠశాల సిబ్బందిపై దాడి చేశారు. సమీపంలో పార్క్ చేసిన పాఠశాల బస్సులు, కార్లు, ద్విచక్ర వాహనాలను ధ్వంసం చేశారు. ఈ దాడులతో పాఠశాల ఆస్తులకు భారీ నష్టం వాటిల్లింది. సమాచారం అందుకున్న పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకున్నారు. ఆందోళనకారులు పోలీసు వాహనంపై కూడా దాడి చేశారు. పాఠశాల వెలుపల రోడ్డును దిగ్బంధించారు. మణినగర్ ఎమ్మెల్యే, డీపీపీ బల్దేవ్ దేశాయ్, ఏసీపీ పరిస్థితిని చక్కదిద్దడాని ప్రయత్నించారు. బజరంగ్ దళ్, బీహెచ్‌పీ, అఖిల భారత విద్యార్థి పరిషత్ సభ్యులు 'జై శ్రీ రామ్' నినాదాలు చేస్తూ సంఘటనా స్థలానికి చేరుకున్నారు. పోలీసులకు వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ ఆందోళన చేపట్టారు. చివరికి పరిస్థితిని అదుపులోకి తీసుకురావడానికి పోలీసులు లాఠీచార్జి చేయాల్సి వచ్చింది.

## దిల్లీ సీఎం రేఖా గుప్తాపై దాడి..!


ఇంటర్నెట్ డెస్క్: దిల్లీ ముఖ్యమంత్రి రేఖా గుప్తాపై దాడి జరిగింది. సివిల్ లైన్స్‌లోని అధికారిక నివాసంలో 'జన్ సున్‌వాయ్' నిర్వహిస్తున్న సమయంలో ఈ ఘటన చోటుచేసుకున్నట్లు భాజపా వర్గాలు వెల్లడించాయి. 35 ఏళ్ల వయసున్న ఓ వ్యక్తి ఈ దాడికి పాల్పడినట్లు తెలిపాయి. తొలుత అతడు కొన్ని పేపర్లను సీఎంకు అందించిన తర్వాత ఈ దాడికి పాల్పడినట్లు తెలుస్తోంది. ఈ ఘటనను భాజపా దిల్లీ అధ్యక్షుడు వీరేంద్ర సచ్‌దేవ్ ఖండించారు. పోలీసులు దీనిపై దర్యాప్తు చేపట్టినట్లు సమాచారం.

అసలేం జరిగిందంటే..!

ప్రజా సమస్యలను తెలుసుకునేందుకు దిల్లీ సీఎం రేఖా గుప్తా తన అధికారిక నివాసంలో ప్రతివారం 'జన్ సున్‌వాయ్' కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు. ఈ క్రమంలో ఫిర్యాదు చేసేందుకు వచ్చిన ఓ యువకుడు కొన్ని పేపర్లను ముఖ్యమంత్రికి అందించాడు. అంతలోనే గట్టిగా అరుస్తూ సీఎంపై దాడి చేశాడు. దీంతో వెంటనే అప్రమత్తమైన వ్యక్తిగత భద్రతా సిబ్బంది నిందితుడిని అదుపులోకి తీసుకున్నారు. అతడిని రాజ్‌కోట్‌కు చెందిన వ్యక్తిగా గుర్తించినట్లు సమాచారం. ఊహించని పరిణామంతో ముఖ్యమంత్రి షాక్‌కు గురైనట్లు తెలుస్తోంది. ఆమెను వెంటనే వైద్య పరీక్షల కోసం ఆసుపత్రికి తరలించినట్లు తెలుస్తోంది. ముఖ్యమంత్రిపై దాడిని రాజకీయ పక్షాలు ఖండించాయి. దిల్లీ మంత్రి మంజీందర్ సింగ్ సిర్సా మాట్లాడుతూ.. దిల్లీ ప్రజల కోసం తీవ్రంగా శ్రమిస్తోన్న ముఖ్యమంత్రిపై దాడి చేయడం దారుణమన్నారు. ఇది ప్రత్యర్థుల కుట్ర కావచ్చని అనుమానం వ్యక్తంచేశారు. దీనిలో ఏదైనా రాజకీయ పార్టీ ఉందా? అన్న కోణంలోనూ దర్యాప్తు చేయాల్సిన అవసరం ఉందన్నారు. దిల్లీ మాజీ ముఖ్యమంత్రి, ప్రతిపక్ష నేత ఆతిశీ కూడా ఈ ఘటనను ఖండించారు. ప్రజాస్వామ్యంలో హింసకు చోటు లేదన్నారు. నిందితులపై దిల్లీ పోలీసులు కఠిన చర్యలు తీసుకుంటారని ఆశిస్తున్నామని చెప్పారు. ముఖ్యమంత్రి క్షేమంగా ఉన్నారని భావిస్తున్నామన్నారు.

# ప్రయాణం నరకప్రాయం..

**అస్తవ్యస్తంగా రహదారులు..**
**ప్రమాదాలకు నెలవుగా మారిన వైనం..**
**పదికాలాల పాటు ఉండాల్సిన రోడ్లు రెండేళ్లకే గుంతలమయం..**
**కాంట్రాక్టర్లకు మేలు చేస్తున్న సంబంధిత శాఖ అధికారులు..**
**మరమ్మతులు చేసేందుకు మీనమేషాలు లెక్కిస్తున్న పంచాయతీ రాజ్ శాఖ అధికారులు..**
**రోడ్లకు వెంటనే మరమ్మతులు చేయాలి..**
**జనగామ నరేష్ గౌడ్**



ప్రమాదాలకు అతివేగం..నిర్లక్ష్యంగా వాహనాలు నడపటమో..అదుపు తప్పడమో..నిద్రమత్తులో ఉండటమో..ఇలా ఏదో ఒకటి కారణాలుగా ఉంటాయి. కానీ వీటితో పాటు ప్రస్తుతం చేగుంట మండలంలోని రహదారులపై ఏర్పడిన గుంతలు నిత్య ప్రమాదలకు నిలయాలుగా మారుతున్నాయి. ఇటీవల కురిసిన వర్షాల వల్ల రహదారులపై పెద్ద ఎత్తున గుంతలు పడ్డాయి. వర్షపు నీరు వెళ్లేలా డ్రెయిన్ లేకుండా రోడ్లను నిర్మించడంతో వర్షపునీరు వెళ్లే మార్గం లేక వర్షపు నీరు నిలిచిపోవడంతో పెద్ద పెద్ద గుంతలు ఏర్పడ్డాయి.వర్షం వస్తే చాలు ఈ రోడ్లన్నీ జలమయమై వాహనదారుల ప్రయాణం నరకప్రాయంగా మారుతోంది.కోట్ల రూపాయలు వెచ్చించి నిర్మించిన రహదారులపై నీరు నిల్వ ఉండటంతో గుంతలు ఏర్పడుతున్నాయి.దీంతో మండలంలోని పలు ప్రాంతాల్లో రహదారులు ప్రయాణీకులకు,వాహన చోదకులకు నరకం చూపిస్తున్నాయి. **చేగుంట,ఆగస్టు20 (సూర్యరేఖ)** ప్రస్తుత వర్షాకాలంలో ఇటీవల కురిసిన వర్షాల వల్ల మండల వ్యాప్తంగా పలు ప్రాంతాల్లో పంచాయతీ రాజ్ రహదారులు దెబ్బతిన్నాయి. వర్షపు నీరు పోయే మార్గం లేక రహదారులపై పెద్ద ఎత్తున నీరు నిలిచి ఉండటంతో పెద్ద గుంతలు ఏర్పడ్డాయి. రహదారులను నిర్మించేట ఓప్పుడు ఇరువైపులా డ్రెయిన్లు ఉన్నాయా. లేదా అని పరిశీలించకపోవడంతోనే ఈ దుస్థితి నెలకొందని పలువురు వాహనదారులు చెబుతున్నారు. పంచాయతీరాజ్ అధికారులు కేవలం కాంట్రాక్టర్లకు మేలు చేయడం తప్ప నిర్మించే రహదారులు పదికాలాల పాటు ఉంటాయా లేదా అనే ఆలోచన లేకుండా వ్యవహరిస్తున్నారనే విమర్శలు వినిపిస్తున్నాయి. ప్రధానంగా ఇటీవల రహదారులకే నిధులు మంజూరు చేస్తున్నారు. దీంతో రహదారులు నిర్మించి అధికారులు చేతులు దులుపుకుంటున్నారు. గ్రామాల్లో అంతర్గత రహదారుల విషయంలో కూడా చాలా చోట్ల ఇదే పరిస్థితి నెలకొంది.దీంతో రహదారి ఏర్పాటు చేసినా వర్షం కురిస్తే వచ్చే నీరుపోయే మార్గం లేక రహదారులపై నిలిచిపోతున్నాయి. దీంతో పదికాలాల పాటు ఉండాల్సిన రహదారులు ఒకటి, రెండేళ్లకే దెబ్బతింటున్నాయి.దీంతో రహదారుల నిర్మాణం కోసం ఖర్చు చేసిన నిధులు బుడిదలో పోసిన పన్నీరు చందంగా మారుతున్నాయి. రహదారులపై గుంతలు ఒకే చోటు అడుగు మేర కూడా ఉంటున్నాయి.
రహదారులపై ఉన్న గుంతలు వాహన చోదకులు బాటసారులకు రాత్రి సమయాల్లో పరీక్ష పెడుతున్నాయి.రాత్రి పూట గుంతలు కనిపించకపోవడంతో జరిగే ప్రమాదాలు వల్ల పలువురు ప్రాణాలు గాలిలో కలిసిపోతున్నాయి.

**రోడ్లకు వెంటనే మరమ్మతులు చేయాలి..**
**జనగామ నరేష్ గౌడ్**

చేగుంట మండలంలోని ప్రధాన రోడ్లన్నీ అస్తవ్యస్తంగా మారాయి.మండలంలోని అన్ని గ్రామాలు మండల పరిధిలో విలీనం కావడంతో ఆయా గ్రామాలలో ప్రస్తుతం ప్రజా ప్రతినిధులు లేకపోవడంతో ఆయా గ్రామాలలో ఉన్న రహదారులన్నీ గుంతలమయంతో అధ్వానంగా మారాయి.పాలకులు,ప్రభుత్వాలు మారుతున్నా రోడ్లు మాత్రం మరమ్మత్తులకు నోచుకోవడం లేదు.వర్షాకాలం వచ్చిందంటే రోడ్లన్నీ గుంతలమయంగా ఉండటం వల్ల వరదనీటితో చిన్న చిన్న కుంటలుగా కనిపిస్తున్నాయి.రోడ్లు బాగా లేనందు వల్ల వాహనాలు సరిగ్గా వెళ్లట్లేవు రావట్లేవు. వెంటనే సంబంధిత అధికారులు,ప్రజా ప్రతినిధులు అన్ని రోడ్లను పక్కాగా ఏర్పాటు చేయాలి..

# ప్లానింగ్ లేదు.. సమీక్ష లేదు..

పోలీసులను పెట్టి ఎరువులు పంచే దుస్థితి ఎన్నడూ లేదని.. మరి ఈ పరిస్థితి రాష్ట్రంలో ఎందుకు వచ్చింది? అని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారకరామారావు ప్రశ్నించారు. కాంగ్రెస్ ప్రభుత్వం రాగానే ఈ పరిస్థితి ఎందుకు వచ్చిందో రాష్ట్రంలోని రైతన్నలు ఆలోచించాలని కోరుతున్నానన్నారు. హైదరాబాద్ నందినగర్‌లోని నివాసం వద్ద ఆయన మీడియాతో మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. 'గత రెండునెలలుగా తెలంగాణలో ఊరు, ఏ పల్లె చూసినా తండోపతండాలుగా రైతులు, వారి కుటుంబ సభ్యులు ఎక్కడికక్కడ అవస్థలు పడుతున్న పరిస్థితి, దయనీయమైన పరిస్థితి దేశం, రాష్ట్రం మొత్తం చూస్తున్నది. ఈ రాష్ట్ర ప్రభుత్వానికి చిల్ల రాజకీయాలు చేయడం తెలుసు. బురదజల్లడం తెలుసు. కానీ, పనికివచ్చే ఒక్క పని చేతకాదని స్పష్టంగా తేలిపోయింది. చాతకాని కాంగ్రెస్ ప్రభుత్వ పరిపాలన వల్ల రైతులు ఒక బస్తా ఎరువు దొరక్క ఆగమాగమవుతున్న పరిస్థితి రాష్ట్రంలో కనిపిస్తున్నది. చివరికి పంట అమ్ముకోవాలి.. పంట కొనాలే ప్రభుత్వం అంటే రైతులు అధికారుల కాళ్లపై పడే దుస్థితి ఉంది. నేడు ఎరువుల బస్తాల కోసం కూడా ఎక్కడికక్కడ రైతులు కాళ్లావేళ్లపడి అధికారులను బతిమిలాడుకునే పరిస్థితి కనిపిస్తున్నది. అధికారుల కాళ్లు పట్టుకునే దౌర్భాగ్యమైన పరిస్థితి కనిపిస్తున్నది' అంటూ ఆవేదన వ్యక్తం చేశారు.

**ఎన్నడూ కాంగ్రెస్‌ది సానుకూలమైన చరిత్ర కాదు..**

'ఏ చరిత్ర చూసిన ఏం ఉన్నది గర్వకారణం అన్నట్లుగా.. కాంగ్రెస్ చరిత్ర ఎన్నడూ కూడా రైతుల విషయంలో సానుకూలమైన చరిత్ర కాదు. రైతులకు మేలు చేసే చరిత్ర కాదు. ఇవాళ మళ్లీ ఒకసారి ఆనాటి రోజులు తెస్తామని హామీ ఇచ్చిందో కాంగ్రెస్ పార్టీ.. దానికి అనుగుణంగానే.. ఆనాడు అర్ధరాత్రి బాయికాడ పండుకునే దుస్థితి ఉండెనో.. ఇవాళ మరోసారి చివరి మహిళా రైతు ఎరువుల దుకాణం వద్ద పడుకునే దుస్థితి కూడా తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం గొప్పతనం మూలాన కనిపిస్తున్నది. కేసీఆర్ నాయకత్వంలో ప్రభుత్వంలో ఆరు నెలల ముందే బఫర్ స్టాక్ తెప్పించి ఎక్కడికక్కడ గోదాములను సీజన్ మొదలుకాక ముందే నింపి పెట్టేది. భారత్‌లో ఎక్కడ యూరియా దొరికినా అక్కడి నుంచి తెప్పించి.. రైతుల కడుపులో చల్లకదలకుండా కూర్చునే విధంగా.. ఇంటికే ఎరువుల బస్తాలు పంపిన పరిస్థితిని కేసీఆర్ పాలనలో చూశాం. 4లక్షల మెట్రిక్ టన్నుల గోదాముల సామర్థ్యం ఉన్నది మేం బాధ్యతలు చేపట్టిననాడు. రైతులకు మేలు జరగాలని 24లక్షల మెట్రిక్ టన్నుల సామర్థ్యానికి సంవత్సరం, సంవత్సరన్నర లోపే తీసుకెళ్లిన ఘనత కేసీఆర్ ప్రభుత్వానిది' అని గుర్తు చేశారు.

**ప్లానింగ్ లేదు.. సమీక్ష లేదు..**

'గోదాములు ఉన్నా, రైతువేదికలున్నా, కష్టపడే రైతులు ఉన్నా.. కేసీఆర్ కష్టపడి చేయించిన మిషన్ కాకతీయ చెరువులు, అద్భుతంగా కట్టిన కాళేశ్వరంతో సహా ప్రాజెక్టులు కళకళలాడుతున్నా.. కానీ, ఇప్పుడున్న కాంగ్రెస్ ప్రభుత్వం వానాకాలం సీజన్ మొదలైనా దున్నపోతుపై వానపడ్డట్లుగా ఉన్నది. కనీసం ప్లానింగ్ లేదు. సమీక్ష లేదు, సన్నద్ధ లేదు. ఎక్కడ ఆలోచన, ప్రణాళిక లేదు. ప్రణాళిక, అనుభవ రాహిత్యం, పరిపాలన చేతగానితనం, ఇతర అంశాలపై దృష్టిపెట్టడం వల్ల ఇవాళ రాష్ట్రంలో రైతులు అవస్థలు పడుతున్నరు. ఒక్కటంటే ఒక్కరోజు ముఖ్యమంత్రి వ్యవసాయంపై, ఎరువులపై సమీక్ష చేయలేదు. కేంద్ర ప్రభుత్వాన్ని కలిసి విజ్ఞప్తి చేసింది లేదు. పేరుకు రాహుల్ గాంధీనికి కలిసేందుకు వెళ్లి.. ఏదో కాగితం ఇచ్చి రావడం కాదు. సీనియస్‌గా, సిన్సియర్‌గా ఇక్కడ ఏ పరిస్థితి ఉంది? ఎట్లా వ్యవసాయ విస్తరణ కేసీఆర్ హయాంలో జరిగింది? దానికి అనుగుణంగా ఎంత ఎరువు కావాలనే ఇండెంట్ రాష్ట్ర ప్రభుత్వం నుంచి వెళ్లలేదు. ముందస్తు ప్రణాళిక తయారు చేయలేదు. దాని ఫలితంగానే రాష్ట్రంలో ఎరువుల కొరత కనిపిస్తుంది. కేసీఆర్ ఉన్న పదేళ్లు ఎన్నడూ లైన్లు లేవు. ఎరువుల కోసం కొట్లాడుకునే పరిస్థితి లేదు. పోలీసులను పెట్టి ఎరువులు పంచే దుస్థితి ఎన్నడూ లేదు. మరి ఈ పరిస్థితి రాష్ట్రంలో ఎందుకు వచ్చింది? కాంగ్రెస్ ప్రభుత్వం రాగానే ఈ పరిస్థితి ఎందుకు వచ్చిందో రాష్ట్రంలోని రైతన్నలు ఆలోచించాలి' అని కేటీఆర్ కోరారు.

**మూడు ఎరువుల బస్తాలు తీసుకుంటే రైతుపై నాన్ బెయిలబుల్ కేసు..**

రేవంత్ ప్రభుత్వంపై మండిపడ్డ కేటీఆర్

మూడు ఎరువుల బస్తాలు తీసుకుంటే రైతును జైలుకు పంపిన దుర్మార్గమైన ప్రభుత్వం రేవంత్ ప్రభుత్వమని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారకరామారావు మండిపడ్డారు. హైదరాబాద్ నందినగర్‌లోని నివాసం వద్ద ఆయన మీడియాతో మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. 'ఇవాళ రాష్ట్రంలో పోలీసులు రెండే పనులు చేస్తున్నారు ఒకటి బీఆర్ఎస్ నేతలపై ఎట్ల కేసులు పెట్టాలి. సోషల్ మీడియాలో పోస్టులు పెట్టినా చిన్నచిన్న పిల్లలను కూడా భయపెట్టాలనేది ఒకటి. రెండోది ఎరువుల బస్తాల వద్ద కాపలా కాస్తున్నారు. ఎక్కడ రైతులు తిరగబడి అధికారులను తంతారేమోనని ఎక్కడికక్కడ పోలీసుల పహారా పెట్టి.. ఎరువుల దుకాణాల వద్ద ఎరువులు పంచే దుస్థితిలో ప్రభుత్వం ఉన్నది. వాస్తవం ఏంటంటే.. రాష్ట్ర వ్యవసాయశాఖ గానీ, మార్కెటింగ్‌శాఖ, మార్క్‌ఫెడ్ గానీ, రవాణాశాఖ, జిల్లా యంత్రాంగం మధ్య సమన్వయ లోపం కనిపిస్తుంది' అన్నారు.

నాయకుడికే వ్యవాసయంపై అవగాహన లేదు

'నడిపించే నాయకుడి వ్యవసాయంపై లేదు. పరిపాలనపై అంతకన్నా అవగాహన లేదు కాబట్టి వచ్చిన యూరియా పంచే పరిస్థితి కనిపించడం లేదు. ఇంకా దారుణం ఏంటంటే.. ఒకవైపు చాంతాడంత లైన్లు ఏ ఊరికి పోయినా కనిపిస్తుంటే.. వేలాది మంది రైతులు వర్షాల్లో లైన్లలో తండ్లాడుతుంటే.. ముఖ్యమంత్రి మాత్రం రాష్ట్రంలో ఎరువుల కొరత లేదు.. ఇదంతా కృత్రిమ కొరత.. సోషల్ మీడియా సృష్టి అంటూ పనికిమాలిన డైలాగ్‌లతో టైంపాస్ చేస్తున్నరు తన జూబ్లీహిల్స్ ప్యాలెస్‌లో కూర్చొని. క్షేత్రస్థాయిలో కూర్చొని, ఊర్లలోని తిరిగి, రైతులను కలిస్తే తెలుస్తుంది. దమ్మంటే సీఎం, మంత్రి అయినా రైతుల వద్దకు వెళ్తే వారి పరిస్థితి, బాధేంటో తెలుస్తుంది. బీఆర్ఎస్ పార్టీ నాయకత్వాన్ని అభినందిస్తున్నాను. చాలాచోట్ల ఇవాళ క్షేత్రస్థాయిలో రైతులకు అండగా నిలుబడుతున్నారు' అన్నారు.

**సిగ్గులేని మాటలు మాట్లాడుతుంది..**

'పార్టీ పిలుపు ఇవ్వకపోయినా, ఎక్కడికక్కడ స్వచ్ఛందంగా రైతులకు అండగా నిలబడ్డ బీఆర్ఎస్ నాయకత్వాన్ని అభినందిస్తున్నాను. ఊరూరా రైతులు ఆధార్ కార్డులు, వాటిపై రాళ్లు, క్యూలైన్లలో చెప్పుపెట్టి రాష్ట్ర ప్రభుత్వానికి సిగ్గువచ్చే విధంగా మీడియా ఆ దృష్యాలను ప్రసారం చేస్తుంటే.. అవి కనిపించనట్లు.. రైతుల ఆక్రందనలు వినబడనట్లుగా సిగ్గులేని మాటలు మాట్లాడుతుంది. మొన్నటి వరకు విత్తనాల కొరత, సాగునీటి సంక్షోభం.. కరెంటు కోతలు మరొకవైపు.. కొనుగోళ్ల లేమి మరొకవైపు.. ప్రస్తుతం ఎరువుల కొరత. ఈ కాంగ్రెస్ ప్రభుత్వం నిర్వాకం వల్ల రైతుల నిర్వాకం వల్ల రైతుల్లో ఇవాళ ఆగ్రహావేశాలు కట్టలు తెంచుకుంటున్నాయి. ప్రభుత్వాన్ని తిట్టని రైతు లేదు. ఒక ఎకరానికి ఒక ఆధార్ కార్డుపై ఒకే బస్తా అని చెబుతుంటే ఇవాళ అవస్థలు పడుతున్నరు' అని తెలిపారు.

రైతుపై నాన్ బెయిలబుల్ కేసు పెట్టారు..

'పరకాల దగ్గర నల్లబెల్లి అనే ఊరిలో ఒక రైతు తన భార్య, కొడుకుపై ఆధార్ కార్డులు కూడా తీసుకొని మూడు బస్తాలు తీసుకుంటే.. నాన్ బెయిలబుల్ కేసు పెట్టారు. వాళ్ల కుటుంబ సభ్యుల పేరుతో తీసుకుంటే జైలుకు పంపిన దుర్మార్గమైన ప్రభుత్వం రేవంత్ ప్రభుత్వం. ఇంత జరుగుతున్నా రేవంత్ పత్తా లేడు. కనీసం ఈ అంశంపై మాట్లాడడం లేదు. ఎక్కడికి వెళ్లిండో.. ఏం చేస్తున్నడో.. ఆయన ప్రభుత్వం ఏం చేస్తున్నదో చెప్పాలని కోరుతున్నా. 24గంటలు బురద రాజకీయాలు తప్ప.. రైతులకు పనికి వచ్చే ఒక్క పని చేయడం లేదనేది వాస్తవం. ఇంకో అనుమానం మాకుంది. కాంగ్రెస్ నాయకులు చానా మంది చాలాచోట్ల బ్లాక్ మార్కెటింగ్ చేస్తున్నారనే అనుమానాలున్నాయి. లేకపోతే ఇంత కొరత రాదు. పదేళ్లలో కేసీఆర్ హయాంలో రైతుల అవస్థలు లేవు. కాంగ్రెస్ రాగానే ఎందుకు ఆకస్మికంగా సమస్య వచ్చింది? బఫర్ స్టాక్‌లు పెట్టుకునే విధానం, నైపుణ్యం అధికారులకు ఉంది' అని పేర్కొన్నారు.

## కాళేశ్వరం కమిషన్‌పై 21న తెలంగాణ హైకోర్టులో విచారణ

-మొదటిపేజీ తరువాయి

ప్రభుత్వాన్ని అప్రతిష్ఠపాల్జేసే రాజకీయ వ్యూహంలో భాగంగా కమిషన్ నియామకం జరిగిందని, నిబంధనలకు విరుద్ధంగా కమిషన్ నివేదిక రూపొందించిందని పిటిషన్లలో పేర్కొన్నారు.

## మేడారం జాతర.. తెలంగాణ సర్కార్ కీలక నిర్ణయం

**వరంగల్:** మేడారం సమ్మక్క-సారలమ్మ మహా జాతర నిర్వహణ కోసం తెలంగాణ ప్రభుత్వం చారిత్రాత్మక నిర్ణయం తీసుకుంది. గిరిజనుల ఆధ్యాత్మిక కుంభమేళా అనబడే ఈ మహోత్సవం విజయవంతంగా సాగేందుకు, మేడారంలో శాశ్వత నిర్మాణాలు, రహదారులు, తాగునీటి సదుపాయాలు, విద్యుత్, పారిశుధ్యం వంటి మౌలిక వసతుల అభివృద్ధి పనుల కోసం ప్రభుత్వం రూ.150 కోట్లు మంజూరు చేస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. వచ్చే ఏడాది జనవరిలో నిర్వహించబోయే మేడారం మహా జాతర ఎన్నడూ లేని రీతిలో వైభవోపేతంగా జరగనుందని అధికారులు వెల్లడించారు. ఈ సందర్భంగా మంజూరు చేసిన నిధుల పట్ల గిరిజన సంక్షేమ శాఖ మంత్రి అట్లూరు లక్ష్మణ్ కుమార్, ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, డిప్యూటీ సీఎం మల్లూ భట్టి విక్రమార్కకు మంత్రి సీతక్క కృతజ్ఞతలు తెలిపారు. మంత్రి సీతక్క మాట్లాడుతూ.. "ప్రభుత్వం తీసుకున్న ఈ నిర్ణయం గిరిజనుల గౌరవానికి ప్రతీక. మేడారం మహా జాతర కోసం 150 కోట్ల రూపాయలు మంజూరు చేయడం, గిరిజనులపట్ల సీఎం రేవంత్‌రెడ్డి కట్టుబాటు, మద్దతుకు నిదర్శనం. ఈ సారి జాతర మరింత గొప్పగా, చారిత్రాత్మకంగా జరుగుతుంది" అని పేర్కొన్నారు.

## మద్యం దుకాణాల టెండర్లకు నోటిఫికేషన్..



-మొదటిపేజీ తరువాయి

రుసుమును ఏకంగా లక్ష రూపాయలు పెంచి రూ. 3 లక్షలు చేసింది. ఫిక్స్‌డ్ షాప్ టాక్స ఆధారంగా లాటరీ పద్ధతిలో వైన్ షాపులను కేటయించనున్నారు. దరఖాస్తు దాఖలులో ఎలాంటి పరిమితులు లేవు. ఒక వ్యక్తి ఎన్ని దరఖాస్తులైనా సమర్పించుకోవచ్చు. లైసెన్స్ కాల పరిమితిలో ఎలాంటి మార్పు లేదు. డిసెంబర్ 1, 2025 నుంచి నవంబర్ 30, 2027 వరకు మాత్రమే నిర్ణయించారు. ఇకసారి మద్యం షాపు కేటాయింపుల్లో 30 రిజర్వేషన్లకు కేటాయించారు. గౌడ్స్ సామాజిక వర్గానికి 15 శాతం, షెడ్యూల్ కులాల సామాజిక వర్గాలనికి 10 శాతం, షెడ్యూల్ తెగల సమాజిక వర్గానికి 5 శాతం వైన్స్ షాపులను కేటాయించనున్నారు. టెండర్ల ప్రక్రియల్లో పాల్గొనేందుకు భాగస్వామ్య సంస్థలకు, కంపెనీలకు సైతం అవకాశం కల్పించారు. ఈసారి లైసెన్స్ ఫీజులో ఎలాంటి మార్పులు చేయలేదు. ఎంపికైన లైసెన్స్‌దారులు 6 స్లాబుల ద్వారా లైసెన్స్ ఫీజు చెల్లుకునేందుకు వీలు కల్పించారు. 2011 జనాభా లెక్కల ప్రకారం ఈసారి కూడా మద్యం దుకాణాల లైసెన్స్ జారీకి సిద్ధమవుతోంది రాష్ట్ర ప్రభుత్వం. తెలంగాణలో మద్యం వ్యాపారం లాభాల పంటగా భావిస్తుంటారు. అందుకే.. ఏటికేడు ఈ వ్యాపారం వైపు చొరవ చూపేవారి సంఖ్య పెరుగుతోంది. కాగా, వైన్స్ షాపు దరఖాస్తు ప్రక్రియకు సంబంధించిన తుది తేదీలను ప్రకటించాల్సి ఉంది.

## పావురం అరెస్ట్



**నిజామాబాద్ :** నిజామాబాద్ జిల్లాలోని బోధన్ మండలం భవానిపేట గ్రామంలో ఒక అనుమానాస్పద పావురం కలకలం సృష్టించింది. ఒక మైనర్ బాలుడు ఈ పావురాన్ని కనుగొన్నాడు. పావురం కాలికి ఒక కోడ్ రింగ్, రెక్కలపై కోడ్ లెటర్స్ ఉన్నాయి, ఇవి సాధారణ పావురాలకు భిన్నంగా ఉండటంతో గ్రామస్తులకు అనుమానం కలిగింది. పావురం గూఢచారి కార్యకలాపాలకు సంబంధించినది కావచ్చని అనుమానించిన గ్రామస్తులు వెంటనే స్థానిక పోలీసులకు సమాచారం అందించారు. బోధన్ పోలీసులు పావురాన్ని అదుపులోకి తీసుకుని దర్యాప్తు ప్రారంభించారు. పావురంపై ఉన్న కోడ్ రింగ్, లెటర్స్ గురించి తెలుసుకునే ప్రయత్నం చేస్తున్నారు. పావురం రెక్కలపై కోడ్ లెటర్స్ మరియు కాలికి ఉన్న రింగ్ గూఢచర్యానికి సంబంధించినవి కావచ్చని పోలీసులు ప్రాథమికంగా అనుమానిస్తున్నారు. ఇలాంటి పావురాలను గతంలో కొన్ని దేశాలు గూఢచార సమాచార సేకరణకు ఉపయోగించిన సందర్భాలు ఉన్నాయి. పోలీసులు పావురంపై ఉన్న కోడ్ లెటర్స్ ఏ భాషకు సంబంధించినవో, అవి ఏదైనా సందేశాన్ని కలిగి ఉన్నాయా అనే విషయాలను పరిశీలిస్తున్నారు. ఈ కోడ్ రింగ్ ఒక ట్రాకింగ్ డివైస్ లేదా గుర్తింపు ట్యాగ్ కావచ్చని కూడా భావిస్తున్నారు. పావురం ఎక్కడ నుండి వచ్చింది, దాని ఉద్దేశం ఏమిటి అనే విషయాలను తెలుసుకోవడానికి పోలీసులు విచారణ చేస్తున్నారు. అలాగే, ఈ పావురం స్థానికంగా ఉన్న ఏదైనా పక్షి సంరక్షణ కేంద్రం లేదా పరిశోధన సంస్థకు సంబంధించినదా అని కూడా ఆరా తీస్తున్నారు. పావురంపై ఉన్న కోడ్‌లను డీకోడ్ చేయడానికి లేదా దాని మూలాన్ని గుర్తించడానికి సైబర్ నిపుణులు లేదా గూఢచర్య నిపుణుల సహాయం తీసుకునే అవకాశం ఉంది. గతంలో భారతదేశంలో, ముఖ్యంగా సరిహద్దు ప్రాంతాలలో, ఇలాంటి అనుమానాస్పద పావురాలు కనిపించిన సందర్భాలు ఉన్నాయి. ఉదాహరణకు, 2020లో పంజాబ్‌లో ఒక పావురం పాకిస్తాన్ నుండి గూఢచారిగా అనుమానించి అదుపులోకి తీసుకున్నారు. కానీ తర్వాత అది సాధారణ పావురమని తేలింది. అయితే ఇది పందేపు పావురం కూడా కావొచ్చని భావిస్తున్నారు. తమిళనాడులో పావురాల పందేలు చాలా ఫేమస్. వీటిపై చాలా సినిమాలు కూడా వచ్చాయి. ప్రొఫెషనల్ గా పావురాలను పెంచి పందేల కోసం ట్రైనింగ్ ఇస్తుంటారు. వారు తమ పావురాల గమన్నాన్ని గుర్తించడానికి డివైస్‌లు కూడా వాడుతున్నారు. బహుశా ఆ పావురమే బోధనలో చిక్కి ఉంటుందన్న అనుమానాలు కూడా ఉన్నాయి. పోలీసులు ఈ దిశగా కూడా దర్యాప్తు చేసే అవకాశం ఉంది. బోధన్‌లోని భవానిపేటలో కనుగొన్న ఈ పావురం స్థానికంగా గూఢచారి అనుమానాలను రేకెత్తించినప్పటికీ, దీని నిజమైన ఉద్దేశం గురించి ఇంకా స్పష్టత లేదు. పోలీసుల దర్యాప్తు ఈ సంఘటన వెనుక ఉన్న వాస్తవాలను వెలికితీసే అవకాశం ఉంది.

# చివరి శ్వాస వరకు ప్రజా సేవలోనే ఉంటాం

**ఎమ్మెల్యే డాక్టర్ చిట్టెం పర్ణికరెడ్డి**
**మాజీ డిసిసి అధ్యక్షులు కుంభం శివకుమార్ రెడ్డి**
**అభిమానుల మధ్య ఘనంగా పేట ఎమ్మెల్యే జన్మదిన వేడుకలు..**

**నారాయణపేట,ఆగస్టు 20 (సూర్యరేఖ)** వెనుకబడిన ఈ ప్రాంతం అభివృద్ధి చెందాలని మాతాత స్వర్గీయ చిట్టెం నర్సిరెడ్డి,మాతండ్రి స్వర్గీయ.చిట్టెం వెంకటేశ్వర్ రెడ్డి,ల ఆశయ సాధనలో మా వెంట నడిచిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలుపుతూ..ఈ ప్రాంత అభివృద్ధి ప్రజల సంక్షేమం కోసం చివరి శ్వాసవరకు పనిచేస్తామని నారాయణపేట ఎమ్మెల్యే డాక్టర్ చిట్టెం పర్ణికరెడ్డి, మాజీ డీసీసీ అధ్యక్షులు కుంభం. శివకుమార్ రెడ్డి,లు అన్నారు.బుధవారం నారాయణపేట ఎమ్మెల్యే డాక్టర్.చిట్టెం పర్ణికరెడ్డి జన్మదినాన్ని పురస్కరించు కొని జిల్లా కేంద్రంలోని అభినందన్ గార్డెన్ ఫంక్ష న్ హల్ లో కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు,అభిమానుల,మధ్య జన్మదిన వేడుకలను ఎమ్మెల్యే ఘనంగా జరుపుకున్నారు. జిల్లా ప్రభుత్వ అధికారులు,వివిధ మండలాల నుండి కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పెద్దఎత్తున తరలివచ్చి ఎమ్మెల్యేకు శాలువా పూలమాలతో సన్మానించే శుభాకాంక్షలు తెలిపారు. మరికల్ మండల నాయకులు సూర్య మోహన్ రెడ్డి ఆధ్వర్యంలో ప్రత్యేక గజమాలతో ఎమ్మెల్యేను సన్మానించారు. అదేవిధంగా జిల్లా యువజన కాంగ్రెస్ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం ఏర్పాటు చేశారు.30 మంది యువజన కాంగ్రెస్ నాయకులు రక్తదానం చేశారు.హిందూ,ముస్లిం క్రైస్తవ మత పెద్దలు ప్రత్యేకంగా ప్రార్థనలు నిర్వహించి,ఎమ్మెల్యే డాక్టర్ చిట్టెం పర్ణిక రెడ్డిని ఆశీర్వదించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ..నాకు ప్రత్యక్షంగ పరోక్షంగ ఫోన్ ద్వారా శుభాకాంక్షలు తెలిపిన ప్రతిఒక్కరికి పేరు పేరునా ధన్యవాదాలు తెలిపారు.ఓ ఆశయం కోసం మా మేన మామ కుంభం శివకుమార్ రెడ్డి 20 ఏళ్లుగా చేసిన కష్టానికి మీ రందరూ తోడుగా నిలబడినందుకు నేను ఈ రోజు ఈ స్థాయిలో ఉన్నాను అని అన్నారు.ప్రజలు పదేళ్లు అధికారమి



స్తే అభివృద్ధి చేయకుండా నేడు ప్రతిపక్షంలో ఉన్న కొందరు నాయకులు నాపై దుష్ప్రచారం చేస్తున్నారని ఎవ్వరు ఏం మాట్లాడినా వాటిని పట్టించుకోనన్నారు.నిత్యంప్రజల మధ్యఉంటూ ప్రజాసేవ చేసుకుంటూ పోతానన్నారు.గత10 ఏళ్లలో ఏ ప్రభుత్వం ఇవ్వని సంక్షేమం పథకాలు కాంగ్రెస్ ప్రభుత్వం18 నెలల్లోనే అమలు చేసి అర్హులకు అంద జేస్తున్నామన్నారు.10 ఏళ్లు అధికారమిస్తే చేయలేని పనిని ఈ 18 నెలల కాలంలో ఈ ప్రాంతానికి సాగునీరు ప్రాజెక్టు సాధించుకున్నామన్నారు.త్వరలో ఈ ప్రాంతానికి సాగునీరు అందించే ప్రజల స్వప్నం సహకారంచేస్తామన్నారు.విద్యా వైద్యం ప్రజలకు అందాలనే ముఖ్య ఉద్దేశంతో ఈ ప్రాంత అభివృద్ధి కోసం పనిచేస్తున్నామని,రాబోయే మూడేళ్లలో మరింత అభివృద్ధి చేసి చూపిస్తామన్నారు.మాజీ డిసిసి అధ్యక్షులు కుంభంశివకుమార్ రెడ్డి మాట్లాడుతూ...పుట్టిన పిల్లలు అమ్ముకుంటూ




ఆకలిచావులతో వలసలతో బీడువారిన ఈ ప్రాంతా న్ని అభివృద్ధి చేయాలనే సంకల్పంతో ఆనాడు పనిచేసిన మాజీ ఎమ్మెల్యే చిట్టెం నర్సిరెడ్డి,తన బావ చిట్టెం వెంకటేశ్వర్ రెడ్డి,ల ఆశయ సాధన కోసం 20 ఏళ్లుగా నా వెంట నడిచిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలిపారు.ఈ జిల్లా ముద్దుబిడ్డ ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి సహకారంతో ఈ ప్రాంతాన్ని అభివృద్ధి చేసుకుందామన్నారు.గతంలో ముఖాలుచూసి సంక్షేమ పథకాలు ఇచ్చారని,ఈ రోజు కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వంలో పేదలకు,అర్హులైన బడుగు బలహీన వర్గాలకు పార్టీలకతీతంగా సంక్షేమ పథకాలు అందజేస్తున్నామన్నారు,పేట కొడంగల్ ఎత్తిపోతల నిర్మాణానికి భూములు ఇచ్చిన రైతన్నలకు శిరస్సు వంచి పాదాభివందనాలు చేస్తున్నానన్నారు.వారి న్యాయమైన డిమాండును గౌరవించి వారికి నష్టపరిహారం పెంచే విధంగా ఈ జిల్లా ఇన్చార్జ్ మంత్రి దామోదర రాజనర్సింహతో నేరుగా రైతులతోనే చర్చించడం జరిగిందని తప్పకుండ ప్రభుత్వం నష్టపరిహారాన్ని పెంచుతుందని ఆశభావం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో పేట మార్కెట్ చైర్మన్ శివారెడ్డి పట్టణ అధ్యక్షులు ఎండి సలీం,మాజీ మార్కెట్ చైర్మన్ బండి వేణుగోపాల్ సరాఫ్.నాగరాజ్ సుధాకర్,సీనియర్ నాయకులు కోట్ల రవీందర్ రెడ్డి,గందే చంద్రకాంత్, హరినారాయణ భట్టాడ్ బోయ శరణప్ప,వివిధ మండలాల అధ్యక్షులు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# నానో యూరియాతో రైతులకు అద్భుత లాభాలు వ్యవసాయధికారి రాజ్ నారాయణ





**రామాయంపేట,ఆగస్టు20(సూర్య రేఖ)** నూతన ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంతో తయారు చేయబడిన నానో యూరియా కేవలం 500 మిల్లీలీటర్లు ఒక బస్తా సాంప్రదాయ యూరియాతో సమానం రైతులు క్రమక్రమంగా ఈ నానో యూరియా వైపు మొగ్గు చూపుతున్నారు.ఈ సందర్భంగా రామాయంపేట పట్టణ శివారులో నానో యూరియా పిచికారి చేసిన నర్సింలు అనే రైతు యొక్క వరి పంట క్షేత్రాన్ని వ్యవసాయధికారులు సందర్శించారు.ఈ సందర్భంగా ఇన్చార్జి సహాయ వ్యవసాయ సంచాలకులు రాజ్ నారాయణ మాట్లాడుతూ. రామాయంపేట మండలవ్యాప్తంగా ఇప్పటివరకు 13వేల ఎకరాల్లో వరి పంట సాగైందని ప్రస్తుతం వరి పంట పిలకలు వేసే దశలో ఉందని ఈ దశలో నానో యూరియాను పిచికారి చేసుకున్నట్లయితే రైతులకు మంచి లాభాలు ఉండే అవకాశం ఉందని తెలిపారు.ముఖ్యంగా సాంప్రదాయ గుళికల రూపంలో ఉండే యూరియా వాడినప్పుడు కేవలం 30 శాతం మాత్రమే మొక్క స్వీకరించే అవకాశం ఉందని,మిగతా 70% వృధాగా పోయే అవకాశం ఉందని పేర్కొన్నారు.దీని ద్వారా రైతుకు పెట్టుబడి ఖర్చులు పెరగడంతో పాటుగా అధిక మోతాదులో యూరియా వాడాల్సిన అవసరం ఏర్పడుతుందని తెలిపారు.అధిక యూరియా వాడడం వల్ల పంటలలో చీడపీడల సమస్య ఎక్కువగా ఏర్పడి పంట దిగుబడి పై తీవ్ర దుష్ప్రభావం ఉండడంతో పాటుగా రైతుకు పెట్టుబడి ఖర్చులు పెరుగుతున్న నేపథ్యంలో రైతులకు వ్యవసాయ శాఖ ద్వారా విస్తృతంగా నానో యూరియా వాడకంపై అవగాహన కల్పించడం జరుగుతుందని పేర్కొన్నారు. కొందరు ఔత్సాహిక రైతులు ఈ నానో యూరియాను వాడి మంచి ఫలితాలు ఉన్నాయని వారి అభిప్రాయం తెలియజేయడం జరిగిందని తెలిపారు.ఈ నానో యూరియా ప్రత్యేకమైన సాంకేతిక పరిజ్ఞానంతో రూపొందించినటువంటి ద్రవరూప ఎరువైనటువంటి నానో యూరియా చిన్నచిన్న కణాలుగా విభజించబడి నేరుగా మొక్కల పత్ర రంధ్రాలకు వెళ్లడం ద్వారా సుమారుగా వేసిన ఎరువులు 80% మొక్కకు అందే అవకాశముందని పేర్కొన్నారు.ఈ పద్ధతిలో రైతుకు తక్కువ ఖర్చుతో పాటుగా ఎరువుల వినియోగ సామర్థ్యం అధికంగా ఉండటం వల్ల పంటలు దిగుబడిపై మంచి ప్రభావం ఉండే అవకాశం ఉంది.కావున రైతులు సాంప్రదాయ యూరియాకు బదులుగా ఈ నానో యూరియాను వాడాల్సిందిగా రైతులకు సూచించడం జరుగుతుంది.ఈ బుధవారం రైతు క్షేత్రాన్ని సందర్శించడం జరిగిందని,నానో యూరియా వాడిన రైతు కూడా ఈ నానో యూరియా వల్ల పంట బాగా ఉందని తన సానుకూల అభిప్రాయం వెల్లి బుచ్చడం జరిగిందని,మండల వ్యాప్తంగా 3000 బాటిల్ల నానో యూరియా అందుబాటులో కలదు. కావాల్సిన రైతులు ఈ నానో యూరియా వాడాల్సిందిగా కోరడం జరుగుతుందని తెలియపరచారు.ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తీర్ణ అధికారులు ప్రవీణ్ తో పాటుగా రైతులు రాములు,నర్సింలు,కిషన్ తదితరులు పాల్గొన్నారు.

## టీబిజికేస్ నూతన అధ్యక్షునికి సన్మానించిన బెల్లంపల్లి,ఎమ్మెల్యే దుర్గం చిన్నయ్య




**బెల్లంపల్లి,ఆగస్టు20(సూర్య రేఖ)** బెల్లంపల్లి నియోజకవర్గం హైదరాబాద్ లోని తెలంగాణ భవన్ లో జరిగిన తెలంగాణ బొగ్గుగని కార్మిక సంఘం టిజిబికేఎస్ కేంద్ర కార్యవర్గ సమావేశానికి బీఆర్ఎస్ పార్టీ ప్రజాప్రతి నిధులు,మాజీ ప్రజాప్రతినిధులు,టిబిజీకేఎస్ అధ్యక్షుడు సభ్యులతో కలసి హాజరై టిబిజికేఎస్ నూతన అధ్యక్షుడిగా ఎన్నికైన కొప్పుల ఈశ్వర్ ను బెల్లంపల్లి మాజీ ఎమ్మెల్యే దుర్గం చిన్నయ్య సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## గణేష్ మండపాలు సూచనలు ప్రకారం నడవాలి

**-ఎస్సై బాలరాజ్..**
**అవసరం ఉన్న మండపాల వద్ద సీసీ కెమెరాలు ఏర్పాటు...**
**హై సౌండ్ సిస్టం డీజేలకు అనుమతి లేదు...**



**రామాయంపేట,ఆగస్టు20(సూర్య రేఖ)** రామాయంపేట మండల, మున్సిపాలిటీ పరిధిలో గణేష్ మండపాలు ఏర్పాటు చేసుకునే నిర్వాహకులు ప్రభుత్వం,పోలీసువారు చేసిన సూచనల ప్రకారం నడచుకోవాలని రామాయంపేట ఎస్సై బాలరాజ్ తెలిపారు.ప్లాస్టర్ ఆఫ్ పారిస్,రసాయనిక విగ్రహాలను ప్రతిష్ట చేయరాదని పేర్కొన్నారు.మట్టి గణపతులను ప్రతిష్టించాలని,మంటపాలకు అక్రమంగా కరెంట్ కనెక్షన్లు తీసుకోరాదని విద్యుత్ అధికారుల అనుమతితో తీసుకోవాలని తెలిపారు. హై సౌండ్ సిస్టం డీజేలు కానీ వాడరాదని వాటిని నిషేధించడం జరిగిందని తెలిపారు.గణేష్ మండపాల వద్ద రాత్రి పగలు ఇద్దరిద్దరూ వ్యక్తులు కాపాల ఉండాలని మంటపాల నిర్వాహకులను పేర్కొన్నారు. అవసరం ఉన్న గణేష్ మంటపాల వద్ద సీసీ కెమెరాలు అమర్చాలని తెలిపారు.సాంప్రదాయ బద్ధంగా పూజా కార్యక్రమాలు చేపట్టాలని పేర్కొన్నారు.జాతి,మత కులాలపై విద్వేషకరమైన ప్రసంగాలు చేయవద్దని పేర్కొన్నారు.ప్రతి మండప నిర్మాణానికి ఆన్లైన్లో పోలీస్ స్టేషన్ నుంచి అనుమతులు పొందాలని తెలిపారు.పోలీసులు నిర్ణయించిన చెరువుల ప్రాంతాల్లో మాత్రమే నిమజ్జన కార్యక్రమం చేపట్టాలని పేర్కొన్నారు. నదులను చెరువులను కాలుష్యం చేయరాదని తెలిపారు.మంటపాల వద్ద చెత్త చెదారం లేకుండా ప్రతి రోజు శుభ్రంగా ఉంచుకోవాలని పేర్కొన్నారు.ఊరేగింపులకు ట్రాఫిక్ అంతరాయం ఇబ్బందులు లేకుండా వాలింటీర్లను నియమించుకోవాలని తెలిపారు.తక్షణ సాయం కోసం డయల్ 100 ఫోన్ చేయాలని లేదా 8712657934,8712657892 నెంబర్లకు ఫోన్ చేయాలని సూచించారు.

## ఘనంగా రాజీవ్ గాంధీ జయంతి వేడుకలు

**పెద్దపల్లి :** పట్టణంలో కాంగ్రెస్ పార్టీ కార్యాలయ ఆవరణలో స్థానిక ఎమ్మెల్యే విజయ రమణారావు ఆదేశాల మేరకు పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు భూషణ వేణి సురేష్ గౌడ్ ఆధ్వర్యంలో మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ 81 వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం సురేష్ గౌడ్, సయ్యద్ మసరత్, బొంకూరి అవినాష్ మాట్లాడుతూ రాజీవ్ గాంధీ అతి చిన్న వయసులో ప్రధానమంత్రిగా పనిచేసిన ఘనత ఆయనకే దక్కిందన్నారు. అలాగే 18 ఏళ్లకే ఓటు హక్కును కల్పించారని, యువత రాజకీయంగా ఎదగాలని పంచాయతీ సంస్కరణ చేసి ఎంతో మేలు చేశారన్నారు. భారతదేశం హక్కుగా మీద నిలిచిందని అలాగే ఇందిరా గాంధీ ఆశయాలను ముందుకు తీసుకుపోతూ పేద బడుగు బలహీన వర్గాలకు అండగా నిలిచారని దేశం కోసం ప్రాణాలు అర్పించిన గాంధీ కుటుంబమన్నారు. రానున్న రోజుల్లో రాజీవ్ గాంధీ ఆశయాలను ముందుకు తీసుకపోతూ కాంగ్రెస్ పార్టీ స్థానిక సంస్థల ఎన్నికల్లో పార్టీ బలోపేతానికి ప్రతి ఒక్కరు కృషి చేయాలని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక మాజీ కౌన్సిలర్లు నూగిల్ల మల్లయ్య, భూత గడ్డ సంపత్, తూముల సుభాష్, పట్టణ ప్రధాన కార్యదర్శి దొడ్డుపల్లి జగదీష్, బీసీ సెల్ రాష్ట్ర కార్యదర్శి బొడ్డుపల్లి శ్రీనివాస్, మాజీ సర్పంచ్ శ్రీనివాస్, పట్టణ ఉపాధ్యక్షులు నాంసాని శ్రీనివాస్ కాంగ్రెస్ పార్టీ నాయకులు పాగాల శ్రీకాంత్, నెత్తెట్ల కుమార్ యాదవ్, తాడూరి శ్రీమాన్, ఫణింద్ర భూపతి, తిర్రి శ్రీనివాస్ గౌడ్, నదీమ్, మానుపాటి రవి, కాజా, సాయి తదితరులు పాల్గొన్నారు

# ప్రతీ ఒక్కరూ దేశ భక్తిని కలిగి ఉండాలి

## దేశభద్రతలో అందరూ భాగస్వాములు కావాలి..
## హర్ ఘర్ తిరంగా సైకిల్ ర్యాలీ..
## ప్రతీ ఇంటిపై జాతీయ జెండా రెపరె పలాడాలి..
## ఎన్.సి.సి.కేర్ టేకింగ్ ఆఫీసర్ లక్ష్మణ్





**నారాయణపేట,ఆగస్టు20 (సూర్యరేఖ)** ఎన్.సి.సి యూనిట్,మక్తల్ బాలుర పాఠశాల అద్వర్యంలో “హర్ ఘర్ తిరంగా” అంటూ సైకిల్ ర్యాలీనిర్వ హించడం జరిగి ది. ఎన్ సిసి సభ్యులు జాతీయ సమైక్యతకు సంబంధించిన నినాదాలు చేస్తూ,పుర వీధుల్లో సైకిల్ యాత్ర నిర్వహించారు.ఈ సందర్భంగా ఎన్ సిసి కేర్ టేకింగ్ ఆఫీసర్ లక్ష్మణ్ మాట్లాడుతూ. చిన్నతనం నుండే జాతీయ భావాల ను పెంపొందించు కోవాలని ఎంతో మంది త్యాగఫలమే మన దేశ స్వతంత్రం వచ్చింద ని కావున నాదేశం పట్ల ప్రతీ పౌరుడు భాద్యతను కలిగి ఉండాలన్నారు. మహనీయుల త్యాగాలను మరవొద్దు.కుల మత, ప్రాంత భేదాలు లేకుండా దేశ పౌరు లందరూ సోదర భావాన్ని కలిగి ఉండాలన్నారు.ప్రపంచంలో చాలా దేశాలలో లేనటువంటి ఉత్తమ,విశిష్టల క్షణాలను మన దేశం కలిగియున్నది. అలాంటి గొప్ప దేశ సమగ్రతను కాపాడే కర్తవ్యం మనందరిపై ఉన్నదని లక్ష్మణ్ అన్నారు.ఈ కార్యక్రమంలో ఎన్ సిసి సభ్యులు పాల్గొన్నారు.


# పంట పొలాలను పరిశీలించిన ఎమ్మెల్యే మదన్మోహన్



**కామారెడ్డి,ఆగస్టు20(సూర్యరేఖ)** ఎల్లారెడ్డి నియోజకవర్గంలో ఇటీవల కురిసిన భారీ వర్షాలు మంజీరనదిలో వచ్చిన భారీ ప్రవాహం కారణంగా నాగిరెడ్డి పేట్ మండలంలోని చిన్నూర్, బంజార తండా,వెంకంపల్లి గ్రామాలలో రైతుల పంట పొలాలు పూర్తిగా నీటమునిగాయి. ఘటనపై స్థానిక ఎమ్మెల్యే మదన్మోహన్ తక్షణమే స్పందించారు.పరిస్థితిని స్వయంగా గమనించేందుకు ఎమ్మెల్యే, ఆర్డీవో ఇతర సంబంధిత అధికారులతో కలిసి గ్రామాన్ని సందర్శించారు.నీటమునిగిన పంట పొలాలను ప్రత్యక్షంగా పరిశీలించి,రైతులను కలిసి వారి నష్టాల గురించి వివరంగా అడిగి తెలుసుకున్నారు.ప్రతి రైతుకు ఎదురైన నష్టాన్ని గుర్తించి,వారి సమస్యలకు పరిష్కార మార్గాలు తీసుకొచ్చేందుకు జిల్లా యంత్రాంగాన్ని చురుగ్గా కదిలించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...”రైతులకు ఈ సమయంలో పూర్తి సహాయం అందించడమే నా ప్రధాన బాధ్యత, ఎలాంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదన్నారు. సమస్యను పూర్తిగా సమీక్షిస్తున్నానని తెలిపారు.తగిన చర్యలు తీసుకునేలా అన్ని అధికార శాఖలతో సమన్వయం చేస్తానని తెలిపారు. మంజీరనదిలో వరద ప్రవాహం అధికమవుతున్న నేపథ్యంలో నిజాంసాగర్ ప్రాజెక్ట్ నుండి 1.5 లక్షల క్యూసెక్కుల నీటి విడుదల అవసరమని,భావించిన ఎమ్మెల్యే,రాష్ట్ర చీఫ్ ఇంజనీర్,కామారెడ్డి జిల్లా సిఈ నిజాంసాగర్ ప్రాజెక్ట్ డిఈ,లతో మాట్లాడి పరిస్థితిని వివరించారు.తక్షణ చర్యగా వారు స్పందించి అవసరమైన చర్యలు చేపట్టేందుకు హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా సహకారం అందించిన జుక్కల్ ఎమ్మెల్యే లక్ష్మీకాంతారావుకి ధన్యవాదాలు తెలిపారు.అంతేకాకుండా,ఈ విషయాన్ని రాష్ట్ర మంత్రివర్గానికి అధికారికంగా నివేదించేందుకు ప్రత్యేక నివేదికను పంపించారు.రైతుల ప్రయోజనాలను కాపాడే విధంగా ప్రభుత్వ స్పందన వచ్చేలా చొరవ చూపుతున్నారు.ఎల్లారెడ్డి నియోజకవర్గంలోని రైతులకు ఎల్లప్పుడూ అండగా ఉంటానని స్పష్టంగా పేర్కొన్న ఎమ్మెల్యే మదన్మోహన్,“రైతు సుఖంగా ఉంటే రాష్ట్రం సుఖంగా ఉంటుంది.. వారి సమస్యలు నా సమస్యలే.వారి కోసం ఎప్పటికప్పుడు నేనున్నాను” అని ప్రజలకు భరోసాఇచ్చారు.ఈ కార్యక్రమంలో ప్రభుత్వ అధికారులు,ఆర్డిఓ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు,మండల సీనియర్ నాయకులు గ్రామస్థులు,ప్రజలు,రైతులు పాల్గొన్నారు.

# ఘనంగా మల్లాపూర్ లో రాజీవ్ గాంధీ జయంతి ఉత్సవాలు

## ఘన నివాళులు అర్పించిన
## ఉప్పల్ కాంగ్రెస్ ఇంచార్జి
## మందముల పరమేశ్వర్ రెడ్డి





**ఉప్పల్,ఆగస్టు20 (సూర్యరేఖ)** మల్లాపూర్ డివిజన్ లోని స్వామి వివేకానందనగర్ కాలనీ కమాన్ దగ్గర రాజీవ్ గాంధీ విగ్రహం ఆవరణలో వద్ద బుధవారం మాజీ స్వర్గీయ ప్రధాని రాజీవ్ గాంధీ 81వ జయంతి వేడుకలను గ్రేటర్ కాంగ్రెస్ సీనియర్ నాయకులు నెమలి అనిల్ కుమార్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.ఆ పార్టీ ఇంచార్జి మందముల పరమేశ్వర్ రెడ్డి ముఖ్యఅతిధిగా విచ్చేసి పూల మాలలు వేసి మహనీయునికి ఘన నివాళులు అర్పించారు, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...రాజీవ్గాంధీ కంప్యూటర్,టెలికమ్యూనికేషన్లను దేశానికి పరిచయం చేశారని,రక్షణ రంగంలో అత్యాధునిక ఆయుదాలను సమకూర్చి దేశపూరోభివృద్ధికి దోహదపడ్డారన్నారు.1986లోనే న్యూనేషనల్ ఫర్ ఎడ్యుకేషన్ ప్రవేశపెట్టిన ఘనత రాజీవ్ గాంధీకే దక్కుతుందన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ సింగిరెడ్డి ధనపాల్ రెడ్డి,సీనియర్ కాంగ్రెస్ నాయకులు అంజి రెడ్డి,సితారామ్ రెడ్డి,వివిధ డివిజన్ అధ్యక్షులు,సీనియర్ కాంగ్రెస్ నాయకులు,మహిళా నాయకురాళ్లు,యూత్ కాంగ్రెస్ నాయకులు,ఎస్సి ఎస్టి ఓబీసీ నాయకులు ఎన్ఎస్ యుఐ నాయకులు,సేవాదళ్ మైనారిటీ నాయకులు, కాంగ్రెస్ కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## జాతీయ రక్తవీర్ పురస్కారాన్ని అందుకున్న కాంగ్రెస్ నాయకుడు గంప ప్రసాద్..

**రక్త వీర్ అవార్డ్ అందుకున్న గంప ప్రసాద్,ను అభినందించిన ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ అలీ షబ్బీర్, డిసీసీ అధ్యక్షులు కైలాస్ శ్రీనివాసరావు అవార్డును అందజేసిన కాశ్మీర్,లడఖ్ లెఫ్టినెంట్ గవర్నర్ కవీందర్ గుప్త..**



**కామారెడ్డి,ఆగస్టు20 (సూర్యరేఖ)** అంతర్జాతీయ వైశ్య ఫెడరేషన్ ఐవిఎఫ్ జాతీయ కమిటీ ఆధ్వర్యంలో న్యూఢిల్లీలోని అశోక హెూటల్ లో నిర్వహిం చిన జాతీయ రక్తవీర్ పురస్కారాల కార్యక్రమంలో భాగంగా కామారెడ్డి రక్తదాతల సమూహ ఉపాధ్యక్షులు,ఆర్యవైశ్య మహాసభ జిల్లా ఉపాధ్యక్షులు గంప ప్రసాద్ వ్యక్తిగతంగా 26సార్లు రక్తదానం తలసేమియా చిన్నారుల కోసం రక్తదాన శిబిరాలను విజయవంతంగా నిర్వహించినందుకు జాతీయ రక్తవీర్ పురస్కారాన్ని లడఖ్ లెఫ్టినెంట్ గవర్నర్ కవీందర్ గుప్త,ఐవిఎఫ్ జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్ ఉప్పల శ్రీనివాస్ గుప్త,లు అందజేయడం జరిగింది.

## మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ 81వ జయంతి వేడుకలు

**ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ ఆలీ**



**కామారెడ్డి,ఆగస్టు20(సూర్యరేఖ)** సాంకేతిక విప్లవ సారథి దివంగత ప్రధాని రాజీవ్గాంధీ అని ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ అలీ షబ్బీర్ అన్నారు.ఘనంగా మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ 81వ జయంతి వేడుకలు పురస్కరించుకొని ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ అలీ షబ్బీర్ ఆధ్వర్యంలో ప్రజా సమస్యలు పరిష్కరించడానికి ప్రజావాణి కార్యక్రమం నిర్వహించడం జరిగింది.ఈసందర్భంగా ఆయన చిత్రపటానికి కాంగ్రెస్ నాయకులు నివాళిఅర్పించారు. అనంతరం షబ్బీర్ అలీ మాట్లాడుతూ. రాజీవ్గాంధీ ప్రధానిగా ఉన్న సమయంలో అనేక విప్లవాత్మక సంస్కరణలతో దేశాన్ని ప్రగతి పథంలో ముందుకు నడిపించారని కొనియాడారురాజీవ్ గాంధీ త్యాగంలో,ధైర్యం, పాలనల,పారదర్శకతలో ప్రజాక్షేమం ఆయన యాదిలో ప్రజాస్వామ్య విలువల రక్షణ యువతకు స్ఫూర్తిలో ఆయన అడుగుజాడలలో ఈ ప్రజాపాలన నడుస్తుందన్నారు. ఆయన దృష్టికి వచ్చిన పలు సమస్యలను వినతులను స్వీకరించి అధికారులతో మాట్లాడి పరిష్కరించే ప్రయత్నం చేశారు.

## ఉప్పల్ వాటర్ వర్క్స్ జిఎం సంతోష్ కుమార్,తో కార్పొరేటర్ బన్నాల గీతప్రవీణ్ సమీక్ష సమావేశం..

**చిలుకనగర్ డివిజన్ లో సమస్యాత్మక ప్రాంతాల్లో స్టాట్ (స్టిల్ట్)గ్రాబర్ మెషిన్,ను ఏర్పాటు చేయాలి .. కార్పొరేటర్ బన్నాల**



**ఉప్పల్,ఆగస్టు20 (సూర్యరేఖ)** ఉప్పల్ వాటర్ వర్క్స్ జిఎం సంతోష్ కుమార్ కార్యాలయంలో చిల్కానగర్ డివిజన్ సీవరేజ్,వాటర్ పైప్ లైన్ల పనులపై చిల్కానగర్ డివిజన్ కార్పొరేటర్ జిహెచ్ఎంసి స్టాండింగ్ కమిటీ మాజీ సభ్యురాలు బన్నాల గీతాప్రవీణ్ ముదిరాజ్సమీక్షించారు.చిల్కానగర్ డివిజన్లోని పలు కాలనీలు,బస్తీల్లో మంజురైన సివరేజ్,వాటర్ పైప్ లైన్ల కాంట్రాక్టర్లతో వెంటనే పనులు ప్రారంభించే విధంగా చర్యలు చేపట్టాలని అదేవిధంగా హనుమాన్ టెంపుల్ బ్యాక్ సైడ్,చిలుకానగర్ చౌరస్తా కేపాల్ కట్ల దావకానగల్లి,మల్లికార్జున్ నగర్,శివాలయం బ్యాక్ సైడ్ ఇమామ్ గల్లిలో బీరప్పగడ్డ రామాలయం ఎదురుగా,శ్రీనగర్ కాలనీ,బాలాజీ ఎంక్లేవ్ రాఘవేంద్ర నగర్ కాలనీలలో నూతన ప్రతిపాదనలు వెంటనే మంజూరుకై పంపియాల్సిందిగా జిఎం సంతోష్ కుమార్ ని కోరడం జరిగింది. వర్షాకాలాన్ని దృష్టిలో పెట్టుకొని కొన్ని సమస్యాత్మకమైన ప్రాంతాల్లో స్టీల్త్ గ్రామర్ మిషన్ ద్వారా మాన్ హెూల్స్ ని క్లియర్ చేయాలని,డివిజన్లో సూపర్ సక్కర్ మిషన్ ని కూడా అవసరమున్న ప్రాంతాలలో ఉపయోగించి ప్రజలకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా అన్ని చర్యలు చేపట్టాలని జిఎంని కోరారు.

# ఉప్పల్ డివిజన్ సమగ్ర అభివృద్ధికి కృషి






**విజయపురి,న్యూవిజయపురికాలనీలో రూ.కోటిన్నరతో జరుగుతున్న సీసీ రోడ్లు నిర్మాణ పనులు.. పనులను పరిశీలించిన కార్పొరేటర్ మందుముల రజితపరమేశ్వర్ రెడ్డి**

**ఉప్పల్,ఆగస్టు20 (సూర్యరేఖ)** ఉప్పల్ డివిజన్ సమగ్ర అభివృద్ధికి కృషి చేస్తున్నట్టుగా కార్పొరేటర్ మందుముల రజితపరమేశ్వర్ రెడ్డి పేర్కొన్నారు. ఉప్పల్ డివిజన్ విజయపురికాలనీ న్యూవిజయ పురి కాలనీలో రూ.కోటి 50 లక్షల నిధులతో చేపట్టిన సీసీరోడ్డు నిర్మాణ పనులను బుధవారం కార్పొరేటర్ రజితాపరమేశ్వర్ రెడ్డి పరిశీలించారు.డివిజన్ లోని అన్ని కాలనీలలో సీసీ రోడ్లు,డ్రైనేజీలను ని ర్మాణాలను చేస్తున్నట్టుగా ఈ సందర్భంగా రజిత పరమేశ్వర్ రెడ్డి చెప్పారు. ఉప్పల్ డివిజన్ ను సమస్యలు లేని డివిజన్ గా ఆదర్శ డివిజన్ గా తీర్చి దిద్దుతున్నట్టుగా తెలిపారు.ఈ కార్యక్రమం లో డి.ఈ. వెన్నలగౌడ్ రాములు శ్రీపతి నరేందర్ రెడ్డి, మాధవరెడ్డి నరసింహారెడ్డి మహేందర్ రెడ్డి శ్రీనివాస్ రెడ్డి,సుంకు శేఖర్ రెడ్డి మస్తాన్ రెడ్డి, మధు, జంగారెడ్డి లక్ష్మణ్ రాజేందర్ తుమ్మల దేవిరెడ్డి భీమ్ సేన్,మోహన్ నాయక్,సల్ల ప్రభాక ర్ రెడ్డి,ఈగ అంజయ్య సుదర్శన్,బొడిగ మల్లేష్ ఉమారాణి, రాణి,శివయ్య,గర్దాస్ వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

# మొదలైన ఉప్పల్ -నారపల్లి కారిడార్,రహదారి పనులు..!





**ఉప్పల్ లో వరంగల్ జాతీయ రహదారిపై సాగుతున్న పనులు.. సీఎం రేవంత్‌రెడ్డి,మంత్రి వెంకటరెడ్డి ఆదేశాలు.. ఫలించిన పరమేశ్వర్‌రెడ్డి ప్రయత్నం**

**ఉప్పల్,ఆగస్టు20 (సూర్యరేఖ)** ఉప్పల్‌లో ఎట్టకేలకు వరంగల్ జాతీయ రహదారిపై పనులు ప్రారంభమయ్యాయి.ఏకకాలంలో ఎలివేటెడ్ కారిడార్,రహదారి పనులు ప్రారంభమయ్యాయి. దీనికి ప్రధాన కారణం సీఎం రేవంత్‌రెడ్డి,మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి,ల దృష్టికి ఉప్పల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్‌ఛార్జీ మందుముల పరమేశ్వర్‌రెడ్డి కారిడార్,రహదారి విషయాన్ని తీసుకువెళ్లడంతో వారిద్దరూ సానుకూలంగా స్పందించారు.వారు వెంటనే కారిడార్ రహదారి పనులను చేపట్టాలని జీహెచ్ఎంసీ,ఆర్ అండ్ బీ శాఖల అధికారులకు ఆదేశించడంతో పనులకు మోక్షం కలిగింది. ఉప్పల్-నారపల్లి వరకు ఎలివేటెడ్ కారిడార్ పనులను చేపట్టి ఏడేళ్లు దాటింది.సగం కూడా పనులు కాలేదు.మరోవైపు కింద రహదారి ఇటీవల కురుస్తున్న వర్షాలతో గుంతలు పడి అధ్వానంగా మారింది.ఈ విషయాన్ని పరమేశ్వర్‌రెడ్డి సీఎం రేవంత్‌రెడ్డి మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి,ల దృష్టికి తీసుకెళ్లారు.ఈ రెండు రకాల పనులను సమన్వయంతో సకాలంలో పూర్తి అయ్యేలా చూడాలని ఆర్‌అండ్ బీ,జీహెచ్ఎంసీ అధికారులకు ఆదేశించడంతో పనులు చకచక సాగుతున్నాయి.

# పటేల్ కుంట చెరువులో గుర్రపు డెక్క తొలగింపు...


**త్వరలోనే హెచ్ఎంటి నగర్ పెద్ద చెరువు,పటేల్ కుంట చెరువులను సుందరీకరిస్తాం.. కార్పొరేటర్ శాంతి సాయిజన్ శేఖర్**



**ఉప్పల్,ఆగస్టు20 (సూర్యరేఖ)** నాచారం డివిజన్ పరిధిలోని పటేల్ కుంటలోని గుర్రపుడెక్క ఎఫ్ టిసి యంత్రం ద్వారా గుర్రపు డెక్క తొలగించే పనులను కార్పొరేటర్ శాంతిసాయి జన్ శేఖర్ కొబ్బరికాయ కొట్టి పనులను బుధవారం ప్రారంభించారు.ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ. తొందర్లోనే పటేల్ కుంట చెరువులో ఉన్న గుర్రపు డెక్కన్ పూర్తిగా తొలగిస్తామని కార్పొరేటర్ తెలియజేశారు.అనంతరం హెచ్ఎంటి చెరువులోకి గుర్రపుడెక్క రాకుండా చర్యలు తీసుకొని దోమలు పెరగకుండా చూస్తామని కార్పొరేటర్ అన్నారు.పటేల్ కుంట చెరువు,హెచ్ఎంటి నగర్ పెద్ద చెరువు రెండు చెరువులను హైడ్రా ద్వారా త్వరలోనే సుందరీక రించనున్నట్లు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో సీనియర్ ఎంటోమలజిస్ట్ మాధవరెడ్డి ఏ.ఈ.రమేష్,సూపర్వైజర్ నరసింహ బీఆర్ఎస్ నాయకులు సాయిజెన్ శేఖర్,కట్ట బుచ్చన్నగౌడ్ రామచందర్,యూసుఫ్,బొడ్డు శివ రాజుగౌడ్ బిక్షపతి గణేష్ తదితరులు పాల్గొన్నారు.

# వర్షాకాలం సీజనల్ వ్యాధులు ప్రబలే ప్రమాదం పొంచిఉంది..అధికారులు చర్యలు తీసుకోండి

**ఠాకూర్ జీవన్ సింగ్..**



**నాంపల్లి,హైద్రాబాద్,ఆగస్టు20 (సూర్యరేఖ)** తెలంగాణ రాష్ట్రంలో మున్సిపల్ శాఖల ఆరోగ్య శాఖల సమన్వయ లోపంతో ఎక్కడ చూసినా మురుగు నీరు,చెత్తకుప్పలతో హైదరాబాద్ నగరంతో పాటు,రాష్ట్రంలోని ఇతర పట్టణా లు కంపుకొడుతున్నాయని వర్షాకా లం సీజనల్ వ్యాధులు ప్రమాదం పొంచిఉందని తెలంగాణ ఉద్యమ నాయకులు భారత రాష్ట్ర సమితిపార్టీ కార్వాన్ నియోజక వర్గం కాంటెస్టెడ్ ఎమ్మెల్యే కార్వాన్ నియోజకవర్గం ఇంచార్జ్ ఠాకూర్ జీవన్ సింగ్ ఆందోళన వ్యక్తం చేసారు.ఈ సందర్భంగా వారి నివాసకార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఠాకూర్ జీవన్ సింగ్ మాట్లాడుతూ..బీఆర్ఎస్ హయాంలో వర్షాకాలానికి 2 నెలల ముందు నుంచే సీజనల్ వ్యాధులు,ఇతర ఆరోగ్య సమస్యలపై మున్సిపల్ శాఖ, జీహెచ్ఎంసీ వైద్య ఆరోగ్యశాఖలు సమీక్షా సమన్వయ సమావేశాలు నిర్వహించి ముందస్తు చర్యలు చేపట్టేవని కానీ ఇప్పుడా పరిస్థితులు కనిపించడం లేదని ఆగ్రహం వ్యక్తం చేసారు. ఇప్పటికే సీజనల్ వ్యాధులు ప్రబలి ప్రజలు నానా ఇబ్బందులు పడుతున్నారని ప్రభుత్వ ప్రైవేటు దవాఖానాలు రోగులతో కిటకిట లాడుతున్నాయని ఎప్పటికైనా కాంగ్రెస్ ప్రభుత్వం మేలుకోని ప్రజా ఆరోగ్య సమస్యలపై ధ్రుష్టి సారించాలని డిమాండ్ చేసారు.

## ప్రమాదకరంగా గుంతలు గుంతలుగా మారిన వంతెన



**నిజాంపేట,ఆగస్టు20(సూర్యరేఖ)** మండల కేంద్రం నుండి నస్కల్ గ్రామానికి వెళ్లే దారిలో మత్తెడ వద్ద ఉన్నటువంటి వంతెన గత కొన్ని సంవత్సరాల క్రితం నిర్మించబడింది.కొన్నిరోజుల వంతెనకు మరమ్మతులు చేపట్టకపోవడంతో వంతెన వద్ద గుంతలు ఏర్పడి కూలిపోయే పరిస్థితి నెలకొందని ప్రయాణికులు ఆరోపిస్తున్నారు.ఇకనైనా అధికారులు స్పందించి వంతెన నిర్మాణం చేపట్టేలా చర్యలు తీసుకోవాలని ఇరు గ్రామాల ప్రజలు కోరుతున్నారు.

## మత్తెడ దూకుతున్న మల్కా చెరువు..



**నిజాంపేట,ఆగస్టు20(సూర్యరేఖ)** గత రెండు రోజుల నుండి నిజాంపేట మండల వ్యాప్తంగా కురిసిన భారీ వర్షాలకు నిజాంపేట మల్కాచెరువు మత్తెడ దూకడంతో రైతుల హర్షం వ్యక్తం చేస్తున్నారు. చల్మెడ నందిగామ గ్రామాల చెరువులు మత్తెడ దూకడంతో దిగువన ఉన్న నీరు మల్కా చెరువులోకి చేరడంతో నిండుకుండలా మారి మత్తెడ దూకడం జరుగుతుంది.ఈ మత్తెడను చూసేందుకు చుట్టుముట్టూ గ్రామాల ప్రజలు వచ్చి సెల్ ఫోన్లలో సెల్ఫీలు దిగుతూ ఆనందాన్ని వ్యక్తపరుస్తున్నారు. ప్రతి సంవత్సరం మాదిరిగానే ఈ సంవత్సరం కూడా చెరువులు ఉండడంతో యాసంగి పంటలకు ఎంతో మేలు జరుగుతుందని రైతన్నలు వారి ఆశ భావాన్ని వ్యక్తపరుస్తున్నారు.ఈ కార్యక్రమంలో గ్రామస్తులు అబ్దుల్ అజీజ్ దాత్రిక మారుతి రంజిత్ గౌడ్ శ్రీకాంత్ గౌడ్,వినయ్ గౌడ్, కరుణాకర్ శేఖర్,చంద్రకాంత్ గౌడ్,లు ఉన్నారు.

## హెడ్ వరల్డ్ హ్యూమన్ రైట్స్ కౌన్సిల్‌కు తెలంగాణ ఎగ్జిక్యూటివ్ మెంబర్ గా కె.శ్రీనివాస్ నియామకం



**ఉప్పల్,ఆగస్టు20 (సూర్యరేఖ)** తెలంగాణ,ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల్లో కార్యకలాపాలు కొనసాగిస్తున్న హెడ్ వరల్డ్ హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ తెలంగాణ ఎగ్జిక్యూటివ్ మెంబర్ గా ఉప్పల్ నియోజకవర్గం మల్లాపూర్ కు చెందిన కె.శ్రీనివాస్,ను నియమిస్తూ సంస్థ చైర్మన్ మాధవ్ ఉత్తర్వులు జారీ చేశారు.సంస్థలో ఎగ్జిక్యూటివ్ మెంబెర్ గా నియమితులైన శ్రీనివాస్ మాట్లాడుతూ...నా మీద నమ్మకం ఉంచి ఈ బాధ్యతను అప్పగించిన చైర్మన్ మాధవ్,నా నియామకానికి కృషి చేసిన జాతీయ ప్రధాన కార్యదర్శి సతీష్ దేవరకొండలకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.మానవ హక్కుల పరిరక్షణ కోసం శక్తి మేరకు పనిచేస్తానని, బాధితులకు అండగా నిలిచి,న్యాయం జరిగేలా నిరంతరం కృషి చేస్తానని తెలిపారు.సంస్థ అభివృద్ధికి శక్తి వంచన లేకుండా కృషి చేస్తానని పేర్కొన్నారు. హక్కులు భంగమవుతున్న ప్రతిసారి హెడ్ వరల్డ్ హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ తరఫున గట్టిగా స్పందిస్తానని స్పష్టం చేశారు.నా నియామకం సామాజిక బాధ్యతను మరింత పెంచినట్లుందని అన్నారు.ఈ సందర్భంగా ట్రస్టు సభ్యులు స్థానిక ప్రముఖులు,సామాజిక కార్యకర్తలు నూతనంగా నియమితులైన శ్రీనివాస్,కు శుభాకాంక్షలు తెలియజేశారు.

# శ్రీకాంత్ రెడ్డి భౌతిక గాయానికి శ్రద్ధాంజలి ఘటించి కుటుంబాన్ని పరామర్శించిన కాంగ్రెస్ నేతలు





**ఉప్పల్,ఆగస్టు20 (సూర్యరేఖ)** రామంతాపూర్ లో శ్రీకృష్ణ జన్మాష్టమి సందర్భంగా జరిగిన శోభాయాత్రలో విద్యుత్ ప్రమాద ఘటనలో చనిపోయిన రామంతపూర్ శారదనగర్ శ్రీకాంత్ రెడ్డి బుధవారం అంతిమయాత్ర సందర్భంగా భౌతిక గాయానికి శ్రద్ధాంజలి ఘటించి వారి కుటుంబ సభ్యులను ఉప్పల్ కాంగ్రెస్ నేతలు పరామర్శించి సానుభూతి తెలిపారు.శ్రీకాంత్ రెడ్డి భౌతికగాయానికి నివాళులర్పించి వారి ఆత్మకు చేకూరాలని కోరారు . ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ స్టేట్ యూత్ మాజీ జనరల్ సెక్రెటరీ గడ్డం రవికుమార్ రామంతా పూర్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ తవిడిపోయిన గిరిబాబు, సుర్వి మురళిగౌడ్ ఉప్పల్ ఏబ్లాక్ కాంగ్రెస్ పార్టీ జనరల్ సెక్రెటరీ సుర్వి మురళి గౌడ్,నాయకులు పబోజు బిక్షపతి చారి,తదితరులు పాల్గొని శ్రీకాంత్ రెడ్డికి ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ. ఇలాంటి ఘటనలు పునరామృతం కాకుండా అధికారులు చర్యలు చేపట్టాలని విజ్ఞప్తి చేశారు.

## విద్యుత్ షాక్,లతో మృతి చెందిన కుటుంబాలకు రూ.50 లక్షల ఎస్గ్లేషియా చెల్లించాలి..

**ఉమామహేందర్.**



**నాంపల్లి,హైద్రాబాద్, ఆగస్టు20 (సూర్యరేఖ)** కాంగ్రెస్ ప్రభుత్వ పాలనలో సంబంధిత శాఖలకు చెందిన అధికారుల నిర్లక్ష్యం పుణ్యమాని, అమాయకులు మృత్యువాత పడుతున్నారని, పండుగ వేళ గడచిన మూడు రోజుల్లో వరుసగా మూడు విషాద ఘటనలు చోటుచేసుకోవడంతో ఎనిమిది మంది మరణించగా మరొకరి పరిస్థితి విషమంగా ఉన్నదని భారతీయ జనతా పార్టీ గోల్కొండ జిల్లా అధ్యక్షుడు ఉమామహేందర్ అన్నారు.ప్రభుత్వ నిర్లక్ష్యానికి విద్యుత్ షాక్,లతో మృతిచెందిన వారి కుటుంబాలకు ఒక్కొక్కరికి రూ.50 లక్షల చొప్పున ఎగ్రేషియా చెల్లించాలని ఉమామహేందర్ డిమాండ్ చేశారు.ఈ సందర్భంగా కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ. రాష్ట్రంలో కురుస్తున్న భారీ వర్షాలను దృష్టిలో ఉంచుకొని వినాయక నవరాత్రి ఉత్సవాలు,నిమర్జన భారీ ఉరేగిపు ఉత్సవాలకు పటిష్టమైన భద్రత చర్యలు తీసుకోవాలని,విద్యుత్ షాక్ ఘటనలు పునరావృతం కాకుండా జాగ్రత్తలు తీసుకోవాలి ఉమామహేందర్ ప్రభుత్వాన్ని కోరారు.

## సీఎం ఆర్ ఎఫ్ చెక్కు అందజేత..



**రామాయంపేట,ఆగస్టు 20 (సూర్యరేఖ)** రామాయంపేట మున్సిపల్ పరిధిలోని 6వ వార్డుకు చెందిన బీర సత్యనారాయణకు ముఖ్యమంత్రి రిలీఫ్ ఫండ్ నుండి రూ.60వేలు విలువైన చెక్కును అందజేశారు.మెదక్ ఎమ్మెల్యే డాక్టర్ మైనంపల్లి రోహిత్ రావు సహకారంతో ఈ ఆర్థిక సహాయం లభించిందని స్థానిక నాయకులు తెలిపారు. ఈ సందర్భంగా మాజీ కౌన్సిలర్ దేమే యాదగిరి మాట్లాడుతూ...ప్రభుత్వం అందిస్తున్న సాయం లబ్ధిదారులకు ఉపయుక్తమవుతుందని అవసరమైన వారు సకాలంలో దరఖాస్తు చేసుకోవాలని ఈ సందర్భంగా ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో దేమే యాదగిరి,కాంగ్రెస్ పార్టీ నాయకులు అల్లాడి వెంకట్,బిర రామచంద్రం,మంగలి సత్యం,దోనేటి గోపాల్,మంగళ్ పవన్ వివేక్,తదితరులు పాల్గొన్నారు.

## కేఎల్ రెడ్డినగర్ రోడ్డు పనులు ప్రారంభం..

**మల్లాపూర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కప్పర సాయికిరణ్ గౌడ్**



**ఉప్పల్,ఆగస్టు20(సూర్యరేఖ)**మల్లాపూర్ డివిజన్ పరిధిలోని కేఎల్ రెడ్డినగర్లో అస్తవ్యస్తంగా ఉన్న రోడ్డును కాలనీవాసులు, అపార్ట్మెంట్ వాసులు మల్లాపూర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కప్పర సాయికిరణ్ గౌడ్,ను కలిసి సమస్యను వివరించి రోడ్డు మంజూరు చేయించాలనికోరారు. సమస్యను ఉప్పల్ కాంగ్రెస్పార్టీ ఇంచార్జి మందముల పరమేశ్వర్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లి నూతన రోడ్డు మంజూరు చేయించడం జరిగింది. బుధవారం కేఎల్ రెడ్డినగర్ రోడ్డు పనులు ప్రారంభమయ్యాయి. ఈ కార్యక్రమంలో యాత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు మైయితీల్ కేఎల్ రెడ్డినగర్ అధ్యక్షులు మహేందర్ రెడ్డి వెంకట్ రెడ్డి,అపార్ట్మెంట్ వాసులు పాల్గొన్నారు.

## మాజీ ప్రధాని రాజీవ్ గాంధీకి నివాళులు అర్పించిన కాంగ్రెస్ నేతలు



**ఉప్పల్,ఆగస్టు20 (సూర్యరేఖ)** భారతదేశం ఐటీ రంగానికి పునాదులు వేసిన మార్గదర్శి మాజీ ప్రధాని స్వర్గీయ రాజీవ్ గాంధీ జయంతి సందర్భంగా రామంతపూర్ మెయిన్ రోడ్ లో రాజీవ్ గాంధీ విగ్రహానికి కాంగ్రెస్ పార్టీ నాయకులు పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జనంపల్లి వెంకటేశ్వర్ రెడ్డి,రామంతపూర్ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ తవిడ బోయిన గిరిబాబు,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గడ్డం రవికుమార్,సర్వీ మురళిగౌడ్ ఏబ్లాక్ కాంగ్రెస్ పార్టీ జనరల్ సెక్రెటరీ సుర్వి మురళి గౌడ్,విశ్వకర్మ గ్రేటర్ హైదరాబాద్ అధ్యక్షులు బిక్షపతిచారి,కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు రాజీవ్ గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించి ఆయన చేసిన సేవలను స్మరించుకున్నారు.

## ఘనంగా రామంతాపూర్ లో రాజీవ్ గాంధీ జయంతి వేడుకలు





**ఉప్పల్,ఆగస్టు20 (సూర్యరేఖ)** ఉప్పల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి మందముల పరమేశ్వర్ రెడ్డి ఆధ్వర్యంలో బుధవారం రాజీవ్ గాంధీ జయంతి వేడుకలు జరిగాయి.ఈ సందర్భంగా పరమేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ. ఇందిరాగాంధీ కుటుంబం మొత్తం దేశానికి,దేశ ప్రజల సేవలకే అంకితమైందన్నారు. ప్రధానిగా రాజీవ్ంధీ అనేక సంస్కరణలు తెచ్చి దేశాన్ని అభివృద్ధి చేశారన్నారు. ఊపిరి ఉన్నంత వరకు దేశం కోసం పరితపించిన అవిశ్రాంత వీరుడు, నిరుపేదలకు ఆపద్బాంధవుడు రాజీవ్ంధీ అని కొనియాడారు.సీనియర్ కాంగ్రెస్ నాయకులు వివిధ డివిజన్ల అధ్యక్షులు యూత్ కాంగ్రెస్ ఎన్ఎస్ యుఐ,మహిళా కాంగ్రెస్,ఎస్సి,బి.సి.సెల్ నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# బెల్లంపల్లి మండలం,కన్నాల గ్రామ ఎర్రగుంట చెరువుకు గండి

**రియల్ ఎస్టేట్ యజమాన్యంపై చర్యలు తీసుకోవాలి..**
**ఎంసిపిఐయు పార్టీ నాయకుల డిమాండ్**



**బెల్లంపల్లి,ఆగస్టు20(సూర్యరేఖ)**ఎంసిపిఐయు పార్టీ కార్యాలయంలో ఎంసిపిఐయు పార్టీ జిల్లా కార్యదర్శి సబ్బని రాజేంద్రప్రసాద్, సహాయ కార్యదర్శి,పసులేటి వెంకటేష్ మాట్లాడుతూ... బెల్లంపల్లి మండలం కన్నల, గ్రామపంచాయతీ పరిధిలో దాదాపు6 దశాబ్దాలకు పూర్వం నుండి 50,60,ఎకరాలకు పైగా పొలాలు ఉండేటివి మత్స్యకారులు చేపలు పెంచుకొని ఉపాధి పొందేవారు మేతకు వెళ్లిన పశువులు మేకలకు నీరు, పచ్చిక గడ్డి ఉండేది.ఇంతే కాకుండా ఈ చెరువు కట్ట వెంట 20,30 సంవత్సరాల తాటి చెట్లు ఉండి కళ్ళు తీసి అమ్ముకునే గీత కార్మికులకు ఉపాధినిచ్చేవి.ఈ చెట్లను కూకటి వేళ్ళతో పీకేశారు. ఇటువంటి చెరువును తిరుమల హిల్స్ రియల్ ఎస్టేట్ యజమాన్యం 2020,౨ 2021,కరోనా కాలాన్ని ఆసరా చేసుకుని మత్తడిని జే.సి.బి,లు పెట్టి కూల్చి గండి కొట్టడమే కాకుండా చెరువు కట్టను పూర్తిగా ధ్వంసం చేసి భూమిని కబ్జా చేశారు. మత్స్యకారులు,గీత కార్మికులు,గ్రామ రైతులు రెవెన్యూ,ఇరిగేషన్, సంబంధిత అధికారులకు ఫిర్యాదు చేసిన ఇప్పటివరకు స్పందించలేదు. ధ్వంసమైన చెరువును పరిశీలించిన దాఖలాలు లేవు.వ్యాపారి ఈ చెరువు విషయంలో మాట్లాడిన అందరిని డబ్బులతో ప్రాలోభ పెట్టి కొనేశారు.గత నాలుగు సంవత్సరాలుగా సంబంధిత అధికారులకు కూడా ఫిర్యాదు చేసిన పట్టించుకోకపోవడం వారు కూడా రియల్ ఎస్టేట్ వ్యాపారస్తులకు లొంగిపోయారని, అందుకే ఎన్ని ఫిర్యాదులు చేసినా పట్టించుకోకపోవడం అనేది వారి లొంగుబాటును తెలియజేస్తున్నది.కావున ఎర్రగుంట చెరువు మత్తడి ధ్వంసం,కట్ట ధ్వంసం,భూమి కబ్జా విషయాలపై సమగ్ర విచారణ జరిపి చెరువు ధ్వంసంనికి,చెరువు భూమికబ్జాకు పాల్పడుతున్న వారిపై,వారికి సహకరిస్తున్న అధికారులపై కఠిన చర్యలు తీసుకోవాల్సిందిగా ఎంసిపిఐయు పార్టీ తరుపున సంబంధిత అధికారులను డిమాండ్ చేశారు. లేనిపక్షంలో చేపట్టబోయే ఆందోళన కార్యక్రమాలకు సంబంధిత అధికారులు పూర్తి బాధ్యత వహించవలసి ఉంటుందని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో ఎంసిపిఐయు పార్టీ పట్టణ కార్యదర్శి ఆరేపల్లి రమేష్,తదితరులు పాల్గొన్నారు.

## పండుగలను ప్రశాంతంగా జరుపుకోవాలి..

**బెల్లంపల్లి రూరల్ సిఐ హనుక్**







**బెల్లంపల్లిఆగస్టు 20 (సూర్యరేఖ)** బెల్లంపల్లి టూటౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో బుధవారం సాయంత్రం శాంతి కమిటీ సమావేశాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమానికి బెల్లంపల్లి రూరల్ సీఐ హనుక్ ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు.ఏ పండుగలు వచ్చిన ప్రజలందరూ కుల మత బేధం లేకుండా శాంతియుతంగా జరుపుకోవాలని ఆయన కోరారు.వినాయక చవితి,నవరాత్రి ఉత్సవాలు ప్రారంభ నేపథ్యంలో ముందస్తుగా ముస్లిం సోదరులు,హిందూ ఉత్సవ కమిటీ సభ్యులతో కలిసి ఈ శాంతి కమిటీ సమావేశాన్ని ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. వినాయక చవితి ఉత్సవాలు ముగిసేంతవరకు ప్రతి ఒక్కరు పోలీసు వారి సూచనలు పాటిస్తూ ఎలాంటి అల్లర్లకు పాల్పడకుండా జరుపుకోవాలని సూచించారు. వినాయక చవితి విగ్రహాలు పెట్టేవారు దారికి అడ్డంగా పెట్టకూడదని,అలాగే సౌండ్ సిస్టం పోలీసు వారి అనుమతి తీసుకొని నిర్దేశించిన సమయంలో భక్తి పాటలు పెట్టుకోవాలని అలాగే మసీదులు ప్రార్థన సమయంలో ఒకరికొకరు పోటీ పడకుండా సహకరించుకుంటూ ఆ సమయంలో చూసి సౌండ్ సిస్టం తగ్గించుకునే ప్రయత్నం చేయాలన్నారు. అదేవిధంగా ప్రతి మండపం వద్ద సంబంధిత వాలంటీర్లు ఎప్పటికీ అందుబాటులో ఉండాలని ఎలాంటి అసంఘిక కార్యక్రమాలు నిర్వహించకుండా చూడాల్సిన బాధ్యత వారిపై ఉందని ప్రతి రోజు మా సిబ్బంది ఆధ్వర్యంలో తనిఖీలు నిర్వహించడం జరుగుతుందన్నారు.ఈ కార్యక్రమంలో స్థానిక ఎస్సై కిరణ్ కుమార్ తో పాటు ముస్లిం మత పెద్దలు, హిందూ ఉత్సవ కమిటీ సభ్యులు,మండపాల నిర్వాహకులు తదితరులు పాల్గొన్నారు.

# శాంతియుత వాతావరణంలో పండగలు జరుపుకోవాలి

**జిల్లా కలెక్టర్ సిక్తాపట్నాయక్**

**నారాయణపేట,ఆగస్టు20(సూర్యరేఖ)**శాంతియుత వాతావరణంలో పండగలను నిర్వహించుకోవాలని జిల్లా కలెక్టర్ సిక్తాపట్నాయక్ సూచించారు. వినాయకచవితి,మిలాద్ ఉన్ నబీ పండగల సందర్భంగా బుధవారం జిల్లా కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో ఏర్పాటు చేసిన శాంతి సమావేశానికి జిల్లా ఎస్పీ.యోగేష్ గౌతమ్,తో కలిసి హాజరయ్యారు.కలెక్టర్,ఎస్పీతో పాటు జిల్లా అదనపు కలెక్టర్ సంచిత్ గాంగ్వర్,శ్రీను,ఆర్డీఓ రామచందర్ నాయక్ సమావేశంలో పాల్గొన్నారు. సమావేశంలో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ... నారాయణపేట జిల్లా కేంద్రంలో గణేష్ నిమజ్జన ఉత్సవాలు ఎంతో వైభవోపేతంగా జరుగుతాయని ప్రతి ఏటా మాదిరిగా ఈసారి ఉత్సవాలను ప్రశాంత వాతావరణంలో జరు పుకోవాలని ఆమె తెలిపారు.గత ఏడాది మాదిరిగానే ఈసారి గణేష్ ని మజ్జనం మిలాద్ ఉన్ నబీ పండగలు ఒకేసారి వచ్చాయని ఆ రెండు ఉత్సవాలను శాంతియుతంగ జరుపుకోవాలన్నారు.గణేష్ నిమజ్జన వేడుకల ఏర్పాట్లకి సంబంధించి నారాయణపేట జిల్లా కేంద్రంతో పాటు, మక్తల్,కోస్గి,ఊట్కూర్లలో ఆర్డీఓ, డి.ఎస్.పి,ఆర్ అండ్ బి.వైద్యశాఖ,లైన్ డిపార్ట్ మెంట్ జిల్లా అధికారులు జాయింట్ ఇన్స్ పెక్షన్ చేసి ప్రధాన సమస్యల పరిష్కారానికి నివేదిక రూపొందించాలని కలెక్టర్ సూచించారు. ప్రధాన పట్టణాలతో పాటు మండల కేంద్రాలలో తహాసిల్దార్, ఎంపీడీవో,ఎస్ హెచ్ఓలు జాయింట్ ఇన్స్ పెక్షన్ చేయాలన్నారు.జిల్లా స్థాయి లో నిర్వహించిన శాంతి సమావేశం మాదిరిగానే మండల స్థాయిలో నిర్వహించి పండుగలు ప్రశాంతంగా జరిగేలా చూడాలని చెప్పారు. ప్రధానంగా విద్యుత్ శాఖకు సంబంధించిన సమస్యలే అధికంగా ఉన్నాయని వాటిని వీలైనంత తొందరగా పరిష్కరించాలని కలెక్టర్ విద్యుత్ శాఖ అధికారులను ఆదేశించారు. పట్టణ ప్రాంతాలతో పాటు,మండల కేంద్రాలు గ్రామాలలో రహ దారులపై ఏర్పడిన గుంతలను పూడ్చడంతో పాటు రహదారికి ఇరువైపులా ఏపుగా పెరిగిన చెట్లు,ముళ్ళ పొదలను తొలగింపచేయాలని మున్సిపల్ కమిషనర్లు డిపిఓకు సూచించారు. అలాగే నిమజ్జన వేడుకలకు తాగునీటి సౌకర్యం పారిశుద్ధ చర్యలు చేపట్టాలన్నారు. నారాయణపేట మక్తల్ కోస్గిపట్టణాలలో నిమజ్జన ఉత్సవాల సమయంలో వైద్యశిబిరాలు ఏర్పాటు చేయాలని పట్టణ ప్రాంతాలలో జరిగే నిమజ్జన వేడుకలకు ప్రజలుఎక్కువ సంఖ్యలో వచ్చా అవకాశం ఉందని మొబైల్ టాయిలెట్లను ఏర్పాటు చేయాలన్నారు. ఏటా మాదిరిగానే ఈసారి రెండు పండగలను స్నేహభావంతో సంప్రదాయంగా నిర్వహించి నారాయణపేట పేరును నిలపాలని ఆమె కోరారు.సమావేశంలో జిల్లా ఎస్పీ యోగేష్ గౌతమ్ మాట్లాడుతూ...శాంతి భద్రతల పరిరక్షణలో భాగంగా మతపరమైన పండుగలు ఊరే గింపుల సమయంలో డిజె సౌండ్ సిస్టమ్స్/పబ్లిక్ అడ్రస్ సిస్టమ్స్,పెద్ద శబ్ద కాలుష్యం వచ్చే సిస్టంలను జిల్లాలో నిషేధించడమైనదని అందుకు ప్రతి ఒక్కరూ పోలీసుశాఖకు సహకరించాలని కోరారు. రాబోయే గణేష్ ఉత్సవాలు,ఇతర మతపరమైన పండుగలకు డీజేలకు అనుమతి





లేదని ముందస్తుగా డీజేలను ఎవరు బుక్ చేసుకోరాదని ఒక వేళ డీజేలను ఎవరైనా పెడితే వాటిని సీజ్ చేసి నిర్వాహకులపై కేసు నమోదు చేసి చట్ట ప్రకారం చర్యలు తీసు కోవడం జరుగుతుందని హెచ్చరించారు.గణేష్ మండపాల వద్ద,ప్రధాన వీధుల్లో ఫ్లాగ్స్,రిబ్బన్స్ ఏర్పాటు చేసుకునేటప్పుడు ఇతరులకు ఇబ్బంది లేకుండా చేసుకొని పండగ ముగిసిన తర్వాత స్థానిక ఎస్.ఐ.మున్సిపల్ సిబ్బంది,మంటపాల నిర్వాహకుల సమక్షంలో వాటిని తీసివేయాలని చెప్పారు. ఎలాంటి ఇబ్బందులు ఉన్న లోకల్ పోలీసు లను సంప్రదించి జెండాలను కట్టుకోని,తియ్యాలని, ఎవరు చట్టాన్ని చేతిలోకి తీసుకోరాదని ఎస్పీతెలిపారు.గణేష్ మండపాలు ఏర్పాటు చేసుకునే వారికి ఎస్పీ పలు సూచనలు చేశారు.గణేష్ మంటపాల నిర్వాహకులు ఆన్ లైన్ అనుమతి తప్పని సరి అని అన్నారు.గణేష్ మండపాల నిర్వహణకు ఉత్సవ కమిటీ సభ్యులు తెలంగాణ పోలీస్ శాఖ వారు రూపొందించిన పోలీసు పోర్టల్ నందు దరఖాస్తు చేసుకోవాలని ఆన్ లైన్ ఇన్ ఫర్ మేషన్ అనేది కేవలం మండపాల నిర్వహణ మండపానికి సంబంధించిన సమాచారం కోసమేనని,ఆ సమాచారంతో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండభద్రత పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేయడానికి అని పోలీస్ శాఖ ఆన్ లైన్ ద్వారా అనుమతి మంజూరు చేయడం జరుగుతుందని,ఆ తర్వాతనే వినాయక మండపాలు ఏర్పాటు చేసుకోవాలని ఎస్పీ సూచించారు.గణేష్ మండపాల దగ్గర పూర్తిబాధ్యత మండప నిర్వహకులదేనని రోడ్డు పైన ప్రజలకు ఇబ్బందులు లేకుండ మండపాలు ఏర్పాటు చేసుకోవాలని,ప్రతి మండపం వద్ద తప్పనిసరిగా ఫైర్ సేఫ్టీ ప్రికాషన్స్ తీసుకోవాలని, దీపాలు పెట్టినచోట చుట్టూ ఇటుకలను ఉంచాలన్నారు.మంట పాలకు తీసుకునే విద్యుత్ కనెక్షన్ కు నాణ్యమైన వైర్లను వినియోగిం చాలని,ముఖ్యంగా గణేష్ మార్గ్ లో ఎలక్ట్రిసిటీ సేఫ్టీ ఉండాలన్నారు.ఇటీవలే విద్యుత్ వైర్ల కారణంగానే హైదరాబాద్ లో జరిగిన దుర్ఘటనను ఈ సందర్భంగా ఎస్పీ గుర్తు చేశారు. డీజేలు నిషేధం అమలు ఖచ్చితమని ఉత్సవాలకు నాలుగు సౌండ్ బాక్స్లు, రెండు బేస్లు ఉపయోగించుకోవాలని,ప్రతి మండపం వద్ద పాయింట్ బుక్స్ ఏర్పాటు చేయాలని,జిల్లా అధికారులు పోలీస్ సిబ్బంది తనిఖీ నిర్వహించడం జరుగుతుందని తెలిపారు.24 గంటలు ఒక వాలంటీర్ మండపం వద్ద ఉండే విధంగా చూసుకోవాలని ఆయన తెలిపారు.నిమజ్జన వేడుకలు రెండు రోజుల ముందే మద్యం దుకాణాలను మూసివేయాలని ఎస్పీ. సూచించారు.ప్రజలు అత్యవసర సమయంలో డయల్ 100 కాల్ చేసి సమాచారం ఇవ్వాలని తెలిపారు.ప్రజలు గణేష్ ఉత్సవాలు శాంతియుతంగా జరుపుకోవాలని అందుకు ప్రతి ఒక్కరు పోలీస్ శాఖకు సహకరించాలని ఎస్పీ కోరారు.అంతకుముందు సమావేశంలో డి.ఎస్.పి నల్లపు లింగయ్య మాట్లాడుతూ. జిల్లాలో మొత్తం 1500 దాకా పెద్ద, చిన్నవి నాయక విగ్రహాలను ప్రతిష్టించి పూజలు చేస్తారని,గత ఏడాది మాదిరిగానే ఈసారి రెండు పండగలకు పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేయడం జరుగుతుందని తెలిపారు.గణేష్ విగ్రహాల నిమజ్జనం ఆయా పట్టణాలు,గ్రామాల చెరువుల వద్దనే చేస్తారని చెప్పారు.ఉత్సవాలకు సం బంధించిన ఇదివరకే ఎస్పీ ఆధ్వ ర్యంలో శాంతి సమావేశాలు ఏర్పాటు చేసి ఉత్సవాల కమిటీ నిర్వాహకులకు నిబంధనలు సలహాలు సూచనలు చేయడం జరిగిందన్నారు. కోస్గిలో శాంతి సమావేశం నిర్వహించాల్సి ఉందని చెప్పారు.నిమజ్జనం జరిగే పట్టణాలలో ఒక రోజు ముందే ప్రార్థన మందిరాల పై రంగులు పడకుండా షామీయనాలు,టెంట్ లు ఏర్పాటు చేస్తామన్నారు.రెండు పండగల సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా అన్ని జాగ్రత్త చర్యలు,బందోబస్తు ఏర్పాట్లు చేస్తామని డీఎస్పీ తెలిపారు. సమావేశంలో విహెచ్ పి,గణేష్ ఉత్సవ సమితి సభ్యులు,గణేష్ మంటపాల నిర్వాహకులు మాట్లాడుతూ. నిమజ్జన వేడుకలకు ముందే ఆయా ప్రాంతాలలో రోడ్లపై ఏర్పడిన గుంతలను పూడ్చాలని,ఉత్సవాల మార్గంలో పెరిగిన చెట్ల కొమ్మలను తొలగించాలని ఈసారి 15 ఫీట్ల ఎత్తు వరకు గణేష్ విగ్రహాలు ఉండే అవకాశం ఉందని కిందికి ఉన్న విద్యుత్ వైర్లను ఇంకా కొంచెం ఎత్తులో ఏర్పాటు చేసి ఉత్సవాలకు ఆటంకంకలగకుండా చూడాలని జిల్లా కేంద్రంలోని కొండారెడ్డిపల్లి చెరువు వద్ద ఈసారి విగ్రహాల నిమజ్జనానికి రెండు క్రేన్లను అందుబాటులో ఉంచాలని నారాయణపేట మక్తల్ కోస్గి పట్టణాలతో పాటు ఈసారి ఊట్కూర్ మరికల్ మండల కేంద్రాలలోనూ చెరువుల క్రేన్లను ఏర్పాటు చేయాలని కోరారు.ఈ సమావేశంలో ఎక్సైజ్ ఏఈఎస్ నరసింహారెడ్డి,సీఐలు శివశంకర్ రామ్ లాల్,జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ జయ చంద్రమోహన్,ఎస్ఐ వెంకటేశ్వర్లు తహాసిల్దార్ అమరేంద్ర కృష్ణ,విహెచ్ పీ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు సురేఖరాంబాబు,కన్న శివకుమార్, గణేష్ ఉత్సవ సమితి అధ్యక్ష కార్యదర్శులు భీమ్ చందర్ గౌడ్,మిర్చి వెంకటయ్య ఊట్కూరు భాస్కర్, రఘువీర్ యాదవ్,బజరంగ్ దళ్ జిల్లా కన్వీనర్ వడ్ల శ్రావణ్ మక్తల్, మరిక ల్,ఉట్కూర్ మండలాల విహెచ్ పీ,గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# బీఆర్ఎస్ తోనే అభివృద్ధి..

**మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డి**

**మణికొండ,ఆగస్టు20(సూర్యరేఖ)** బీఆర్ఎస్ తిరిగి అధికారంలోకి రావడం ఖాయమని మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డి,పార్టీ యువ నాయకులు కార్తీక్ రెడ్డి,లు అన్నారు.ప్రస్తుత మహేశ్వరం శాసన సభ్యురాలు సబితా ఇంద్రారెడ్డి రాష్ట్ర యువ నాయకుడు రాజేంద్రనగర్ నియోజకవర్గ ఇంచార్జి పట్లోళ్ల కార్తీక్ రెడ్డి,స్థానిక సీనియర్ నాయకులు,యువ నాయకులు,మహిళా నాయకురాళ్ళు తదితరుల సమక్షంలో బుధవారం మణికొండ కాంగ్రెసు పార్టీ మైనారిటీ సీనియర్ నాయకుడు మొహమ్మద్ దస్తగిరి,మణికొండ కాంగ్రెసు పార్టీ మైనారిటీ విభాగపు జాయింట్ కార్యదర్శి నాయకుడు మొహమ్మద్ మోసిన్, స్థానిక మైనారిటీ నాయకులు మొహమ్మద్




రియాన్ మొహమ్మద్ షాయాస్ తదితరులు భారత రాష్ట సమితి పార్టీలో చేరారు.పార్టీలో చేరిన వారికి సబితారెడ్డి,కార్తీక్ రెడ్డి,లు కండువా కప్పి ఆహ్వానించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...బీఆర్ఎస్ తోనే అభివృద్ధి సాధ్యమవుతుందని,ప్రజలు తిరిగి కేసీఆర్ నాయకత్వాన్ని కోరుకుంటున్నారని వివరించారు. ఈ కార్యక్రమంలో మణికొండ మునిసిపాలిటీ అధ్యక్షులు సీతారాం ధూళిపాళ,తదితర నాయకులు పాల్గొన్నారు.

## ఘనంగా రాజీవ్ గాంధీ జయంతి వేడుకలు



**మందమర్రి,ఆగస్టు 20(సూర్యరేఖ)** మాజీ భారత ప్రధాని స్వర్గీయ రాజీవ్ గాంధీ జయంతి వేడుకలను మందమర్రి పట్టణ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.బుధవారం స్థానిక ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో కేక్ కట్ చేసి రాజీవ్ గాంధీ చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు నోముల ఉపేందర్ గౌడ్,ఉమ్మడి జిల్లా మాజీ ప్రధాన కార్యదర్శి సోతుకు సుదర్శన్, జిల్లా కాంగ్రెస్ ఉపాధ్యక్షులు పుల్లూరు లక్ష్మణ్, నాయకులు పైడిమల్ల నర్సింగ్,లు మాట్లాడుతూ... రాజీవ్ గాంధీ జీవితం దేశానికే అంకితం చేశారని, అతి చిన్న వయసులోనే ప్రధానమంత్రి కావడం జరిగిందని,ఈ దేశంలో పేద ప్రజలు ఉండ వద్దనే ఉద్దేశంతో అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టిన గొప్ప నాయకుడు రాజీవ్ గాంధీ అని అన్నారు.అలాగే ఐటి రంగాన్ని తీసుకొచ్చింది,18 సంవత్సరాలకే ఓటు హక్కు,బ్యాంకులను జాతీయ చేసిన ఘనత కూడా రాజీవ్ గాంధీకే దక్కుతుందని వారి కుటుంబం ఎల్లప్పుడూ పేద ప్రజల కోసం పాటుపడే కుటుంబం అని అన్నారు.అలాగే సోనియా గాంధీ,రాహుల్ గాంధీ కాంగ్రెస్ పార్టీ పగ్గాలు చేపట్టి కాంగ్రెస్ పార్టీని అధికారంలోకి తీసుకువచ్చి ప్రధానమంత్రి పదవిని సైతం త్యాగం చేసిన గొప్ప నాయకురాలు సోనియాగాంధీ అని,అలాగే రానున్న రోజుల్లో మన దేశానికి రాహుల్ గాంధీని ప్రధానమంత్రి చేయాలని ప్రజలు కోరుకుంటున్నారని, ప్రతి ఒక్కరూ రాజీవ్ గాంధీ ఆశయాలను కొనసాగించాలని అన్నారు.ఈ కార్యక్రమంలో మైనార్టీ సెల్ పట్టణ అధ్యక్షులు ఎండి జమీల్,పట్టణ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు కనకంరాజు,ఎండి సుకూర్,పట్టణ ప్రధాన కార్యదర్శి బూడిద శంకర్,సేవాదళ్ పట్టణ అధ్యక్షులు సోతుకు ఉదయ్ బుర్రఆంజనేయులు, మంద తిరుమల్ రెడ్డి,మహంత్ అర్జున్,బండి శంకర్ గౌడ్,ఎండి చోటే మియా,రాయభారపు కిరణ్,సట్ల సంతోష్ మంతెన భూమయ్య,సుద్దాల రాజకుమార్, వేముల శ్రీనివాస్,దుర్గం ప్రభాకర్,ఎండి షరీఫ్,సోదరి తిరుపతి సురేందర్ రాజేష్ గణేష్ లక్ష్మణ్ మల్లేష్, కిరణ్ సతీష్,సాయి,దేవేందర్,అరుణ్,తదితరులు పాల్గొన్నారు.

## మందమర్రి ఏరియాలో మల్టీ డిపార్ట్ మెంటల్ కమిటీ సమీక్షా సమావేశాలు..





**మందమర్రి,ఆగస్టు20(సూర్యరేఖ)** ఏరియాలోని కేకే 5 గని,ఏరియా వర్క్ షాప్ లలో బుధవారం ఉద్యోగులతో కలిసి సింగరేణి ఏరియా అధికారులు మల్టీ డిపార్టు మెంటల్ సమావేశాలు నిర్వహించారు.సింగరేణి సంస్థ సిఎం.డీ బలరాం ఆదేశానుసారం ఏరియ ఇన్చార్జి జనరల్ మేనేజర్, కమిటీ చైర్మన్ విజయ ప్రసాద్,ఆర్.వి.ఎస్.ఆర్.కే ప్రసాద్,ఏరియా పర్సనల్ మేనేజర్ ఎస్.శ్యాంసుందర్,డీ.జీ.ఎం (ఎఫ్ ఏ),ఎస్.ఈఐఈడి కే కిరణ్ కుమార్,లు పాల్గొని కేకే 5గని,ఏరియా వర్క్ షాప్ మొదటి షిఫ్ట్ లో ఉద్యోగస్తులందరికీ మల్టీ డిపార్ట్మెంటల్ సమావేశాలు నిర్వహించారు.ఈ సమావేశంలో సింగరేణి సంస్థ ఉత్పత్తి ఉత్పాదకత లక్ష్యాలను,సాధించిన విషయాలను,భూగర్భ, ఉపరితల గనులలో యంత్రాల వినియోగం సింగరేణిలో అమలు చేస్తున్న సంక్షేమం,ఆర్థిక విషయాలను విపులంగా చర్చించారు.అదేవిధంగా కంపెనీ భవిష్యత్తు ప్రణాళికలు,కంపెనీ ముందున్న సవాళ్లను కంపెనీ యొక్క లక్ష్యాలను సాధించడానికి చేయాల్సిన పనులపై చర్చించారు.గని ఉద్యోగస్తులు కంపెనీకి సూచించిన సలహాలు సూచనలు పాటించడం వల్ల ఉత్పత్తి ఉత్పాదకత పెరుగుతుందని,అందరూ నిబద్ధతతో తమకు కేటాయించిన పనులను చేయడం వలన అనుకున్న లక్ష్యాలను చేరుకుంటామని,తమ యొక్క పనితనాన్ని మెరుగుపరచుకోవ డం వలన లక్ష్య సాధన సులువుఅవుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో కేకే గ్రూప్ ఏజెంట్ రాంబాబు, ఏఐటీయూసీ మందమర్రి అసిస్టెంట్ బ్రాంచ్ సెక్రటరీ కంది శ్రీనివాస్,ఏరియా పర్సనల్ మేనేజర్ ఎస్. శ్యాంసుందర్, ఆర్.వి.ఎస్.ఆర్.కే ప్రసాద్,డీ.జీ.ఎం. (ఎఫ్ఏ),ఎస్.ఈ ఐఈడి కే.కిరణ్ కుమార్ గ్రూపు ఇంజనీర్ రాంప్రసాద్ గని మేనేజర్ శంభూనాథ్ పాండే,రక్షణ అధికారి రమేష్,సంక్షేమ అధికారిని రవళి,ఏరియా వర్క్ షాప్లో వర్క్ షాప్ ఇన్చార్జ్ డి.జి.ఎం (ఈ ఎం )ధూప్ సింగ్,ఈ ఈడి సదానందం, ఈ.ఈ శంకర్ మూర్తి (ఈ.ఈ) శశిధర్,ఉద్యోగులు పాల్గొన్నారు.

# భద్రత,బందోబస్తు కొరకే గణేష్ మండపాల ఆన్‌లైన్ నమోదు

**శాంతియుత వాతావరణంలో గణేష్ నవరాత్రులు జరుపుకోవాలి..**
**సర్కిల్ ఇన్స్పెక్టర్ శశిధర్ రెడ్డి**



**మందమర్రి,ఆగస్టు20(సూర్యరేఖ)**భద్రత,బందోబస్తు కొరకే గణేష్ ఆన్‌లైన్ నమోదు విధానం చేపట్టామని,శాంతియుత వాతావరణంలో గణేష్ నవరాత్రులు జరుపుకోవాలని మందమర్రి సర్కిల్ పరిధిలోని గణేష్ మండపాల నిర్వాహకులకు సర్కిల్ ఇన్స్పెక్టర్ శశిధర్ రెడ్డి విజ్ఞప్తి చేశారు.సర్కిల్ పోలీస్ స్టేషన్ లో బుధవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో సిఐ మాట్లాడుతూ... తెలంగాణ రాష్ట్ర పోలీసుల వెబ్‌సైట్‌లో గణేష్ విగ్రహాల ఏర్పాటు ఊరేగింపులకు అనుమతి కోసం తప్పనిసరిగా ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలన్నారు.ఆన్‌లైన్ ద్వారా సేకరించిన సమాచారం కేవలం మండపం నిర్వహణ,భద్రతా ఏర్పాట్ల కొరకు మాత్రమేనని,ఈ సమాచారం ద్వారా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా భద్రత బందోబస్తు ఏర్పాటు చేయడానికి పోలీసు శాఖకు సులువుగా ఉంటుందని స్పష్టం చేశారు. పోలీస్ శాఖ ఆన్‌లైన్ ద్వారానే అనుమతి మంజూరు చేస్తుందని,అనుమతి పొందిన తర్వాతే వినాయక మండపాలను ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. ఆన్‌లైన్‌లో అధికారిక లింక్ ద్వారా పూర్తి వివరాలతో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. దరఖాస్తుదారుని వివరాలు విగ్రహం ఏర్పాటు చేస్తున్న ప్రదేశం విగ్రహంతో పాటు మండపం ఎత్తు,పోలీస్ స్టేషన్ పరిధి కమిటీ సభ్యుల ఫోన్ నెంబర్లు పూర్తి చిరునామా విగ్రహ ప్రతిష్ట, నిమజ్జనం చేసే తారీఖు సమయం,నిమజ్జనానికి ఉపయోగించే ప్రదేశంతో పాటు వాహన వివరాలు ఆన్ లైన్ లో నమోదు చెయ్యాలని సూచించారు. అలాగే మండప నిర్వాహకులకు,వాలంటీర్లకు తప్పని సరిగా పాటించవలసిన నియమాలు,నిబంధనలు, పాలు సూచనలు చేశారు.గణేష్ మండపాల పూర్తి బాధ్యత నిర్వాహకులే వహించాలని మండపాలకు వినియోగించే విద్యుత్ నీ సంబంధిత శాఖవారి అనుమతితో తీసుకోవాలని వినాయక విగ్రహాలను తీసుకువచ్చేటప్పుడు అదే విధంగా నిమజ్జనానికి తీసుకువెళ్తున్నప్పుడు విద్యుత్ తీగలను గమనిస్తూ, ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా జాగ్రత్తలు తీసుకోవాలని,ప్రతీ మండపం వద్ద తప్పనిసరిగా సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలని, ప్రభుత్వం నిర్దేశించిన సమయానికే నిమజ్జనం పూర్తి చేయాలని,గణేష్ మండపాలు ప్రజా రవాణాకు, అత్యవసర వాహనాలకు, ట్రాఫిక్‌కు ఎలాంటి ఇబ్బంది కలగని ప్రదేశంలో ఏర్పాటు చేసుకోవాలని మండపం ఏర్పాటు చేసే స్థలం కోసం సంబంధిత యజమాని నుండి,ప్రభుత్వ శాఖల నుండి ముందస్తు అనుమతులు తప్పనిసరిగా తీసుకోవాలన్నారు. గణేష్ మండపాల నిర్వాహకులు,కమిటీ సభ్యుల వివరాలు,వారి ఫోన్ నెంబర్లను మండపం వద్ద కనిపించేలా ఏర్పాటు చేయాలని,సుప్రీంకోర్టు ఉత్తర్వుల మేరకు రాత్రి 10 గంటల నుండి ఉదయం 6 గంటల వరకు ఎటువంటి స్పీకర్లను వినియోగించరాదని మండపాల్లో శోభాయాత్రలో డీజేలను పూర్తిగా నిషేధించడమైనదని,గణేష్ మండపం వద్ద 24 గంటలు ఇద్దరు వాలంటీర్లు పర్యవేక్షణలో ఉండే విధంగా చర్యలు తీసుకోవాలని, భక్తుల రద్దీని దృష్టిలో ఉంచుకొని క్యూలైన్లు ఏర్పాటు చేయడంతో పాటు,వాటిని నియంత్రించడానికి వాలంటీర్లను నియమించాలని,అగ్ని ప్రమాదాల నివారణకు ముందుజాగ్రత్త చర్యగా మండపం దగ్గర రెండు బకెట్ల నీళ్లు,రెండు ఇసుక బస్తాలు,మంటలను ఆర్పే పరికరాలు అందుబాటులో ఏర్పాటు చేసుకోవాలని ,గణేష్ మండపాల వద్ద మద్యం సేవించడం,పేకాట ఆడటం,అసభ్యకరమైన నృత్యాలు,అన్య మతస్తులను కించపరిచే విధంగా ప్రసంగాలు చేయడం పాటలు పెట్టడం పూర్తి నిషేధం అని అన్నారు. ప్రతీ మండపం వద్ద విధిగా ఒక పాయింట్ పుస్తకం ఏర్పాటు చేయాలని,పోలీసు అధికారులు తనిఖీకి వచ్చినప్పుడు అందులో సూచనలు వ్రాసి సంతకం చేస్తారని,మండపాల వద్ద ఏదైనా అనుమానాస్పదంగా బ్యాగులు వస్తువులు, వ్యక్తులు కనిపిస్తే,తక్షణమే డయల్ 100కు,స్థానిక పోలీసులకు సమాచారం అందించాలన్నారు. సామాజిక మాధ్యమాలలో వచ్చే ఎలాంటి పుకార్లను, వదంతులను నమ్మవద్దని,ఎలాంటి సందేహాలు ఉన్నా సంబంధిత పోలీసు అధికారులకు ఫోన్ చేసి నివృత్తి చేసుకోవాలని పండుగ ప్రశాంతంగా జరిగేందుకు పోలీసు వారికి సహకరిస్తూ,ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా వినాయక నవరాత్రులు,శోభాయాత్రను విజయవంతంగా పూర్తి చేయాలని సీఐ శశిధర్ రెడ్డి అన్నారు. ప్రస్తుతం ఉన్న మద్యం దుకాణాల లెసెన్స్ గడువు ఈ ఏడాది నవంబర్‌తో ముగియనున్నది. డిసెంబర్ నుంచి మద్యం దుకాణాల ఏర్పాటుకు కొత్త లైసెన్స్‌దారులను లాటరీ ద్వారా ఎక్సైజ్‌శాఖ ఎంపిక చేయనున్నది. రాష్ట్రంలో 2600కుపైగా మద్యం దుకాణాలు న్నాయి. అయితే,గతంలో దరఖాస్తు ఫీజు రూ.2లక్షలు ఉండగా..కాంగ్రెస్ ప్రభుత్వం రూ.3లక్షలకు పెంచుతూ నిర్ణయం తీసుకుంది. గత నోటిఫికేషన్ సమయంలో తిరిగి ఇవ్వని దరఖాస్తు ఫీజు కింద ప్రభుత్వానికి రూ.1350 కోట్లు.. దరఖాస్తుల లైసెన్స్ ఫీజు కింద రూ.3500కోట్లకుపైగా ఆదాయం సమకూరింది. ఈ సారి భారీగా ఆదాయం వచ్చే అవకాశం ఉందని సర్కారు భావిస్తున్నది.

# శ్రీశ్రీశ్రీ ఈదమ్మ పోచమ్మ దేవాలయంలో ఘనంగా శంకు పూజ







**శంకుపూజ అనేది హిందూ సాంప్రదాయంలో ఒక ముఖ్యమైన కార్యక్రమం..**

**రాజేంద్రనగర్,ఆగస్టు20(సూర్యరేఖ)**రాజేంద్రనగర్ సర్కిల్ పరిధి బుద్వేల్ గ్రామంలో కొలువై ఉన్న అతి పురాతనమైన శ్రీశ్రీశ్రీ ఈదమ్మ,పోచమ్మ దేవాలయంలో శంకు పూజ కార్యక్రమాలు ఘనంగా జరిగాయి.అమ్మవార్ల దేవాలయ నిర్మాణానికి సంబంధించిన శంకు పూజ కార్యక్రమాలు బుధవారం వేద పండితులు శ్రీశ్రీశ్రీ రేవల్ల రాజుశర్మ నిర్వహించారు.శంకు స్థాపనలో పురోహితులు మంత్రాలు చదువుతూ,ప్రత్యేక పూజలు చేశారు.శంకును స్థాపించి,దాని చుట్టూ ప్రదక్షిణలు చేసి,పూలతో, పసుపు,కుంకుమలతో అలంకరించారు.నిర్మాణం విజయవంతంగా పూర్తయి మంచి ఫలితాలు రావాలని ఆకాంక్షిస్తారు.శంకు స్థాపన లేదా శంకు పూజ అనేది హిందూ సాంప్రదాయంలో ఒక ముఖ్యమైన కార్యక్రమమని తెలిపారు.ఈ మహెూత్తర కార్యక్రమానికి వెసేల్ల గ్రూప్ ఆఫ్ కంపెనీ అధినేత శివానంద్ రెడ్డి దయానంద్ మైలార్దేవపల్లి డివిజన్ కార్పొరేటర్ తోకల శ్రీనివాస్ రెడ్డి రాజేంద్రనగర్ డివిజన్ కార్పొరేటర్ ప్రతినిది జయప్రకాష్,మాజీ కౌన్సిలర్ డేవిడ్ దయానంద్ అర్బన్ జిల్లా ప్రధాన కార్యదర్శి వై.శ్రీధర్ డివిజన్ బీజేపీ మాజీ అధ్యక్షులు జీ.బాబురావు రాజేంద్రనగర్ డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బొక్క ప్రభాకర్ రెడ్డి,కాంగ్రెస్ పార్టీ నేతలు లలిత్ వర్రీ,రగడంపల్లి శ్రవణ్,పెండ్యాల శ్రీధర్ రజినీ కాంత్ గౌడ్,దేవాల య కమిటీ సభ్యులు, గ్రామ పెద్దలు గ్రామస్థులు చుట్టుపక్కల కాలనీలు బస్తీ వాసులు,పేద్ద సంఖ్యలో పాల్గొన్నారు.శంకు పూజ అనంతరం మహిళలు మంగళ హారతులు పట్టారు. అనంతరం దేవాలయం వద్ద ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమంలో పాల్గొని అన్న ప్రసాదాన్ని స్వీకరించారు.

## భూనిర్వాసితులకు అండగ ఉంటాం..

**పేట ఎమ్మెల్యే చిట్టెం పర్నికారెడ్డి**



**నారాయణపేట,ఆగస్టు20 (సూర్యరేఖ)**భూ,నిర్వాసితులకు అండగా ఉంటామని నారాయణపేట ఎమ్మెల్యే డాక్టర్ చిట్టెం పర్నికారెడ్డి తెలిపారు. నారాయణపేట,కొడంగల్ ఎత్తిపోతల పథకంలో భూమి కోల్పోయిన దామర్ గిద్ద మండలం,బాపన్ పల్లి గ్రామంలో 32 మంది రైతులకు 6.28 ఎకరాల భూమికి సంబంధించిన రూ.95,68,032 లక్షల నష్టపరిహారం చెక్కులను బుధవారం సాయంత్రం స్థానిక ఆర్డీఓ కార్యాలయంలో ఎమ్మెల్యే అందజేశారు.ఈ సంద ర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ...నారాయణపేట-కొడంగల్ ఎత్తిపో తల పథకం పూర్తయితే ఈ ప్రాంతం సస్యశ్యామలం అవుతుందని ఆమె తెలిపారు. వాస్తవానికి రాష్ట్రంలో ఏ ప్రాజెక్టు కింద భూములు పోయినా ఇంత వరకు ఇంకా రైతులకు నష్టపరిహారం పూర్తి స్థాయిలో అందలేదని,మన జిల్లా సీఎం రేవంత్ రెడ్డి ఉన్నందుకే భూములు కోల్పోయిన రైతులకు వెంటనే నష్ట పరిహారం డబ్బులను అందజేయడం జరుగుతుందన్నారు. భూ, నిర్వాసితులు నిరాశ చెంద వద్దని,ప్రభుత్వ సంక్షేమ పథకాల లబ్ధిలో భూనిర్వాసితులకు తగిన ప్రాధాన్యత కల్పిస్తామని ఈసందర్భంగా ఎమ్మెల్యే భరోసా ఇచ్చారు.రైతులు స్వచ్ఛందంగ ముందుకు వచ్చి తమ భూములను ఇవ్వడం అభినందనీయం అన్నారు.రైతుల మేలు మరచిపోలేమని తెలిపారు.ఇన్నేళ్లు ఎడారిగా ఉన్న ఈ ప్రాంతం నారాయణపేట-కోడంగల్ ఎత్తిపోతల పథకంతో పచ్చ బడుతుందని ఆమె ఆశాభావం వ్యక్తం చేశారు.ఈకార్యక్రమంలో ఆర్డీవో రామచంద్ర నాయక్, కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జికుం భంశివకుమార్ రెడ్డి,మార్కెట్ చైర్మ న్ శివారెడ్డి,రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

## చత్రపతి శివాజీ విగ్రహానికి భూమి పూజ..



**కొల్చారం,ఆగస్టు20(సూర్యరేఖ)**మెదక్ జిల్లా కొల్చారం మండలం కొంగోడ్ గ్రామంలో హిందూ సామ్రాట్ చత్రపతి శివాజీ అడుగుజాడల్లో యువత భవిష్యత్తులో నడవాలని ఉద్దేశంతో కొంగోడు గ్రామంలో గ్రామ పెద్దల అందరి సమక్షంలో బుధవారం చత్రపతి శివాజీ విగ్రహానికి భూమి పూజ చేశారు.ఈకార్యక్రమంలో యన్నారం యాదగిరి, గూడూరు నాగభూషణం సాలె సత్యనారాయణ, వంజరి ఏగొండ,గంపల లక్ష్మణ్,గంపల పరుశ రామ్ తుపాకుల మల్లేశం,కుక్కునూరు సత్యనారాయణ గౌడ్ వంజరి స్వామివడ్ల రమేష్,యువత సంజీవులు,మహేష్ ప్రశాంత్ రామకృష్ణ,అశోక్ కుమార్,శ్రీశైల్లం,నాగరాజు గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

## పాత నేరస్తులను తహసిల్దార్ ముందు బైండోవర్..




**బెల్లంపల్లి,ఆగస్టు20(సూర్యరేఖ)** బెల్లంపల్లి టూటౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో కొంతమంది పాత నేరస్తులను బుధవారం స్థానిక తహసిల్దార్ ముందు బైండోవర్ చేయించడం జరిగిందని బెల్లంపల్లి టూటౌన్ ఎస్సై కిరణ్ కుమార్ తెలిపారు.గత సంవత్సరం వినాయక నిమజ్జనం సందర్భంగా గొడవలకు కారణమై కేసులు అయిన వారిని స్థానిక పోలీస్ స్టేషన్కు పిలిపించి కౌన్సిలింగ్ ఇచి మరొక సారి అలా చేయకుండా తహసిల్దార్ ముందు బైండ్ ఓవర్ చేయడం జరిగింది. ఈ నెల చివరి మాసంలో గణేష్ ఉత్సవాలు ప్రారంభ నేపథ్యంలో వారికి ముందస్తు కౌన్సిలింగ్ ఇవ్వడంతో పాటు ఈ సంవత్సరం గణేష్ నిమజ్జన శోభాయాత్ర సందర్భంగా ఎలాంటి గొడవలకు పాల్పడకుండా శాంతి యుతంగా పండుగ వేడుకలను నిర్వహించుకోవాలని వారికి తెలిపారు.పోలీసు శాఖ వారి సూచనలు ప్రతి ఒక్కరూ పాటించాలని నిబంధనలు ఉల్లంగించిన వారిపై శాఖ పరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని శాంతిభద్రతకు విగాతం కలగాకుండా ప్రతి ఒక్కరూ పోలీసులకు సహకరించాలని తెలిపారు.టూ టౌన్ ఎస్ఐ కిరణ్ కుమార్ తెలిపారు.

# మైలార్ దేవ్ పల్లి డివిజన్ సమగ్ర అభివృద్ధే లక్ష్యం.. ప్రజా సమస్యల పరిష్కారమే నా కర్తవ్యం





**పార్టీలకు అతీతంగా అభివృద్ధి కార్యక్రమాలు..**

**రాజేంద్రనగర్ నియోజక వర్గ ఇంచార్జ్ డివిజన్ కార్పొరేటర్ తోకల శ్రీనివాస్ రెడ్డి**

**రాజేంద్రనగర్,ఆగస్టు20(సూర్యరేఖ)** మైలార్ దేవ్ పల్లి డివిజన్లోని ప్రతికాలనీ అభివృద్ధే ధ్యేయంగా పని చేస్తున్నామని రాజేంద్రనగర్ నియోజక వర్గ ఇంచార్జ్, డివిజన్ కార్పొరేటర్ తోకల శ్రీనివాస్ రెడ్డి అన్నారు.రాజేంద్రనగర్ నియోజకవర్గం మైలార్ దేవ్ పల్లి డివిజన్ పరిధిలోని వినాయక్ నగర్ లో గాయత్రి మాత టెంపుల్ ప్రాంతంలోని పరిసర ప్రాంతాల్లో సీసీ రోడ్డు లేక చాలా ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని కాలనీ వాసుల విజ్ఞప్తి మేరకు నూతన సీసీ రోడ్డుల కొరకై ఆయన జీహెచ్ఎంసీ,జలమండలి అధికారులతో కలిసి కాలనీలో పర్యటించారు.వీలైనంత త్వరగా సీసీ రోడ్లు పనులకు నూతన ఎస్టిమేషన్లు వేసి పనులు త్వరగా ప్రారంభం అయ్యేవిధంగా చూడాలని అధికారులకు తెలిపారు.ప్రజలకు మెరుగైన మౌలిక సదుపాయాల కల్పనే ధ్యేయంగా అహర్నిశలు కృషి చేయడం జరుగుతుందన్నారు. ఇంకా డివిజన్ పరిధిలో ఏమైనా సమస్యలు ఉంటే బస్తీవాసులు తన దృష్టికి తీసుకొని వస్తే అధికారులతో మాట్లాడి ప్రజా సమస్యలను పరిష్కరించడానికి ఎల్లప్పుడూ సిద్ధంగా ఉంటానని కార్పొరేటర్ బస్తీవాసులకు హామీ ఇచ్చారు.డివిజన్ ను అన్ని రంగాల్లో అగ్రగామిగా తీర్చిదిద్దుతూ ఆదర్శవంతంగా తీర్చిదిద్దుతానని అన్నారు. పెండింగ్‌లో ఉన్నటువంటి పనులను దశల వారీగా నిధులు కేటాయిస్తూ అభివృద్ధి చేస్తున్నట్లు తెలిపారు. డివిజన్ లోని కాలనీల్లో మౌలిక వసతుల కల్పనకు కృషి చేస్తూ కాలనీలను అద్దంలా తీర్చిదిద్దుతానని చెప్పారు. ఈ కార్యక్రమంలో జిహెచ్ఎంసి ఏఈ నరసింహ మూర్తి వర్కింగ్ స్పెక్టర్ రాహుల్ జలమండలి లోకనాథ్,సీనియర్ నాయకులు శశిధర్ రెడ్డి, మహేందర్,సాయి,షేక్ సవాలి చిన్నయ్య తన్వీర్ శ్రీకాంత్ రెడ్డి,శంకర్ రెడ్డి శివ తాజుద్దీన్ మహబూబ్ భాషా సమీర్ సురేష్ తదితరులు పాల్గొన్నారు.

# సహజరంగులు పర్యావరణ హితం




**పూలు,పండ్లు,సుగంధ ద్రవ్య పంటలతో సహజ సిద్ధమైన పర్యావరణహిత రంగులను తయారు..**

**ఉద్యాన విశ్వవిద్యాలయ ఉపకులపతి డాక్టర్ దండా రాజిరెడ్డి**

**రాజేంద్రనగర్,ఆగస్టు20(సూర్యరేఖ)** శ్రీకొండా లక్ష్మణ్ తెలంగాణ ఉద్యాన విశ్వవిద్యాలయం పరిధిలోని రాజేంద్రనగర్ ఉద్యాన కళాశాల ప్రాంగణంలో కాలేజ్ ఆఫ్ హార్టికల్చర్ రాజేంద్రనగర్ సహకారంతో,బోర్డ్ ఆఫ్ రీసెర్చ్ ఇన్ న్యూక్లియర్ సైన్స్ మద్దతుతో,ఇండియన్ వుమెన్ సైంటిస్ట్ అసోసియేషన్ హైదరాబాద్ బ్రాంచ్ ఆధ్వర్యంలో పాపులర్ సైన్స్ లెక్చర్ నిర్వహించారు.పర్యావరణ సంస్థలు సాంప్రదాయ పద్ధతిలో సహజరంగుల పునరుద్ధరణ కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా ముఖ్యఅతిథిగా ఉద్యాన విశ్వవిద్యాలయ ఉపకులపతి డాక్టర్ దండా రాజిరెడ్డి పాల్గొన్నారు.జ్యోతి ప్రజ్వలనతో ఈ కార్యక్రమాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా కార్యక్రమాన్ని ఉద్దేశించి డాక్టర్ డి.రాజిరెడ్డి మాట్లాడుతూ... ఉద్యాన పంటలు ముఖ్యంగా పూలు పండ్లు సుగంధ ద్రవ్య పంటలతో సహజ సిద్ధమైన పర్యావరణ హిత రంగులను తయారు చేసుకోవచ్చు అని పేర్కొన్నారు.ముఖ్యంగా సహజ రంగులు పర్యావరణానికి అన్ని విధాలుగా శ్రేయస్కరమని ఈ సహజ రంగులను వస్త్రాల తయారీకి వస్త్ర పరిశ్రమలలో ముద్రణ పరిశ్రమలలో పేపర్ తయారీ పరిశ్రమలలో సౌందర్య ఉత్పత్తుల పరిశ్రమలలో ఆహార పానీయాల పరిశ్రమలలో,హెర్బల్ హెయిర్ తయారీ పరిశ్రమలలో విరివిగా ఉపయోగించవచ్చని వివరించారు. ప్రధానంగా భవిష్యత్తులో ఉద్యాన పంటల ద్వారా సహజ రంగుల పరిశ్రమలను స్థాపించుకోవడానికి సొంతంగా సహజరంగుల అంకురాలను స్థాపించి సుస్థిర ఆర్థిక ప్రయోజనాలను పొందవచ్చు అని వివరించారు. పర్యావరణ అనుకూలమైన ఉత్పత్తులను తయారు చేసి పర్యావరణ పరిరక్షణకు సుస్థిర ఆర్థిక ప్రయోజనాలను గ్రామీణ ప్రాంత ప్రజలలో బలోపేతం చేయడానికి ఈ పరిశ్రమలు ఉపయోగపడతాయని పేర్కొన్నారు.హోలీ కొరకు సహజ సిద్ధమైన రంగులను తయారు చేయడానికి ఉద్యాన పంటలను ఉపయోగించవచ్చని తెలిపారు. అదేవిధంగా త్వరలో రాబోయే వినాయక చతుర్థి పండగ సందర్భంగా గణపతి ప్రతిమలను సహజ సిద్ధమైన రంగులతో తయారు చేయాలని పిలుపునిచ్చారు.సహజ రంగులతో నీటి,వాయు జల కాలుష్యాన్ని నివారించవచ్చని పేర్కొన్నారు. రసాయన రంగుల ద్వారా పర్యావరణానికి,వాటిని ఉపయోగించే మానవులకు ఎంతో హానికరమని తెలిపారు. రసాయన రంగులను ఉపయోగించడం వలన చర్మ సంబంధిత వ్యాధులు ఆహార పదార్థాలలో తయారీకి ఉపయోగించడం వలన ఉదర సంబంధిత వ్యాధులతో ఇబ్బందులు వస్తాయని వివరించారు.ముఖ్యంగా మోదుగు శంకు బంతి డాలియా వంటి పూలతో మరియు దానిమ్మ అరటి తొక్కలతో వేప,పీచ్,హెన్న,టేకు వంటి చెట్ల బెరడులో కూడా పర్యావరణ అనుకూలమైన ఉత్పత్తులను సహజ రంగులను తయారు చేసుకోవచ్చని వివరించారు. సహజరంగుల అంకురాల స్థాపనకు కావలసిన సహాయ సహకారాలను విశ్వవిద్యాలయం తరఫున అందిస్తామని విద్యార్థులకు తెలిపారు.ఈ కార్యక్రమంలో సహజరంగుల పునరుద్ధరణకు చేపట్టాల్సిన సాంప్రదాయ పద్ధతులను గురించి డాక్టర్ శారదదేవి మాట్లాడుతూ. సహజంగా దొరికే పూలు పండ్లు చెట్ల బెరడుతో మనకు కావలసిన రంగులను సహజసిద్ధంగా తయారు చేసుకోవచ్చని పేర్కొన్నా రు.ప్రకృతి మనకు ఎన్నో సహజ వనరులను అందించిందని వాటిని సద్వినియోగం చేసుకుంటూ పర్యావరణహితంగా సహజ సిద్ధమైన రంగులను తయారు



చేసుకోవచ్చు అని తెలిపారు. ముఖ్యంగా విద్యార్థులు,గ్రామీణ ప్రాంతాల్లోని ప్రజలు స్థానికంగా లభ్యమయ్యే సహజ వనరులను సేకరించి సహజ సిద్ధమైన రంగులను ఉత్పత్తి చేసుకొని సరైన మార్కెట్ ద్వారా సుస్థిరమైన ఆదాయాన్ని పొందవచ్చని వివరించారు. ముఖ్యంగా మార్కెట్ కి అవసరమైన విధంగా రంగుల తయారీని చేపట్టాలని వివరించారు.ఈ కార్యక్రమంలో ఉద్యాన కళాశాల ఉపకులపతి డాక్టర్ డి.రాజిరెడ్డి,రిజిస్ట్రార్ డాక్టర్ ఏ.భగవాన్,డీన్ ఆఫ్ హార్టికల్చర్ డీన్ ఆఫ్ స్టూడెంట్ అఫైర్స్ డాక్టర్ జే.చీనా,డాక్టర్ విజయ ఖాదర్ పూర్వ డీన్,ఫ్యాకల్టీ ఆఫ్ హెూమ్ సైన్స్ వ్యవసాయ విశ్వవిద్యాలయం డాక్టర్ ఏ.శారదా దేవి పూర్వ డీన్,ఫ్యాకల్టీ ఆఫ్ హెూమ్ సైన్స్ వ్యవసాయ విశ్వవిద్యాలయం,డాక్టర్ పి.ప్రశాంత్ అసోసియేట్ డీన్,ఉద్యాన కళాశాల రాజేంద్రనగర్, డాక్టర్ బాంజీ,డాక్టర్ కల్పనా శాస్త్రి,డాక్టర్ పద్మజ,డాక్టర్ సత్యవాణి,డాక్టర్ వీరాంజనేయులు,డాక్టర్ అనిత,డాక్టర్ కళాధర్ బాబు,అశ్విన్ కుమార్,డాక్టర్ శ్రీనివాస్,డాక్టర్ నాగ హర్షిత,సిఎన్ఆర్ సంతోషిని నిరోషా మమత మానస,లావణ్య,డాక్టర్ జెన్నీ,డాక్టర్ కృష్ణవేణి బోధన బోధ నేతర సిబ్బంది విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్రస్థాయి బాలికల జట్టు మూడో స్థానం సాధించిన క్రీడాకారులను అభినందించిన డీఈఓ



**నారాయణపేట,ఆగస్టు20(సూర్య రేఖ):** ఎస్ఎఫ్ అండర్ 15 ఇయర్స్ విభాగంలో జరిగిన 18,19 తేదీల్లో గురుకుల విద్యాపీట్ ఇబ్రహీంబాద్ రంగారెడ్డి జిల్లాలో జరిగిన రాష్ట్ర స్థాయి టోర్నమెంట్లో నారాయణపేట బాలికల జట్టు మూడోస్థానం సాధించడం జరిగింది.క్రీడాకారులను డీఈవో అభినందించారు.ఈ కార్యక్రమంలో ఎస్ జీఎఫ్ సెక్రటరీ నరసింహులు,కాబోయే ఎస్జిఏ చీఫ్ సెక్రెటరీ శ్రీనివాస్ రెడ్డి,కార్యాలయ సిబ్బంది,ఉదయభాను ఫిజికల్ డైరెక్టర్స్ సాయినాథ్,రవికుమార్ నరసింహ సీనియర్ వాలీ బాల్ క్రీడాకారులు జగదీష్ గౌడ్ తదితరులు పాల్గొని క్రీడాకారులను అభినందించారు.

## రైతులు యూరియా కోసం ఎలాంటి ఆందోళన పడనవసరం లేదు

**చేగుంట తహసీల్దార్ శ్రీకాంత్**



**చేగుంట,ఆగస్టు20(సూర్యరేఖ)**రాష్ట్రానికి కేంద్రం నుంచి కేటాయించబడిన యూరియా ప్రతి సంవత్సరం లాగానే,ఈ సంవత్సరం కూడా కేటాయించడం జరిగింది.కానీ కొద్దిమంది దళారులు,వ్యక్తులు కావాలని యూరియా అందుబాటులో లేదని తప్పుడు ప్రచారం చేస్తూ,కృత్రిమ కొరత సృష్టించడానికి ప్రయత్నం చేస్తున్నారు.తత్ఫలితంగా వచ్చేనెల కావలసిన యూరియా కూడా ఇప్పుడే కొని పెట్టుకుందాం అనే ఆలోచనతో కృత్రిమ కొరత ఏర్పడుతుంది.కావున సెప్టెంబర్ నెలలో కావలసిన యూరియా కేంద్రం నుంచి కచ్చితంగా,ఆ నెలలో సరఫరా చేయడం జరుగుతుంది. కావున అనవసరంగా దొరకదేమో అనే భయంతో రైతులు ఇప్పుడే కొని పెట్టుకోవడం వలన,యూరియాకు కృత్రిమ కొరత ఏర్పడుతుంది.కావున రైతులు వచ్చే నెల అనగా సెప్టెంబర్ నెల అవసరం కోసం,వచ్చే నెలలోనే కచ్చితంగా యూరియా సరఫరా ఉంటుంది,కావున రైతులు యూరియా కోసం ఎలాంటి ఆందోళన పడవలసిన అవసరం లేదని చేగుంట మండల తహసీల్దార్,చేగుంట మండల వ్యవసాయ అధికారి పత్రిక ముఖంగా తెలియజేశారు.అలాగే ఎవరైనా కావాలని యూరియాని కృత్రిమ కొరత సృష్టించినట్లయితే,కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.అలాగే రైతులు యూరియాకు ప్రత్యామ్నాయంగా నానో యూరియా వాడుకోవచ్చని రైతులకు తెలియజేశారు.మోతాదుకు మించి యూరియా వాడిన దాని ఫలితాలు ఉండవని,తెగుళ్లు వచ్చే అవకాశాలు ఉన్నాయని వ్యవసాయ అధికారి హరిప్రసాద్ తెలియజేశారు.ఈ కార్యక్రమంలో తహసీల్దార్ శ్రీకాంత్ మండల వ్యవసాయ అధికారి హరిప్రసాద్,ఆర్ఐ భారత్ రెడ్డి,వ్యవసాయ అధికారులు పాల్గొన్నారు.

## సిరూర్ గ్రామంలో ఆవుటి మచ్చందర్ ముదిరాజ్ ఆకస్మిక మృతితో కన్నీరు మున్నీరైన గ్రామ ప్రజలు



**అందోల్,ఆగస్టు20 (సూర్య రేఖ) :** ముదిరాజ్ బిడ్డ మచ్చేందర్ ఆకస్మిక మరణంతో సిరూర్ గ్రామ ప్రజలు కన్నీరు మున్నీరయ్యారు. గ్రామంలో ప్రతి ఒక్కరితో స్నేహశీలిగా మంచి భావనతో పలకరించే ఒక వ్యక్తిని కోల్పోయామని ఆవేదన వ్యక్తం చేశారు.ప్రతి శుభకార్యంలో కుల,మత బేధాలు లేకుండా ముందు నిలబడి తనకంటూ పేరు ప్రఖ్యాతలు సంపాదించుకున్నారని స్థానికులు గుర్తు చేసుకున్నారు. ముదిరాజ్ నిరుపేద కుటుంబానికి చెందిన ఆవుటి మచ్చేందర్ ఆకస్మికంగా చనిపోవడంతో గ్రామ ప్రజలు కన్నీరు మున్నీరయ్యారు.ఓ మంచి మనసున్న వ్యక్తిని కోల్పోవడం గ్రామానికి తీరని లోటని బంధుమిత్రులు గ్రామ ప్రజలు కన్నీరుమున్నీరై వారి కుటుంబానికి ఆ దేవుడు మనోధైర్యాన్ని ఇచ్చి ఆ భగవంతుడు ఎల్లవేళలా వారి కుటుంబానికి అండగా ఉండాలని అలాగే గ్రామ ప్రజలు అందరూ కూడా వారి కుటుంబానికి ధైర్య సాహసాలు కలుగజేయాలని,అలాగే గ్రామ ప్రజలు కూడా వారి కుటుంబానికి సహాయ సహకారాలు ప్రభుత్వపరంగా మంచిచెడుకు అండగా ఉంటామని గ్రామ ప్రజలు తెలిపారు.

# మాదకద్రవ్యాల నిషేధాన్ని పగడ్బందీగా అమలు చేయాలి






**జిల్లా రెవెన్యూ అదనపు కలెక్టర్ ఎస్.శ్రీను**

**నారాయణపేట,ఆగస్టు20 (సూర్యరేఖ)**నారాయణపేట జిల్లాలో మాదకద్రవ్యాల నిషేధాన్ని పగడ్బందీగా అమలు చేయాలని జిల్లా రెవెన్యూ అదనపు కలెక్టర్ఎస్.శ్రీను సంబంధిత అధి కారులను ఆదేశించారు. బుధవారం జిల్లా కలెక్టరేట్ లోని విసి హాల్లో మాదకద్రవ్యాల నిషేధం(యాంటీనా ర్కోటిక్ )పై ఏర్పాటు చేసిన సమావేశంలో అదనపు కలెక్టర్ మాట్లాడుతూ..మాదకద్రవ్యాలపై రాష్ట్ర ప్రభు త్వం ఉక్కుపాదంమోపిందని,సీఎం రేవంత్ రెడ్డి ఏ కార్యక్రమం జరిగిన డ్రగ్స్ నిషేధంపై గురించే మాట్లాడతారని ఆయన తెలిపారు.ప్రభుత్వం డ్రగ్స్ పై సీరియస్గా ఉందని,మన జిల్లాలో గంజాయి సాగు జరగకుండా వ్యవసాయశాఖ అధికారులు పటిష్ట చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.జిల్లాలోని అన్ని జూనియర్,డిగ్రీ కళాశాల కులో యాంటీ డ్రగ్ కమిటీ లను ఏర్పాటు చేయాలని,ఆయాక మిటీల నేతృత్వం లో మాదకద్రవ్యాల నిషేధంపై విద్యార్థులకు అవగాహన కల్పించాలన్నారు.హైదరాబాద్ నగరంలో పాఠశాలల విద్యార్థులకు చాక్లెట్ రూపంలో మత్తు పదార్థాలను సరఫరా చేస్తున్నారని చెప్పారు.మన జిల్లాలో పాలిటెక్నిక్ ఇంజనీ రింగ్,డిగ్రీ జూనియర్ జూనియర్ కళాశాలలోనే కాకుండా పాఠశాలలలో మాదకద్రవ్యాల నిషేధంపై విద్యార్థులకు అవగాహన కల్పించాలని ఆయన సూచించారు. సమావేశంలో డి.ఎస్.పి నల్లపు లింగయ్య మాట్లాడుతూ..ఇటీవలే మక్తల్ ఊట్కూర్ లో గంజాయి పట్టుకుని కేసులు నమోదు చేయడం జరిగిందని తెలిపారు. జిల్లాలోని జూనియర్,డిగ్రీ కళాశాలలలో డ్రగ్స్ నిషేధంపై విద్యార్థులకు అవగాహన సదస్సులు నిర్వహి స్తున్నామని చెప్పారు.ఎక్సైజ్ ఏఈఎస్. నరసింహారెడ్డి మాట్లాడుతూ. నారాయణపేటట్ లో ఒక కేసు నమోదు చేసి ముగ్గురిని రిమాండ్ కు తరలించినట్లు తెలిపారు.గతంలో కృష్ణ మండలంలో గంజాయి సాగు చేసిన రైతు పై కేసు నమోదు చేయించి,ఆ పొలానికి వచ్చే రైతు భరోసాను నిలిపి వేసినట్లు జిల్లా వ్యవసాయ శాఖ అధికారి జాన్ సుధాకర్ అదనపు కలెక్టర్ కు తెలిపారు.ఏఈవోలు క్షేత్ర స్థాయి పరిశీలన కు వెళ్ళి గంజాయి సాగుపై నిఘా పెట్టేలా ఆదేశించాలని అదనపు కలెక్టర్ డీఏవోను ఆదేశించారు.నష ముక్త్ భారత్ అభియాన్ లో భాగంగా వాహనదారుల తో ప్రతిజ్ఞ చేయించడం జరిగిందని ఆర్టీవో మేఘా గాంధీ తెలపగా..మాదకద్రవ్యాల రవాణాను వాహనాల తనిఖీ చేసి అరికట్టాలని అదనపు కలెక్టర్ ఆదేశించారు. పోలీసులే కాకుండా సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో మాదక ద్రవ్యాల నిషేధాన్ని జిల్లాలో పటిష్టంగా అమలు చేయాలని ఆయనసూచించారు. జిల్లాలో జరిగే ప్రతీ కార్యక్రమంలో మాదక ద్రవ్యాల నిషేధఅంశాన్ని ఒక సబ్జెక్టుగా పెట్టుకోవాలని అదనపు కలెక్టర్ తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా వైద్యాధిక శాఖఅధికారి డాక్టర్ జయ చంద్రమోహన్,సిఐలు శివశంకర్,రామ్ లాల్,ఎక్సైజ్ ఎస్.ఐ శిరీషా, తదితరులు పాల్గొన్నారు.

## రామగుండం పారిశ్రామిక ప్రాంత సీనియర్ ప్రెస్ ఫోటోగ్రాఫర్ గూడూరి శ్యాంసుందర్ కు ఘన సన్మానం



**గోదావరిఖని,ఆగస్టు20 (సూర్య రేఖ):** రామగుండం పారిశ్రామిక ప్రాంతంలో సుమారు 40 సంవత్సరాల నుంచి ఫోటోగ్రఫీ వృత్తిలో ఉంటూ ఫోటో జర్నలిస్టుగా 30 సంవత్సరాలుగా వృత్తిని నిర్వహిస్తూ జీవనం కొనసాగిస్తున్న గూడూరి శ్యాంసుందర్ కు పెద్దపెల్లి జిల్లా ఫోటోగ్రాఫర్స్ అసోసియేషన్ తరపున సాయంత్రం ఓ ప్రైవేట్ ఫంక్షన్ హాల్లో సన్మాన కార్యక్రమం నిర్వహించారు. శ్యాంసుందర్ సన్మాన కార్యక్రమానికి రామగుండం పారిశ్రామిక ప్రాంత ఫోటోగ్రాఫర్లందరూ శ్యాం సుందర్ కు అభినందనలు తెలిపారు.

## డ్రంక్ అండ్ డ్రైవ్ లో పట్టుబడిన ఒక వ్యక్తికి మూడు రోజుల జైలు శిక్ష




**గోదావరిఖని,ఆగస్టు20(సూర్య రేఖ):** డ్రంక్ అండ్ డ్రైవ్ లో పట్టుబడిన ఒక వ్యక్తికి మూడు రోజుల జైలు శిక్ష విధించినట్లు రామగుండం ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ బీ.రాజేశ్వరరావు తెలిపారు.బుధవారం రాజేశ్వరరావు ఆధ్వర్యంలో డ్రంక్ అండ్ డ్రైవ్ లో దొరికిన నలుగురిని గోదావరిఖని సెకండ్ అడిషనల్ మేజిస్ట్రేట్ వెంకటేష్ దుర్వ ముందు హాజరుపరుచగా ముగ్గురికి రూ.9 వేలు రూపాయల జరిమానా విధించారు.ఆటో డ్రైవర్ గా పనిచేస్తున్న రెండవసారి పట్టుబడిన కొల్లూరి ప్రసాద్ కు 3 రోజుల జైలు శిక్ష విధించారు.వీరిని కరీంనగర్ జిల్లా జైలుకు తరలించడం జరిగింది.

## వ్యవసాయ వర్సిటీలో బోధన సిబ్బంది సమస్యలను పరిష్కరించాలి..



**రాజేంద్రనగర్,ఆగస్టు20(సూర్యరేఖ)** తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ శాస్త్రవేత్తల సంఘం ఆధ్వర్యంలో బోధన సిబ్బంది సమస్యలను పరిష్కరించాలని ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ విశ్వవిద్యాలయం వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ అల్దాస్ జానయ్యను,రిజిస్ట్రార్ డాక్టర్ విద్యాసాగర్,ను కలిసి విన్నవించారు.బోధన సిబ్బంది ప్రధాన సమస్యల అయిన ప్రమోషన్ల నిరాకరణ,శాస్త్రీయత లేని స్కోర్ కార్డ్ రూపకల్పన గత మూడు నెలలుగా లేని అసంబద్ధ స్కోర్ కార్డు రూపకల్పన వల్ల విశ్వవిద్యాలయ నిరంతర అభివృద్ధికి పాటుపడే ఉద్యోగులు ప్రమోషన్లలో నిరాకరణకు గురి కావాల్సి వచ్చింది.అదే విధంగా ఉద్యోగుల విన్నపాలను బుట్టదాఖలు చేస్తూ న్యాయమైన సమస్యలను పరిష్కరించకుండా తీవ్రజాప్యం చేస్తూ ఉద్యోగులలో వివిధ స్థాయిల మధ్య తీవ్ర అంతరాలను కలిగిస్తున్నారు. విశ్వవిద్యాలయ బోధన సిబ్బంది కొరత,మౌలిక వసతుల లేమిని అర్థం చేసుకోకుండా ప్రపంచ స్థాయి ర్యాంకింగ్ లు అనే లక్ష్యాలతో కాలదూరమైన లక్ష్యాలు ఏర్పరచుకొని ప్రమోషన్ల నిరాకరణ,నూతన స్కోర్ కార్డ్ రూపకల్పన తీవ్ర చర్చనీయాంశమైంది.ఈ స్కోర్ కార్డు విశ్వవిద్యాలయ లక్ష్యాలకు,బావ దృక్పదంకు సుదూరంగా ఉండటం వల్ల ఉద్యోగులలో తీవ్ర అలజడి,అసంతృప్తికి కారణమవుతుంది. విశ్వవిద్యాలయాన్ని జాతీయ ప్రపంచ స్థాయిలో నిలబెట్టడానికి నిరంతరం కృషి చేస్తున్న బోధన సిబ్బందికి ప్రభుత్వం నుంచి బడ్జెట్ లేకపోవడం,మౌలిక వసతుల కొరత, అధ్యాపక,విద్యార్థి నిష్పత్తి పాటించకపోవడం,తీవ్ర ఒత్తిడిలో కూడా వశ్వవిద్యాలయ అభివృద్ధిని కాంక్షించే ఉద్యోగుల అభివృద్ధి మెరుగు పరచాలని వైస్ ఛాన్సలర్ నుకోరారు.శాస్త్రీయత హేతుబద్ధత కాలానుగుణ స్కోర్ కార్డును రూపొందించి సకాలంలో అమలు చేసి ఉద్యోగుల మన్ననలు పొందాలని టాసా,బోధన సిబ్బంది విశ్వవిద్యాలయ అధికారులను ఉపకులపతిని,రిజిస్ట్రార్ను కోరారు.ఈ కార్యక్రమంలో టాసా ప్రెసిడెంట్ కే.పవన్,చంద్రారెడ్డి,వైస్ ప్రెసిడెంట్ డాక్టర్ కమలాకర్,జనరల్ సెక్రటరీ చల్లా సౌజన్య,జాయింట్ సెక్రటరీ డాక్టర్ రమేష్,కోశాధికారి డాక్టర్ పి.ప్రశాంత్,డాక్టర్ సంపత్,డాక్టర్ సాయికుమార్ డాక్టర్ సంధ్యాకిషోర్, శాస్త్రవేత్తలు విన్నవించారు.

# " సూర్యరేఖ" వార్త ఎఫెక్ట్"



సూర్య

తెలుగు దినపత్రిక

www.suryarekha.com
19 Aug 2025 - Page 9

**యూరియా కోసం రైతుల తిప్పలు..**



**కొల్చారం,ఆగస్టు18(సూర్య రేఖ):** మెదక్ జిల్లా కొల్చారం మండలంలో యూరియా మందు కోసం రైతులకు తిప్పలు తప్పడం లేదని కొల్చారం మండలానికి చెందిన వివిధ గ్రామాలు రైతులు ఆరోపిస్తున్నారు. సొసైటీలకు వెళ్లిన సొసైటీ చైర్మన్ రైతులు యూరియా గురించి అడగగా రేపుమాపు వస్తుందని కల్లబొల్లి మాటలు చెబుతున్నారని వివిధ గ్రామాల రైతులు తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.ఇప్పటికైనా సొసైటీ చైర్మన్లు, యూరియా తెప్పించి రైతులను ఆదుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉంది.



**రంగంపేట సొసైటీలోకి వచ్చిన యూరియాలోడు..**

**యూరియా కోసం రంగంపేట సొసైటీలో యూరియా కోసం క్యూలో నిలబడ్డ రైతులు..**

**కొల్చారం,ఆగస్టు20(సూర్యరేఖ)**యూరియా కోసం రైతుల తిప్పలు అనే వార్త "సూర్య రేఖ" దినపత్రికలో వచ్చిన వార్తకు రంగంపేట సొసైటీ పాలకవర్గం స్పందించారు.బుధవారం రంగం పేట సొసైటీలోకి యూరియాలోడు వచ్చింది.గత వారం పది రోజుల నుండి యూరియా మందు కోసం రైతులు కాలయాపన చేశారు.కొల్చారం మండలంలో ఏ సహకార సంఘానికి,ప్రైవేటు దుకాణాలకు యూరియా సరఫరా కాలేదు. బుధవారం రంగంపేట సహకార సంఘం ఒక లారీ యూరియా వస్తుందనడంతో మండలంలోని వివిధ గ్రామాల నుంచి పెద్దఎత్తున రైతులు తెల్లవారుజామున సహకార సంఘానికి చేరుకున్నారు.దీంతో సహకార సంఘం వద్ద రైతులు పెద్దఎత్తున యూరియా కోసం బారులు తీరారు.ఒక ఆధార్ కార్డుకు రెండు బస్తాల యూరియా చొప్పున రైతులకు యూరియా పంపిణీ చేసినప్పటికీ కొంతమంది రైతులకు మాత్రమే యూరియా దొరికింది.దీంతో చాలా మంది రైతులకు యూరియా దొరకలేదు.కొల్చారం మండ ల వ్యవసాయ అధికారి నిర్లక్ష్యం మూలంగానే మండలంలో యూరియా సరఫరా డిమాండ్ మేరకు జరగడం లేదని రైతుల ఆందోళన వ్యక్తం చేశారు. రంగంపేట ఏఈఓ రాజశేఖర్ తో రైతులు గొడవ పడ్డారు.కొల్చారం మండలంలో జిల్లాలోని అత్యధిక విస్తీర్ణంలో వరి,పత్తి పంటలు సాగు చేస్తారు.గత వారం రోజులుగా కురుస్తున్న వర్షాలకు భూగర్భజలాలు పెరగడంతో వరి పంటకు పత్తి పంటకు యూరియా మందు వేసే సమయం దాటిపోతుంది వెంటనే యూరియా సరఫరా అయ్యేలా చూడాలని రైతులు కోరుతున్నారు.

## రామాయంపేటలో యూరియా కోసం రైతుల పడిగాపులు..



**రామయంపేట,ఆగస్టు20(సూర్య రేఖ)** రామాయంపేట మండలంలోని రైతులు వారం రోజులుగా యూరియా కోసం తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. బుధవారం రామాయంపేట పట్టణంలోని ఎరువుల దుకాణాల వద్ద యూరియా కోసం పెద్ద ఎత్తున రైతులు క్యూలో నిలబడి ఉదయం నుండి తిండితిప్పలు లేక పడిగాపులు కాశారు.ఈ సందర్భంగా రైతులు మాట్లాడుతూ..ప్రస్తుతం ఎకరాకు ఒక్క బస్తా మాత్రమే యూరియా ఇస్తుండటంతో సాగు పనులు సక్రమంగా సాగడంలేదని,గతంలో ఇలాంటి పరిస్థితి ఎన్నడూ ఎదురుకాలేదని తెలిపారు.వర్షాలు కురుస్తున్న ఈ సీజన్లో పంటలకు యూరియా అత్యంత అవసరమని వరి ఎదుగుదల కూడా ఆగిపోతుందని,తగినంత ఎరువు లభించకపోవడం వల్ల పంటలు ఎండిపోతాయని ఆందోళన వ్యక్తం చేశారు. తమ సమస్యలను పరిష్కరించడానికి ఇప్పటికైనా అధికారులు ముందుకు వచ్చి రైతులకు సరిపడా యూరియా సరఫరా చేయాలని,రైతులు ఇబ్బందులు పడకుండా తక్షణమే అధికారులు చర్యలు తీసుకోవాలని రైతులు డిమాండ్ చేస్తున్నారు.







# ఎస్ఎస్ఎంబీ 29 కోసం ఎస్ఎస్ రాజమౌళి కొత్త ప్రయోగం.. జంగిల్ సఫారీ రైడ్ అందుకేనా..?

గ్లోబల్ స్టార్ డైరెక్టర్ ఎస్ఎస్ రాజమౌళి సినిమా అంటే విజువల్స్ ఎలా ఉంటాయో ప్రత్యేకించి చెప్పనవసరం లేదు. జక్కన్న వీఎఫ్ఎక్స్ పార్ట్ సినిమాను మరో స్థాయికి తీసుకెళ్లేలా ఉంటుంది. అందుకు మగధీర, ఈగ, బాహుబలి, ఆర్ఆర్ఆర్ సినిమాలే ఉత్తమ ఉదాహరణగా చెప్పొచ్చు. అందుకే భారతీయ సినీ చరిత్రలో జక్కన్న సినిమాలు చాలా ప్రత్యేకమైనవిగా నిలిచాయి. కాగా ఇప్పుడిక ఎస్ఎస్ఎంబీ 29 సినిమాతో బిజీగా ఉన్నాడు ఎస్ఎస్ రాజమౌళి. మహేశ్ బాబు లీడ్ రోల్‌లో నటిస్తోన్న ఈ మూవీ ఆఫ్రికన్ అడ్వెంచరస్ ప్రాజెక్ట్‌గా రాబోతుంది. భారత్‌లో కొన్ని కీలక షెడ్యూల్స్ షూట్ చేసిన జక్కన్న టీం నెక్స్ట్ షెడ్యూల్ కోసం ప్రస్తుతం నైరోబిలో ల్యాండ్ అయింది. ఇప్పటికే మూవీ హీరోయిన్ ప్రియాంకా చోప్రా ప్రైడ్ ల్యాండ్స్ (సింహాలకు ఆవాసమైన సవన్నా భూభాగం)లో సఫారీ రైడ్ చేసి హైనా, హిప్పోపొటామస్, ఆస్ట్రిచ్, ఆఫ్రికన్ బఫెలో లాంటి వాటిని కెమెరాలో బంధించి ఆ ఫొటోలను ఇన్ స్టాగ్రామ్‌లో షేర్ చేసింది. ఇక ఈ ఫొటోలను చూసిన నెటిజన్లు, మూవీ లవర్స్ సినిమా గురించి ఆసక్తికర చర్చ తెరపైకి తెచ్చారు. ఇంతకీ విషయమేంటంటే ఈ సినిమా కోసం జక్కన్న సీజీ వర్క్‌కు బదులు కొత్త మెథడ్‌ను ఫాలో అవుతున్నాడని చర్చించుకుంటున్నారు. సినిమాలోని సన్నివేశాలను రియలిస్టిక్‌గా చూపించి అభిమానులను సరికొత్త ప్రపంచంలోకి తీసుకెళ్లేందుకు జక్కన్న టీం నైరోబీలోని జంగిల్‌లో సఫారీ రైడ్ చేస్తూ ఇలా జంతువులను షూట్ చేస్తున్నారని అంటున్నారు. సెరెంగెటి నేషనల్ పార్క్ టాంజానియాతోపాటు ఇతర లొకేషన్లలో నెక్స్ట్ షెడ్యూల్ కొనసాగనుంది. అంటే సీజీకి బదులు కెమెరాతో తీసిన రియలిస్టిక్ సీన్లను సినిమాలో చూపించనున్నాడన్నమాట. మేకర్స్ ముందుగా చెప్పినట్టుగానే ఈ చిత్రం అద్భుతమైన గ్లోబల్ యాక్షన్ అడ్వెంచరస్ డ్రామా కాబోతుందని తాజా వార్తలు మరోసారి హింట్ ఇచ్చేస్తున్నాయి. ఫారెస్ట్ బ్యాక్‌డ్రాప్‌లో తెరకెక్కుతున్న ఈ చిత్రంలో మాలీవుడ్ స్టార్ యాక్టర్ పృథ్వీరాజ్ సుకుమారన్ మరో కీలక పాత్రలో నటిస్తున్నాడు. మరి రాబోయే రోజుల్లో ఎస్ఎస్ రాజమౌళి టీం నుంచి ఏదైనా అధికారిక అప్‌డేట్ వస్తుందేమో చూడాలి.

# ప్రభాస్ ఈ రేంజ్‌కు వెళ్తాడని ఊహించలేదు

టాలీవుడ్‌లో ప్రభాస్ తొలి సినిమా ఈశ్వర్‌లో మెప్పించిన కోలీవుడ్ ముద్దుగుమ్మ శ్రీదేవి విజయ్ కుమార్. అంతకుముందే తమిళంలో చాలా చిత్రాలు చేసిన శ్రీదేవి.. రుక్మిణి మూవీతో తెలుగులో అడుగుపెట్టింది. టాలీవుడ్‌లోనూ చాలా సినిమాల్లో తనదైన నటనతో మెప్పించింది. తెలుగులో చివరిసారిగా వీర చిత్రంలో కనిపించిన శ్రీదేవి.. చాలా ఏళ్ల తర్వాత రీ ఎంట్రీ ఇస్తోంది. నారా రోహిత్ హీరోగా వస్తోన్న సుందరకాండ మూవీలో కనిపించనుంది. ఈ సందర్భంగా ఓ ఇంటర్వ్యూకు హాజరైన శ్రీదేవి విజయ్ కుమార్ ప్రభాస్ గురించి ఆసక్తికర కామెంట్స్ చేసింది. ప్రభాస్ కెరీర్‌లోనే బెస్ట్ సినిమాల్లో ఒకటని.. తొలి సినిమాతోనే మాస్ హీరోగా మెప్పించారని అన్నారు. ఆ సినిమా సమయంలోనే ప్రభాస్ స్టార్ అవుతాడని మేము అనుకున్నామని తెలిపింది. కానీ ఈ రేంజ్‌కు వెళ్తాడని ఎవరు కూడా ఊహించలేదని శ్రీదేవి వెల్లడించింది. ప్రభాస్ చాలా మంచి వ్యక్తి అని.. ఒకరికి చెడు జరగాలని అస్సలు అనుకోరని అన్నారు. ఆయనది చిన్నపిల్లాడి మనస్తత్వమని శ్రీదేవి పేర్కొంది. కాగా. సుందరకాండ చిత్రాన్ని వెంకటేష్ నిమ్మలపూడి దర్శకత్వంలో తెరకెక్కిస్తున్నారు. ఈ కామెడీ ఎంటర్‌టైనర్‌లో శ్రీదేవి కీలక పాత్రలో కనిపించనుంది. ఈ చిత్రంలో వృతి వాఘాని హీరోయిన్‌గా నటించారు. సంతోష్ చిన్నపొల్ల, గౌతమ్ రెడ్డి, రాకేష్ మహంకాళి నిర్మించిన ఈ చిత్రం ఈ నెల 27న విడుదల కానుంది.







# విజయ్ దేవరకొండ కింగ్‌డమ్.. మాస్ సాంగ్ వచ్చేసింది!

విజయ్ దేవరకొండ హీరోగా వచ్చిన యాక్షన్ థ్రిల్లర్ కింగ్‌డమ్. గౌతమ్ తిన్ననూరి డైరెక్షన్‌లో వచ్చిన ఈ సినిమా బాక్సాఫీస్ వద్ద హిట్ టాక్ తెచ్చుకుంది. ఈ మూవీలో భాగ్య శ్రీ బోర్సే హీరోయిన్‌గా మెప్పించింది. జూలై 31న థియేటర్లలో విడుదలైన ఈ చిత్రం నాలుగు రోజుల్లోనే రూ.80 కోట్లకు పైగా వసూళ్లు సాధించింది. తాజాగా ఈ మూవీ నుంచి సూపర్ హిట్ సాంగ్ మేకర్స్ రిలీజ్ చేశారు. రగిలే రగిలే అంటూ సాగే మాస్ సాంగ్ ఫుల్ వీడియోను విడుదల చేశారు. ఈ పాట విజయ్ ఫ్యాన్స్‌ను తెగ ఆకట్టుకుంటోంది. ఈ పాటకు అనిరుధ్ రవిచందర్ సంగీతమందించారు. కాగా.. ఈ చిత్రాన్ని సితార ఎంటర్‌టైన్‌మెంట్స్ బ్యానర్‌లో సూర్యదేవర నాగవంశీ, సాయి సౌజన్య నిర్మించారు.



# ట్విస్ట్‌తో ఓటీటీలోకి పవన్ కల్యాణ్ హరిహరవీరమల్లు.. ఇంతకీ ఏం మార్పులు చేశారో తెలుసా..?

టాలీవుడ్ యాక్టర్ పవన్ కల్యాణ్ టైటిల్ రోల్ పోషించిన చిత్రం హరిహరవీరమల్లు జ్యోతికృష్ణ దర్శకత్వం వహిస్తున్న ఈ చిత్రం రెండు పార్టులుగా తెరకెక్కుతుండగా హరిహరవీరమల్లు పార్ట్-1 జులై 24న ప్రపంచవ్యాప్తంగా గ్రాండ్‌గా విడుదలైంది. అయితే భారీ అంచనాల మధ్య విడుదలైన ఈ మూవీ బాక్సాఫీస్ వద్ద అభిమానులను నిరాశపరిచింది. సినిమాలో వచ్చే కొన్ని సన్నివేశాలపై భారీ ఎత్తున ట్రోల్స్ వెల్లువెత్తాయి. కాగా థియేటర్లలో అంతగా ఇంప్రెస్ చేయలేకపోయిన ఈ చిత్రం ఓటీటీలో తన అదృష్టాన్ని పరీక్షించుకునేందుకు రెడీ అయింది. కేవలం నాలుగు వారాల వ్యవధిలోనే ఓటీటీలోకి ఎంట్రీ ఇచ్చింది హరిహరవీరమల్లు. ఈ మూవీ ప్రస్తుతం పాపులర్ ఓటీటీ ప్లాట్‌ఫాం తెలుగు, తమిళం, మలయాళం, హిందీ భాషల్లో స్ట్రీమింగ్ అవుతోంది. కాగా పలు మార్పులతో ఓటీటీ వెర్షన్‌ను అందుబాటులోకి తీసుకొచ్చారు మేకర్స్. ఓటీటీ మూవీ లవర్స్ కోసం కొన్ని సన్నివేశాలను ట్రిమ్ చేశారు. వీఎఫ్ఎక్స్ హార్స్ రైడింగ్ సెకండాఫ్‌లో పవన్ కల్యాణ్ విల్లు ఎక్కుపెట్టే సన్నివేశాలపై ప్రేక్షకులు, అభిమానుల పెద్ద ఎత్తున ట్రోల్స్ వచ్చిన విషయం తెలిసిందే. తుఫాను వచ్చే సమయంలో వారి మధ్య జరిగే ఘర్షణకు సంబంధించిన సీన్లను తీసివేశారట. ఓటీటీ వెర్షన్‌లో ఈ సన్నివేశాలను పూర్తిగా తొలిగించారని ఇన్‌సైడ్ టాక్. కొత్త వెర్షన్ ప్రకారం అసుర హననం పాట తర్వాత పార్ట్ 2 అనౌన్స్‌మెంట్‌తో సినిమా ముగియనుంది. బాబీ డియోల్‌తో ఎదురుపడే సన్నివేశాలు, సైక్లోన్ ఫైట్ సహా 15 నిమిషాలు ఓటీటీ వెర్షన్‌లో తీసేశారని ఫిలింనగర్ సర్కిల్ సమాచారం. ఈ కట్స్ తీసేయగా ప్రస్తుతం హరిహరవీరమల్లు ఓటీటీ రన్‌టైం 2 గంటల 33 నిమిషాలన్నమాట. మరి ఓటీటీలో ఎలాంటి ఇంప్రెషన్ కొట్టేస్తుందో చూడాలి. పీరియాడిక్ డ్రామా నేపథ్యంలో తెరకెక్కిన ఈ మూవీలో ఇస్మార్ట్ భామ నిధి అగర్వాల్ ఫీ మేల్ లీడ్ రోల్‌లో నటించింది. లెజెండరీ మ్యూజిక్ డైరెక్టర్ ఎంఎం కీరవాణి మ్యూజిక్, బ్యాక్ గ్రౌండ్ స్కోర్ అందించాడు. ఈ మూవీని ఏఎం రత్నం సమర్పణలో మేఘ సూర్య ప్రొడక్షన్ బ్యానర్‌పై ఏ దయాకర్‌రావు నిర్మించారు.



Ediited Printed & Published Mekkonda Premraj on behalf MPR publications and Printed RNI NO:TELTEL/ 2023/89546 Cell No.9397303326,